నిజాయితీ - నిష్పాక్షికత
# వార్తలు
దిన పత్రిక
చీఫ్ ఎడిటర్ : ఈశ్వరగారి రమణ



50 సంవత్సరాల అనుభవం కలిగిన జర్నలిస్టుల ఆధ్వర్యంలో గత 15 సంవత్సరాలుగా దిగ్విజయంగా నిర్వహించబడుతున్నటువంటి వార్తలు దినపత్రికకు ఆంధ్ర ప్రదేశ్ మరియు తెలంగాణ లోని జిల్లాల వారీగా మండల వారీగా విలేకరులు కావలెను
040-2001 2222 +91-9000279919

www.vaarthalu.in
ఆదివారం , జూన్ 07, 2026 , సంపుటి : 18 సంచిక : 199 - పేజీలు - 10

## వ్యవసాయాన్ని పండగ చేయడమే
# మా లక్ష్యం

- అప్పదరిద్రులు అడ్డంపడ్డా అభివృద్ధి ఆగదు
- ఎవరెంత ఏడ్చినా.. ఆర్ఆర్ఆర్ నిర్మిస్తాం
- వరి వేస్తే ఉరి అనే రోజులు పోయాయి
- కాళేశ్వరం లేకున్నా లక్ష టన్నుల ధాన్యం పండింది
- ఇంతకాలం ఎక్కడ నీళ్లున్నా కాళేశ్వరం అంటూ ప్రచారం
- ధాన్యం కొనకుంటే మోడీ సంగతి తేలుస్తాం
- అభివృద్ధి నిరోధకంగా బిజెపి, బిఆర్ఎస్ పార్టీలు
- కోహెడ పండ్ల మార్కెట్‌కు శంకుస్థాపనలో సిఎం రేవంత్ రెడ్డి



**రంగారెడ్డి,జూన్ 6 :** రంగారెడ్డి జిల్లాలోని కోహెడలో నిర్మించనున్న సమీకృత పండ్ల మార్కెట్ మనకు అంతర్జాతీయస్థాయి గుర్తింపు తీసుకొ స్తుందని సీఎం రేవంత్‌రెడ్డి అన్నారు. స్థానికంగా పండ్ల మార్కెట్‌తో పాటు ఇంటిగ్రేటెడ్ సబ్‌రిజిస్ట్రార్ కాంప్లెక్స్ కు ముఖ్యమంత్రి శంకుస్థాపన చేశారు. ఈ సందర్భ ంగా ఏర్పాటు చేసిన కార్యక్రమంలో ప్రసంగించారు. నగరంలోని పండ్ల మార్కెట్‌ను కోహెడకు తరలించిన



ప్పుడు తాత్కాలిక టెంట్లు వేశారు. గాలివాన వచ్చినప్పుడు రైతులకు గాయాలయ్యాయి. ఇంటిగ్రేటెడ్ పండ్ల మార్కెట్ నిర్మిస్తానని నాడు ఎంపీగా ఉన్నప్పుడు హామీ ఇచ్చాను. పండ్లు, కూరగాయలు అన్నీ లభించేలా ఈ మార్కెట్‌ను నిర్మిస్తున్నాం అన్నారు. రిజిస్ట్రేషన్ కార్యాలయాల్లో దారుణమైన పరిస్థితులు ఉన్నాయి. తాగేందుకు నీళ్లు ఉండవు.. కూర్చునేందుకు స్థలం ఉండదు. అందుకే అన్ని మిగతా2లో...

## పశ్చిమాసియా ఘర్షణల నేపథ్యం

### - ఆర్థిక సలహా మండలితో ప్రధాని సమావేశం



**న్యూఢిల్లీ,జూన్ 6 :** పశ్చిమాసియా ఘర్షణల నేపథ్యంలో ప్రధాని నరేంద్రమోదీ కీలక భేటీకి అధ్యక్షత వహించారు. శనివారం పీఎం-ఆర్థిక సలహా మండలితో సమావేశయ్యారు. యుద్ధం ముగింపుపై అనిశ్చితి నెలకొన్న నేపథ్యంలో యుద్ధ ప్రభావాన్ని తగ్గించే చర్యలపై చర్చించినట్లు సమాచారం. ఆర్థికవృద్ధిని బలోపేతం చేయడం, బయటి నుంచి వచ్చే ఒడుదొడుకులను తట్టుకునే మిగతా2లో...

## వర్షాకాలం వస్తోంది జాగ్రత్త

- ముందస్తు చర్యలకు సిద్ధం కండి
- ధాన్యం కొనుగోళ్లు, సిఎం పర్యటనలపై జాగ్రత్తలు
- కలెక్టర్లకు వీడియో కాన్ఫరెన్స్ ద్వారా సిఎస్ ఆదేశాలు

**హైదరాబాద్,జూన్ 6 :** తెలంగాణలో వర్షాల హెచ్చ రికల నేపథ్యంలో అప్రమత్తంగా ఉండాని, ముందస్తు చర్యలకు దిగాలని రాష్ట్ర ప్రభుత్వ ప్రధాన కార్యదర్శి రామకృష్ణారావు జిల్లా కలెక్టర్లను ఆదేశించారు. రాష్ట్రవ్యాప్తంగా వర్షాల పరిస్థితులు, వరి కొనుగోళ్లు, ముఖ్యమంత్రి జిల్లాల పర్యటనల ఏర్పాట్లపై

మిగతా2లో...






## మలేషియాలో తెలంగాణ ఆవిర్భావ వేడుకలు.. పాల్గొన్న కేటీఆర్

**కౌలాలంపూర్,జూన్ 6:** బీఆర్ఎస్ మలేషియా శాఖ , మలేషియా తెలంగాణ అసోసియేషన్ (మైటా) ఆధ్వర్యంలో నిర్వహించిన తెలంగాణ ఆవిర్భావ వేడుకల్లో బీఆర్ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీఆర్ పాల్గొన్నారు. బీఆర్ఎస్ ఎన్ఆర్ఐ గ్లోబల్ కోఆర్డినేటర్ మహేశ్ బిగాలా కౌలాలంపూర్ నగరంలోని ఎంఈసీసీకన్వెన్షన్ సెంటర్‌లో నిర్వహించిన ఈ వేడుకలకు కేటీఆర్‌తోపాటు మాజీ మంత్రి, ఎమ్మెల్యే జగదీష్ రెడ్డి, ఎమ్మెల్యే కేపీ వివేకానంద, మాజీ ఎమ్మెల్యే గాదరి కిషోర్ ఇతర నాయకులు మిగతా2లో...

## ప్రభుత్వ భూములను పెద్దలకు
# దోచిపెడుతున్న రేవంత్

- భూదందాలో సిఎం కుటుంబ సభ్యులు, కాంగ్రెస్ ప్రముఖులు
- తెలంగాణ రక్షణ సేన అధ్యక్షురాలు కల్వకుంట్ల కవిత ఆరోపణలు



**హైదరాబాద్,జూన్ 6 :** రూ.లక్ష కోట్ల ప్రభుత్వ భూమిని రేవంత్ రెడ్డి సర్కార్ పెద్దలకు అప్పగిస్తోందని తెలంగాణ రక్షణ సేన అధ్యక్షురాలు కల్వకుంట్ల కవిత వ్యాఖ్యానించారు. శనివారం నాడు మీడియాతో మాట్లాడుతూ.. సీఎం కుటుంబ సభ్యులు, ప్రభుత్వ పెద్దలు, కాంగ్రెస్ ఎంపీలు, ఎమ్మెల్యేలు భూదందాలో చురుకుగా ఉన్నారని ఆరోపించారు. అయితే ఈ ప్రభుత్వ భూములను సుప్రీంకోర్టు వరకు వెళ్లి తాము కాపాడుతామని స్పష్టం చేశారు. హైడ్రా..పేదల కాలనీల్లో దాడులు చేసి ఆ భూములను పెద్దలకు అప్పగిస్తోందని మండిపడ్డారు. శ్రీఆదిత్య కంపెనీ రివర్ బెడ్‌పైన ప్రాజెక్టు కడుతోందని.. ఆ కంపెనీ వెనుక ఓ ఎంపీ ఉన్నారన్నారు. శ్రీ ఆదిత్య కంపెనీకి బీఆర్ఎస్ హయాంలోనే పర్మిషన్ ఇచ్చారని.. దాన్ని ముట్టుకునే దమ్ము ప్రభుత్వానికి ఉందా మిగతా2లో...



## సెమీ కండక్టర్ పరిశ్రమల ఏర్పాటుకు అనుకూలం

### మలేషియా ప్రతినిధి బృందంతో మంత్రి శ్రీధర్ బాబు

**హైదరాబాద్,జూన్ 6 :** తెలంగాణలో సెమీ కండక్టర్ పరిశ్రమల ఏర్పాటుకు పూర్తి అనుకూల పరిస్థితులు ఉన్నాయని మంత్రి దుద్దిళ్ల శ్రీధర్ బాబు స్పష్టం చేశారు. మలేషియా కంపెనీలు తెలంగాణలో భారీగా పెట్టుబడులు పెట్టేలా ముందుకు రావాలని సూచించారు.

మిగతా2లో...

## సింగరేణిలో 26.51 లక్షల టన్నుల
# బొగ్గు నిల్వలు

- సగటున 50 లక్షల టన్నులు ఉండాల్సింది
- కొన్ని ప్రాజెక్టుల్లో పనులు ఆగిపోవడంతో తగ్గిన ఉత్పత్తి
- సింగరేణి సంస్థ వివరణ



**హైదరాబాద్,జూన్ 6 :** తెలంగాణకు చెందిన సింగరేణి కాలరీస్ కంపెనీ లిమిటెడ్ ప్రస్తుతం బొగ్గు నిల్వలు, టెండర్ విధానాలు, ఆరోపణలపై వివరణ ఇచ్చింది. ప్రస్తుతం 26.51 లక్షల టన్నుల బొగ్గు మాత్రమే అందుబాటులో ఉందని సంస్థ తెలిపింది. గత 10 సంవత్సరాల్లో ఇదే అత్యల్ప స్థాయి స్టాక్‌గా నమోదు అయినట్లు స్పష్టం చేసింది. 2014-2024 మధ్య సగటు బొగ్గు నిల్వలు సుమారు మిగతా2లో...

## ఇసుక అక్రమ రవాణ నిరోధానికి చర్యలు

- అధికారునుద ఆదేశించిన మంత్రి వివేక్

2లో



## సత్వరంగా మహిళా సమాఖ్య భవన నిర్మాణాలు

### అధికారులను ఆదేశించిన మంత్రి సీతక్క

**హైదరాబాద్,జూన్ 6 :** మహిళా సమాఖ్య భవనాల నిర్మాణాలు వేగవంతం చేయాలని మంత్రి సీతక్క సూచించారు. 8 వేల గ్రామాల్లో మహిళా భవనాల నిర్మాణంపై ప్రత్యేకంగా దృష్టి సారించాలని ఆదేశించారు. ఇవి మహిళల ఆత్మగౌరవ భవనాలని మంత్రి సీతక్క అభివర్ణించారు. పంచాయతీరాజ్, గ్రామీణాభివృద్ధి, సర్ అధికారులతో మంత్రి సీతక్క శనివారం సచివాలయంలో వీడియో కాన్ఫరెన్స్ ద్వారా సమీక్షా సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా అధికారులకు పలు కీలక సూచనలు చేశారు. మహిళా భవనాల నిర్మాణ పురోగతిని రోజూ మిగతా2లో...

## వైట్ కాలర్ జాబ్స్‌కు ప్రత్యామ్నాయం...
# బ్లూకలర్ జాబ్స్

- పరిస్తితులకు అనుగుణంగా యువత్ స్కిల్ అలవర్చుకోవాలి
- జలవనరులను కాపాడేందుకే హైడ్రా ఏర్పాటు
- డ్రగ్స్ నివారణకు ఈగిల్ ఫోర్టస్ ఏర్పాటు: సిఎం రేవంత్ రెడ్డి వెల్లడి




2లో

## నీట్ రీ-ఎగ్జామ్ పేపర్ లీక్ కాలేదు

### - తప్పుడు ప్రచారంపై ఎన్‌టీఏ సీరియస్

వివరాలు 2లో

# వ్యవసాయాన్ని పండగ చేయడమే మా లక్ష్యం

(మొదటి పేజీ తరువాయి)

వసతులతో కూడిన ఇంటిగ్రేటెడ్ సబ్‌రిజిస్ట్రార్ ఆఫీసులు నిర్మిస్తున్నాం. అంతర్జాతీయ సదుపాయాలు కల్పించుకుంటేనే.. మనది అంతర్జాతీయ నగరం అవుతుంది. ఎవరెంత ఏడ్చినా.. ఆర్‌ఆర్‌ఆర్ ఆగదు. అభివృద్ధి కూడా ఆగదు. వ్యవసాయం దండగ కాదు.. పండగ అని నిరూపిస్తున్నాం. కాళేశ్వరం కూలేశ్వరం అయినా.. దేశంలోనే అత్యధిక వరి పండిస్తున్నాం. వరి వేస్తే.. ఉరే అని చెప్పిన రోజులు కావు ఇవి. వరి రైతులకు క్వింటాల్‌కు రూ.500 బోనస్ ఇస్తున్నాం అని గుర్తు చేశారు. ఈ సందర్భంగా బీజేపీ, బీఆర్ఎస్ పార్టీలపై రేవంత్‌రెడ్డి తీవ్ర ఆగ్రహం వ్యక్తం చేశారు. అభివృద్ధికి అష్టదరిద్రులు అడ్డం పడుతున్నారని ధ్వజమెత్తారు. కాళ్లలో కట్టెలు పెట్టినా.. మూసీలో పడి దొర్లినా వాళ్లను పట్టించుకోమని విమర్శించారు. అసూయ పడేవాళ్లు, అజీర్ణం చేసుకునేవాళ్లు ఎప్పుడూ ఉంటారని ఎద్దేవా చేశారు. రూ.2,284 కోట్లతో 239 ఎకరాల్లో ఫ్రూట్ మార్కెట్ నిర్మిస్తున్నారు. చుక్కనీరు ఎత్తిపోయకుండా లక్షల మెట్రిక్ టన్నుల పంట పండలేదా? అని ప్రశ్నించారు. రాష్ట్రంలో ఎక్కడ నీళు ...న్నా కాళేశ్వరం నీళ్లు అనేవారని ఎద్దేవా చేశారు. కాళేశ్వరం కడితే కూలేశ్వరం అయిందని విమర్శించారు. కేసీఆర్ హయాంలో కాళేశ్వరాన్ని రూ.లక్ష కోట్లు వెచ్చిస్తే గోదావరి పాలయ్యాయని మండిపడ్డారు. కేసీఆర్ హయాంలో విధ్వంసం చేస్తే.. మేం వికాసం వైపు నడిపిస్తున్నామని తెలిపారు. బీఆర్ఎస్, బీజేపీ నేతలు అసూయ, పగ తమపై చూపండని.. కానీ ప్రజలపై కాదని చెప్పారు. సమస్యలు వస్తే పారిపోమని.. నిలబడి కొట్లాడి పరిష్కరించుకుంటామని అన్నారు. ఫామ్‌హౌస్ కేడీతోనైనా, ఢిల్లీలో మోదీతోనైనా కొట్లాడేందుకు సిద్ధమని వ్యాఖ్యానించారు. చేతకాకపోతే దిగిపొమ్మంటున్నారని.. తాము అల్లాటప్పాగా రాలేదని చెప్పారు. కిషన్‌రెడ్డి, బండి సంజయ్ సంగతి చెబుతామని హెచ్చరించారు. మర్యాద తప్పితే.. పొలిమేరలు కూడా దాటనివ్వమని వార్నింగ్ ఇచ్చారు. మోదీని చూపి భయపెట్టాలనుకుంటే.. ఇక్కడెవరూ భయపడేవారు లేరని చెప్పుకొచ్చారు ఈనెల 15 తర్వాత వడ్లు కొనకపోతే కేంద్రం సంగతి చూస్తామని హెచ్చరించారు. మాకు మాటలే కాదని.. చేతలు కూడా తెలుసునని అన్నారు. కేంద్రం నుంచి నిధులు ఎలా తెచ్చుకోవాలో తమకు తెలుసునని సీఎం రేవంత్‌రెడ్డి పేర్కొన్నారు.హైదరాబాద్ నగరం వేగంగా విస్తరిస్తోందని వ్యాఖ్యానించారు. భూముల ధరలు బాగా పెరిగాయని పేర్కొన్నారు. రియల్ ఎస్టేట్ పెరగడంతో వ్యవసాయం కుంటుపడిందని చెప్పుకొచ్చారు. హైదరాబాద్‌లో 1.34 కోట్ల మంది నివసిస్తున్నారని తెలిపారు.ఒకప్పుడు హైదరాబాద్ చుట్టూ కూరగాయలు పండేవని వెల్లడించారు. గడ్డిఅన్నారం నుంచి ఫ్రూట్ మార్కెట్‌ని ఇక్కడికి తరలించారని ప్రస్తావించారు. రేకుల షెడ్లు వేస్తే.. అవి గాలి దుమారానికి ఎగిరిపోయాయని అన్నారు. అంతర్జాతీయ స్థాయిలో మార్కెట్ నిర్మిస్తామని హామీ ఇచ్చామని చెప్పారు. పండ్ల మార్కెట్ కోసం మనం చేసిన ప్రయత్నాన్ని అడ్డుకోవాలని చూశారని ధ్వజమెత్తారు. అందరి అవసరాలు తీర్చేలా మార్కెట్ నిర్మాణం చేయబోతున్నామని స్పష్టం చేశారు. ఇంటిగ్రేటెడ్ మార్కెట్‌తో ఏటా రూ.8 వేల కోట్ల ఆదాయం వస్తుందని తెలిపారు. మన ప్రాంతంలో రైతులు అన్ని రకాల పండ్లు పండించాలని ఆకాంక్షించారు. ఫార్మా సిటీ వద్దని ఫ్యూచర్ సిటీ నిర్మాణం చేయబోతున్నామని వ్యాఖ్యానించారు. అంతర్జాతీయ స్థాయి కంపెనీలను ఇక్కడికి తీసుకురాబోతున్నామని వివరించారు. కాలుష్యం లేని పరిశ్రమలే ఈ ప్రాంతానికి వస్తాయని వెల్లడించారు. ఫ్యూచర్ సిటీ, మార్కెట్, ఆర్‌ఆర్‌ఆర్ వద్దంటూ అడ్డం పడుతున్నారని చెప్పుకొచ్చారు. వరంగల్ ఎయిర్‌పోర్టు వద్దని అడ్డుకుంటోందని ఆగ్రహించారు. గతంలో కావాలని మనం పోరాడితే.. ఇప్పుడు అష్టదరిద్రులు అడ్డం పడుతున్నారని దుయ్యబట్టారు. అభివృద్ధి చేద్దామంటే అడ్డుపడుతున్నారు.. ధర్నాలు చేస్తున్నారని ఫైర్ అయ్యారు. 2034 వరకు ప్రజాపాలన ఉంటుందని స్పష్టం చేశారు.

# వర్షాకాలం వస్తోంది జాగ్రత్త

(మొదటి పేజీ తరువాయి)

అధికారులకు పలు సూచనలు చేశారు. శనివారం సచివాలయంలో జిల్లా కలెక్టర్లతో వీడియో కాన్ఫరెన్స్ ద్వారా సమీక్షా సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా అధికారులకు పలు కీలక అంశాలపై దిశానిర్దేశర చేశారు. ఈ సమావేశంలో ఈ సమావేశంలో వర్షాల ప్రభావంపై ప్రత్యేకంగా చర్చించిన సీఎస్, అన్ని జిల్లాల యంత్రాంగం అప్రమత్తంగా ఉండాలని ఆదేశించారు. భారీ వర్షాలు కురిసే అవకాశం ఉన్న నేపథ్యంలో ప్రజలకు ఎలాంటి ఇబ్బందులు తలెత్తకుండా ముందస్తు చర్యలు తీసుకోవాలని సూచించారు. లోతట్టు ప్రాంతాలు, వరద ముప్పు ఉన్న ప్రాంతాలపై ప్రత్యేక దృష్టి సారించాలని అధికారులను ఆదేశించారు. కొనుగోలు కేంద్రాల్లో రైతులకు ఎలాంటి ఇబ్బందులు కలగకుండా చర్యలు చేపట్టాలని కలెక్టర్లకు స్పష్టమైన ఆదేశాలు జారీ చేశారు. రైతులు తమ ధాన్యాన్ని సులభంగా విక్రయించేలా అవసరమైన సదుపాయాలు కల్పించాలని సూచించారు. పెండింగ్‌లో ఉన్న వరి కొనుగోళ్లను వేగవంతం చేసి, రైతులకు సకాలంలో చెల్లింపులు జరిగేలా చర్యలు తీసుకోవాలని అధికారులకు మార్గనిర్దేశర చేశారు. ప్రజలకు ఇబ్బందులు కలగకుండా సమన్వయంతో పనిచేయాలని జిల్లా యంత్రాంగానికి సీఎస్ సూచించారు. వర్షాల పరిస్థితులపై నిరంతరం పర్యవేక్షించాలని ఆదేశించారు. అత్యవసర పరిస్థితులు ఎదురైతే వెంటనే స్పందించేలా అన్ని శాఖలు సిద్ధంగా ఉండాలని ఆదేశించారు. వర్షాల హెచ్చరికలు, వరి కొనుగోళ్లు, సీఎం పర్యటనల నేపథ్యంలో జిల్లా అధికార యంత్రాంగం మరింత అప్రమత్తంగా పనిచేయాలని సూచించారు. రైతులకు, ప్రజలకు మెరుగైన సేవలు అందించడమే లక్ష్యంగా అన్ని చర్యలు చేపట్టాలని అధికారులకు దిశానిర్దేశం చేశారు. ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డి జిల్లాల పర్యటనల ఏర్పాట్లపైనా సీఎస్ అధికారులతో చర్చించారు. సీఎం పర్యటనలు విజయవంతంగా నిర్వహించేందుకు అవసరమైన అన్ని ఏర్పాట్లను ముందుగానే పూర్తి చేయాలని సూచించారు. భద్రతా ఏర్పాట్లు, ప్రజాసభల నిర్వహణ, రవాణా సౌకర్యాలు, వసతి ఏర్పాట్లలో ఎలాంటి లోపాలు ఉండకూడదని స్పష్టం చేశారు.

# వైట్ కాలర్ జాబ్స్‌కు ప్రత్యామ్నాయం...బ్లూకలర్ జాబ్స్

**హైదరాబాద్,జూన్ 6:** ఉపాధి విషయంలో.. మారుతున్న పరిస్థితులకు అనుగుణంగా యువత ప్రత్యామ్నాయాలపై దృష్టి సారించాలని సిఎం రేవంత్ రెడ్డి అన్నారు. ఆయా రంగాల్లో స్కిల్స్ పెంచుకుంటే అవకాశాలను అందిపుచ్చుకోవచ్చన్నారు. ఏఐ కారణంగా వైట్ కాలర్ జాబ్‌లు పోతున్నాయని అందరూ ఆందోళన చెందుతున్నారు. వైట్ కాలర్ జాబ్‌లకు ప్రత్యామ్నాయం బ్లూ కాలర్ జాబ్స్. యువతరం వాటిపై దృష్టి సారించాలి. అందుకు అవసరమైన స్కిల్స్ పెంచుకోవాలని సీఎం తెలిపారు.జలవనరుల కబ్జాను అడ్డుకునేందుకే హైడ్రాను ఏర్పాటు చేసినట్లు సీఎం రేవంత్‌రెడ్డి తెలిపారు. నేడు ఎవరైనా చెరువులు, కుంటల వంటివాటి జోలికి వెళ్లాలంటే భయపడుతున్నారని చెప్పారు. బెంగళూరులో ఓ సదస్సులో పాల్గొన్న సీఎం.. హైడ్రా, ఈగల్ ఫోర్స్‌పై మాట్లాడారు. ధనికులు విలాస భవనాలు, ఫామ్ హౌస్‌ల కోసం చెరువులను ఆక్రమిస్తున్నారు. అంతేకాకుండా తమ భవనాల వ్యర్థాలను చెరువుల్లో కలుపుతున్నారు. ఈ కబ్జాలను అరికట్టేందుకే సీనియర్ ఐపీఎస్ నేతృత్వంలో 3 వేలమందితో హైడ్రా ఏర్పాటు చేశాం. ఇవాళ ఎవరు ఆక్రమణలకు పాల్పడినా.. ఆ కట్టడాలను నేలమట్టం చేస్తున్నాం. డ్రగ్స్ నివారణకు ఏర్పాటు చేసిన ఈగల్ ఫోర్స్ దేశంలోనే ఉత్తమమైనది. హైడ్రా, ఈగల్ ఫోర్స్‌లను దేశమంతా ఆసక్తిగా చూస్తోందన్నారు. తనను మభ్యపెట్టడం అంత ఈజీ కాదని సీఎం రేవంత్‌రెడ్డి అన్నారు. పరిపాలనలో కామన్ సెన్స్ అనేదే ముఖ్యమని.. కామన్ సెన్స్‌తో సమస్యలు పరిష్కారం చేసేవే ఎక్కువ అని తెలిపారు. తాను కేసీఆర్ మీడియా పీపుల్స్‌ను కూడా మీడియా సమావేశానికి పిలుస్తానన్నారు. వాళ్ళ మైండ్ సెంట్ ఏంటో తెలుసుకుంటానని చెప్పారు. తనకు వేరే ఏ పని లేదని.. 16 నుంచి 18 గంటలు పని చేస్తానన్నారు. తాను ఫుట్‌బాల్ ఆడతానని.. అందుకే మెస్సీని తీసుకువచ్చినట్లు తెలిపారు. యువతను క్రీడల వైపు మళ్లించాలనేది తన లక్ష్యమని చెప్పారు.

తాను కొద్ది మంది జర్నలిస్టులతో రాత్రి సమయంలో మాట్లాడతానని, పాలనపై ఫీడ్ బ్యాక్ తీసుకుంటా అన్నారు. తనకు వ్యతిరేకంగా వార్తలు రాసినా చూస్తానని, దాని నుంచి కూడా కొంత సమాచారం వస్తుందన్నారు.

పేదలు చెరువు పరిసరాలు ఆక్రమి ంచుకున్నారు అంటే అర్థం చేసుకుంటానని.. కానీ పెద్ద వాళ్ళు కూడా చెరువులను ఆక్రమిస్తే ఎట్లా? అని ప్రశ్నించారు. హైడ్రా వచ్చాక.. ఎవరైనా ఇప్పుడు ధైర్యం చేస్తారా అడగండి. చెరువు కబ్జా చేయడానికి ఆలోచన చేస్తారేమో అని నిలదీశారు.

ఓ వైపు క్యాస్టిజం వద్దంటం. మరో వైపు.. ఎస్సీ, ఎస్టీ, బీసీలకు వేరే హాస్టల్స్ పెడుతుంటామని సీఎం రేవంత్‌రెడ్డి తెలిపారు. అందుకే యంగ్ ఇండియా ఇంటిగ్రేటెడ్ స్కూల్స్ పెడు తున్న. అందరూ అందులో చదువుకోవాలి. సుప్రీం కోర్టు ఇచ్చిన ఎస్సీ వర్గీకరణ అమలు చేసింది మేమే. బీజేపీ పాలిత రాష్ట్రాల్లో అమలు చేయలేదు. ఓబీసీ జనాభా లెక్కలు కూడా లేవు. తెలంగాణలో ఆ లెక్కలు కూడా తేల్చేశాం. వెనకబాటు తనం, ఆర్థిక పరమైన అంశమే కాదు. విద్యా, సామాజిక అంశాలు. మేము పేద విద్యార్థులు చదువుకునే పాఠశాలల్లో బ్రేక్ ఫాస్ట్ కూడా ఏర్పాటు చేస్తున్నాం. మేము పిల్లని ఇంటి నుంచి స్కూల్ వరకు వాహనాలు కూడా ఏర్పాటు చేస్తాం. ఈ ఏడాది ప్రభుత్వం స్కూల్స్‌లో లక్ష మంది విద్యార్థుల సంఖ్య పెరిగింది. ట్రాన్స్పోర్టేషన్, బ్రేక్ఫాస్ట్, ఏర్పాటు చేస్తున్నాం. మా నాన్న రైతు. అందుకే మేము గోచి కడతాం పంచెలు, దోతీలు కూడా కడతాం. మా ఆహార్యం అలాగే ఉంటుంది.ఫ్రెండ్లీ మ్యాచ్ లాగే.. నా పొరుగు రాష్ట్రాలతో ఉంటా. హైడ్రా లాంటి ఆలోచన అన్ని రాష్ట్రాలకు అవసరం లేదు. మెట్రో పాలిటన్ సిటీలకు అవసరం. మహిళా రిజర్వేషన్‌కి మేం హక్కు దారులం. మహిళను రాష్ట్రపతి, ముఖ్యమంత్రులను చేసింది మేమే. సోనియా గాంధీ మహిళలకు రిజర్వేషన్ కోసం ప్రయత్నం చేశారు. మోడీ పొలిటికల్ ఫార్ములా వాడుతున్నారు. మేము నియోజకవర్గాల పెంపు, మహిళా రిజర్వేషన్‌లకు వ్యతిరేకం కాదు. మోడీ చేస్తున్న ఆలోచనకి వ్యతిరేకం. తెలంగాణ, కర్ణాటకలో కూడా బీజేపీ ఎంపీలు గెలిచారు. కానీ కేంద్ర కేబినెట్‌లో ప్రధాన కేంద్ర మంత్రి పదవులు లేవు. ఢిల్లీలో దక్షణాది ఎంపీలు సెకండ్ గ్రేడ్ పీపుల్స్ లాగా చూడొద్దు అంటున్నాం.‘ అని సీఎం వ్యాఖ్యానించారు.

# ఇసుక అక్రమ రవాణ నిరోధానికి చర్యలు

## • అధికారును ఆదేశించిన మంత్రి వివేక్



**హైదరాబాద్,జూన్ 6 :** రాష్ట్రంలో అక్రమ ఇసుక తవ్వకాలు, రవాణాపై మంత్రి వివేక్ వెంకటస్వామి సీరియస్ అయ్యారు.అక్రమ ఇసుక రవాణాను అరికట్టేందుకు నిఘా వ్యవస్థ బలోపేతం చేయాలని ఆదేశాలు జారీ చేశారు. లారీల కదలికలపై నిరంతరం పర్యవేక్షించాలని హుకుం జారీ చేశారు. ఇసుక ఆదాయం పెంపుపై టీజీఎండీసీ అధికారులతో మంత్రి వివేక్ వెంకటస్వామి శనివారం సచివాల యంలో సమీక్షా సమావేశం నిర్వహించారు. అధికారులకు పలు కీలక సూచనలు చేశారు.ఇసుక నిర్వహణలో పూర్తి పారదర్శకత పాటించాలని దిశానిర్దేశర చేశారు. అలాగే, సాండ్ బజార్ల పనితీరుపై మంత్రి వివేక్ సమీక్షా సమావేశం నిర్వహించారు. కీలక ఖనిజాల అన్వేషణ వేగవంతం చేయాలని ఆదేశించారు. ఖనిజ వనరుల సమర్థ నిర్వహణకు అమలు వ్యవస్థ పటిష్ఠం చేయాలని సూచించారు. అక్రమ మైనింగ్ నియంత్రణ చర్యలను మంత్రికి.. టీజీఎండీసీ అధికారులు వివరించారు. రాష్ట్ర ఖనిజ రంగంలో ఆదాయ వృద్ధిపై ప్రత్యేక దృష్టిపెట్టామని మంత్రి వివేక్ వెంకటస్వామి పేర్కొన్నారు.

# పశ్చిమాసియా ఘర్షణల నేపథ్యం

(మొదటి పేజీ తరువాయి)

సామర్థ్యాన్ని పెంచడం, వ్యాపారాలకు మరింత అనువైన వాతావరణాన్ని కల్పించేలా సంస్కరణలు వేగవంతం చేయడం వంటి అంశాలపై దృష్టిసారించినట్లు తెలుస్తోంది.

# మలేషియాలో తెలంగాణ ఆవిర్భావ వేడుకలు.. పాల్గొన్న కేటీఆర్

(మొదటి పేజీ తరువాయి)

హాజరయ్యారు. కేటీఆర్ కార్యక్రమాన్ని ఉద్దేశించి ప్రసంగించారు.అంతకుముందు కేటీఆర్‌కు అక్కడి ప్రవాస తెలంగాణ వాసులు, బీఆర్ఎస్ శ్రేణులు, తెలుగు సంఘాల ప్రతినిధులు ఘన స్వాగతం పలికారు. కేటీఆర్ రాకతో మలేషియాలోని తెలంగాణ సమాజంలో సరికొత్త ఉత్సాహం నెలకొంది.

# ప్రభుత్వ భూములను పెద్దలకు దోచిపెడుతున్న రేవంత్

(మొదటి పేజీ తరువాయి)

అని ప్రశ్నించారు. సీఎం రేవంత్ రెడ్డికి నీళ్లపై అవగాహన లేదని కవిత విమర్శించారు. మహారాష్ట్ర సీఎం అపాయింట్‌మెంట్ ఇవ్వకపోతే ఏపీ సీఎం ఇవ్వరా? అని ప్రశ్నించారు. ఏపీ సీఎంతో మాట్లాడి 200 టీఎంసీల నీళ్లు తెచ్చి ఆ తర్వాత బనకచర్ల గురించి మాట్లాడాలన్నారు. అప్పుడు కేటీఆర్ పాలన నడిచిందని.. ఇప్పుడు కూడా కేటీఆర్ పాలనే నడుస్తోందన్నారు. అప్పుడు కేటీఆర్ అంటే కేసీఆర్, తన్నీరు హరీష్ రావు, రామారావు.. ఇప్పుడు కేటీఆర్ అంటే కొండల్ రెడ్డి, తిరుపతి రెడ్డి, రేవంత్ రెడ్డి అని వ్యాఖ్యానించారు. కాంగ్రెస్, బీజేపీ పరస్పర సవాళ్లతో ఒరిగేదేమీ లేదని కవిత విమర్శించారు. తెలంగాణ బరాబర్ ప్రజల జాగీరే అని.. పవన్ కల్యాణ్ జాగీర్ కాదని కవిత స్పష్టం చేశారు. ఆంధ్రా విషకోరల నుంచి తెలంగాణను కాపాడుకున్నామన్నారు. ఇక్కడకు వచ్చి రాజకీయం చేస్తామంటే చూస్తూ ఊరుకోమని హెచ్చరించారు. పవన్‌కు మద్దతు ఇస్తే నాలుగు ఓట్లు వస్తాయని బీజేపీ భావిస్తోందని.. వచ్చే ఎన్నికల్లో బీజేపీకి ఉన్న 8 సీట్లు పోతాయన్నారు. పవన్ కల్యాణ్ 10 ఎకరాలు శిఖం భూమిని కొనుగోలు చేశారని.. కోడికుంట సర్వే నంబర్ 706లో శిఖం భూమి ఉందన్నారు. రిజిస్ట్రేషన్ సమయంలో అనేక తప్పులు జరిగాయని.. ఆ భూమిని పవన్ తిరిగి ఇచ్చేయాలన్నారు. శిఖం భూమిలో వేసిన కంచెను పవన్ తొలగించాలని కవిత డిమాండ్ చేశారు.

# సెమీ కండక్టర్ పరిశ్రమల ఏర్పాటుకు అనుకూలం

(మొదటి పేజీ తరువాయి)

ప్రపంచ స్థాయి 'సెమీ కండక్టర్ ఎకోసిస్టం' అభివృద్ధికి రాష్ట్ర ప్రభుత్వం ప్రణాళికాబద్ధంగా పని చేస్తోందని వెల్లడించారు. హైదరాబాద్‌ను చిప్ డిజైన్, ఎలక్ట్రానిక్స్, అధునాతన సాంకేతిక రంగాల్లో అంతర్జాతీయ కేంద్రంగా తీర్చిదిద్దుతున్నామని పేర్కొన్నారు.సెమీ కండక్టర్, ఏఐ, ఇన్నోవేషన్, లైఫ్ సైన్సెస్, బయోటెక్నాలజీ, ఏరోస్పేస్ వంటి రంగాల్లో అపార అవకాశాలు ఉన్నాయని మంత్రి శ్రీధర్ బాబు వివరించారు. తెలంగాణను 'గ్లోబల్ ఇన్వెస్ట్‌మెంట్ డెస్టినేషన్'గా మార్చేందుకు అంతర్జాతీయ భాగస్వామ్యాలకు ప్రాధాన్యం ఇస్తున్నామని తెలిపారు. పెనాంగ్‌కు ఉన్న సెమీ కండక్టర్ అసెంబ్లీ, టెస్టింగ్, ప్యాకేజింగ్ అనుభవం తెలంగాణకు ఉపయోగపడు తుందని మంత్రి శ్రీధర్ బాబు అభిప్రాయం వ్యక్తం చేశారు. తెలంగాణ- మలేషియా మధ్య సాంకేతిక, పెట్టుబడి సహకారాన్ని బలోపేతం చేయాలని ఇరుపక్షాలు అంగీకరించాయి. మలేషియా ప్రతినిధి వైబీ జగదీప్ సింగ్ దియో తెలంగాణతో కలిసి పనిచేయడానికి ఆసక్తి వ్యక్తం చేశారు.

# సింగరేణిలో 26.51 లక్షల టన్నుల బొగ్గు నిల్వలు

(మొదటి పేజీ తరువాయి)

సర్టిఫికెట్‌ను తప్పనిసరి చేసినట్లు సింగరేణి స్పష్టం చేసింది. సైట్‌ను ప్రత్యక్షంగా పరిశీలించకుండా కాంట్రాక్టర్లు పనులు ఆలస్యం చేయడం, మధ్యలో నిలిపివేయడం వంటి సమస్యలు ఎదురవుతున్నందున ఈ నిర్ణయం తీసుకున్నట్లు పేర్కొంది. శ్రీరాంపూర్ -2 సహా కొన్ని ప్రాజెక్టుల్లో పనులు మధ్యలో ఆగిపోవడం వల్ల సంస్థకు నష్టం వాటిల్లిందని వివరించింది. ఈ కారణంగా మే 2025 నుంచి సైట్ విజిట్ సర్టిఫికేట్ విధానం అమల్లోకి తీసుకొచ్చినట్లు తెలిపింది. మెడికల్ బోర్డు నియామకాల్లో అక్రమాల ఆరోపణలపై అవినీతి నిరోధక శాఖ విచారణ కొనసాగుతోందని సంస్థ తెలిపింది. ఈ కేసులో ఇప్పటికే ఇద్దరు అరెస్టులు జరిగినట్లు, సంబంధిత అధికారులపై శాఖాపరమైన చర్యలు తీసుకున్నట్లు వెల్లడించింది. అలాగే విజిలెన్స్ విభాగం కూడా అంతర్గత విచారణను కొనసాగిస్తున్నట్లు సింగరేణి యాజమాన్యం పేర్కొంది. మొత్తం వ్యవహారంపై పూర్తి పారదర్శకతతో చర్యలు తీసుకుంటున్నామని సంస్థ స్పష్టం చేసింది.

# సత్వరంగా మహిళా సమాఖ్య భవన నిర్మాణాలు

(మొదటి పేజీ తరువాయి)

పరిశీలిస్తామని తెలిపారు. ఈ నిర్మాణ పనుల్లో నిర్లక్ష్యం సహించ బోమని హెచ్చరించారు. ఎంపీడీవోలు ఈ పనులను సకాలంలో పూర్తి చేయాలని ఆదేశించారు. నాణ్యత, పురోగతిపై ఇంజినీరింగ్ అధికారులు నిరంతర పర్యవేక్షించాలని దిశానిర్దేశర చేశారు. ఉపాధి హామీ పనుల అమలుపై ప్రత్యేకంగా దృష్టి సారించాలని సూచించారు. గ్రామీణాభివృద్ధి పనుల్లో లక్ష్యాల సాధించాలని అధికారులకు.. మంత్రి సీతక్క ఆదేశాలు జారీ చేశారు.

# నీట్ రీ-ఎగ్జామ్ పేపర్ లీక్ కాలేదు

## - తప్పుడు ప్రచారంపై ఎన్‌టీఏ సీరియస్




**న్యూఢిల్లీ,జూన్ 6 :** నీట్-యూజీ 2026 రీ-ఎగ్జామినేషన్ ప్రశ్న పత్రం లీక్ అయిందనీ లేదా అమ్ముడుపోయిందని సోషల్ మీడియాలో జరుగుతున్న ప్రచారాన్ని నేషనల్ టెస్టింగ్ ఏజెన్సీ(ఎన్‌టీఏ) శనివారంతోసిపుచ్చింది. ఈ ప్రచారాన్ని అసత్యం, మోసపూరితంగా ఎన్‌టీఏ కొట్టి వేసింది. అలాంటి ప్రచారాన్ని వ్యాప్తి చేస్తున్న వారిపై కఠిన చర్యలు తీసుకుంటామని ఎన్‌టీఏ హెచ్చరించింది. నీట్-యూజీ 2026 పునఃపరీక్ష ప్రశ్నపత్రం లీక్ అయిందని, ముందస్తుగా అందుబాటులో ఉందని లేదా అమ్మకం జరిగిందని పేర్కొంటూ వచ్చిన సందేశాలు విద్యార్థులను, తల్లిదండ్రులను తప్పు దోవ పట్టించే లక్ష్యంతో ఉన్నాయని ఎక్స్ పోస్టులో ఎన్‌టీఏ పేర్కొంది. నీట్-యూజీ 2026 రీ-ఎగ్జామినేషన్ జూన్ 21న జరగనున్నది.

# క్యాన్సర్ బాధితుల భవిష్యత్తుకు బాటలు వేద్దాం!

## (07 జూన్ "జాతీయ క్యాన్సర్ బాధితుల దినోత్సవం" సందర్భంగా)

ప్రాణాంతక క్యాన్సర్ వ్యాధి నుంచి కోలుకున్న అభాగ్యుల ఎదుర్కొంటున్న సవాళ్లను పరిష్కరించడానికి, దీర్ఘకాలిక సంరక్షణ గొడుగులు పట్టడానికి, క్యాన్సర్ వ్యాధిని జయించిన వారిని ప్రోత్సహించి సమాజంలో నిలపడానికి ప్రయత్నించే వేదికలుగా ప్రతి ఏటా జూన్ మాసం తొలి ఆదివారం, అనగా 07 జూన్ 2026 రోజు "జాతీయ క్యాన్సర్ బాధితుల దినోత్సవం (నేషనల్ క్యాన్సర్ సర్వైవర్స్ డే)" పాటించడం ఆనవాయితీగా మారింది. క్యాన్సర్ బాధితుల్లో చికిత్స పొందుతున్న వారు, చికిత్సతో నయం అయిన వారు, దీర్ఘ కాలంగా బాధ పడుతున్న వారు, చివరకు చనిపోయిన వారు వస్తారు. క్యాన్సర్ నిర్ధారణ అయిన క్షణం నుంచి ఆ రోగుల జీవితాలు భయానకంగా మారుతున్నాయి. వ్యాధిని తొలి దశలో గుర్తించడం వల్ల 90 శాతం రోగులకు పూర్తి చికిత్స జరుగుతున్నది. చికిత్స పొంది బయట పడిన వారు చాలా తక్కువ సంఖ్యలో ఉంటారు.

**తొలి దశలో రోగ నిర్ధారణ ప్రధానం :**

ప్రపంచవ్యాప్తంగా విస్తరించి ఉన్న మిలియన్ల క్యాన్సర్ బాధితులు పడిన వేదనలను అర్థం చేసుకుంటూ వారి భవిష్యత్తు ఆరోగ్యకర జీవితానికి దారులు చూపడం పౌర సమాజ బాధ్యత. క్యాన్సర్ నుంచి బయట పడి సాధారణ జీవితం గడపడం సులభమే అంటూ బాధితులకు ఆత్మవిశ్వాసం నింపడం మన కనీస కర్తవ్యం. క్యాన్సర్ వ్యాధిని తొలి దశలో నిర్ధారణ పరీక్షలతో గుర్తించడం అతి ముఖ్యం. నిర్ధారించిన వెంటనే సరైన చికిత్సను అందించి, వారికి పూర్తిగా నయం చేయవలసిన బాధ్యత వైద్యులకే కాదు వారి కుటుంబ సభ్యులకు కూడా ఉంటుందని గమనించాలి. క్యాన్సర్ వైద్య సిబ్బంది, రోగులు లేదా బాధితులు, సంరక్షకులకు సరైన అవగాహన, అపోహలను అడ్డుకోవడం, భవిష్యత్తు పట్ల సానుకూల దృక్పథం లాంటివి కల్పించాలి. పొగాకు, ఆల్కహాల్, కుటుంబ చరిత్ర, జన్యు సంబంధం, జీవనశైలి, ఆహారపు అలవాట్లు, ఆర్థిక సామాజిక స్థితి, పర్యావరణ కాలుష్యం లాంటి కారణాలతో క్యాన్సర్ వ్యాధి సోకడం గమనిస్తున్నాం. క్యాన్సర్ బాధితుల చికిత్సలో భాగంగా సర్జరీ, ఇమ్యునోథెరపీ, టార్గెటెడ్ థెరపీ, కీమోథెరపీ, రేడియోషన్ థెరపీ లాంటివి అందుబాటులో ఉంటాయి.

**జాతీయ క్యాన్సర్ బాధితుల దినోత్సవం-2026 ఇతివృత్తం:**

జాతీయ క్యాన్సర్ బాధితుల దినోత్సవం–2026 ఇతివృత్తంగా "క్యాన్సర్ నుంచి బయట పడి జీవించడం: బాధితులు, సంరక్షకులు, వైద్య సిబ్బంది సమన్వయాన్ని బలోపేతం చేయడం" అనే అంశాన్ని తీసుకొని ప్రచారం చేస్తున్నారు. క్యాన్సర్ బాధితుల భవిష్యత్తుకు కమ్యూనిటీలు, వైద్య విభాగాలు ఐక్యంగా ముందుకు సాగాలి. ప్రస్తుతం భారతదేశవ్యాప్తంగా 2.5మిలియన్ల క్యాన్సర్ బాధితులు ఉండగా, ప్రతి ఏటా 7 లక్షలకు పైగా ఆ జాబితాలో చేరుతుండగా, దాదాపు 5.6లక్షల రోగులు ప్రాణాలు కోల్పోతున్నారు. బాధితుల్లో దాదాపు 71శాతం మంది వయస్సు 30–69ఏండ్ల మధ్య ఉండగా, సాలీనా వీరిలో 4లక్షల మంది చనిపోతున్నారు. భారతీయ పురుషుల్లో అధిపతులు నోటి క్యాన్సర్ బారిన పడుతున్నారు. సర్వైకల్ క్యాన్సర్ బాధితులు సగటున 49శాతం మంది ఐదు ఏండ్ల పాటు బతుకుతున్నారు. మహిళల్లో రొమ్ము, గర్భాశయ క్యాన్సర్లు అధికంగా నమోదు అవుతున్నాయి. పొగాకు సంబంధ క్యాన్సర్లు కూడా అధికంగా నమోదు అవుతున్నట్లు విశ్లేషణలు స్పష్టం చేస్తున్నాయి. రొమ్ము క్యాన్సర్ బాధితుల్లో పట్టణ మహిళలు అధికంగా ఉండడం విశేషం. 1988లో ప్రారంభమై నేడు 39వ వార్షికోత్సవం జరుపుకుంటున్న జాతీయ క్యాన్సర్ బాధితుల దినోత్సవం సందర్భంగా క్యాన్సర్ బాధితులకు మాత్రమే కాకుండా వారి సంరక్షకులకు కూడా ఆసుపత్రులు, క్యాన్సర్ కేంద్రాలు,సామాజిక సమావేశాల్లో అవగాహన, ఆరోగ్య శిబిరాలు నిర్వహించడం, రోగులకు బాసటగా నిలవడం, ధైర్యాన్ని నూరిపోయడం కొనసాగుతుంది. డాక్టర్ బుర్ర మధుసూదన్ రెడ్డి 9949700037.

### వామపక్ష పార్టీల ఆధ్వర్యంలో జూన్ 9న దేశవ్యాప్తంగా జరుగు రాస్తారోకో కార్యక్రమాన్ని

## జయప్రదం చేయండి : సిపిఎం జిల్లా కమిటీ సభ్యులు బి మల్లికార్జున



**రాయదుర్గం:** కేంద్రంలోని బిజెపి ప్రభుత్వం వరుసగా నాలుగు సార్లు పెట్రోల్, డీజిల్, గ్యాస్ ధరల పెంపుదలను నిరసిస్తూ దేశవ్యాప్తంగా ఉమ్మడి వామపక్ష పార్టీలు రాస్తారోకో కార్యక్రమానికి పిలుపునివ్వడం జరిగిందని. రాయదుర్గంలో వామపక్ష పార్టీల ఆధ్వర్యంలో జరిగే ఈ రాస్తారోకో కార్యక్రమంలో ప్రజలందరూ రాజకీయాలకు అతీతంగా పాల్గొని ఈ కార్యక్రమాన్ని జయప్రదం చేయాలని సిపిఎం జిల్లా కమిటీ సభ్యులు బి మల్లికార్జున పిలుపునిచ్చారు. శనివారం పార్టీ నాయకులతో కలిసి పత్రిక పాత్రికేయుల సమావేశాన్ని ఏర్పాటు చేశారు, ఈ సందర్భంగా మల్లికార్జున మాట్లాడుతూ, మే నెలలో కేవలం 11 రోజుల్లో మోడీ ప్రభుత్వం నాలుగు సార్లు డీజల్, పెట్రోల్ ధరలను పెంచి ప్రజల నడ్డి విరచిందని ఆగ్రహం వ్యక్తం చేశారు. మే 15న పెట్రోల్, డీజిల్ పై లీటర్కు రూ.3లు, మే 19న 90 పైసలు, 23న పెట్రోల్పై 87 పైసలు, డిజిల్పై 91 పైసలు, 25న పెట్రోల్పై 86 పైసలు, డీజిల్పై 83 పైసలు పెంచి దేశ ప్రజలపై భరించలేని భారాలను మోడీ ప్రభుత్వం మోపిందని ఈ భారాలను ప్రజలందరూ ఐక్యంగా తిప్పి కొట్టాలని కోరారు. వాణిజ్య గ్యాస్ ధరను భారీగా పెంచి చిన్న వ్యాపారుల జీవితాలను వీధుల్లోకి నెట్టిందని,ఇంతటితో ఈ భారల మోత ఆగిందనుకుంటే పొరపాటేనని లీటర్ పెట్రోల్, డిజిల్పై రూ.30 వరకూ పెంచాలని కేంద్ర ప్రభుత్వం ప్రయత్నిస్తున్నట్లు వార్తలు వస్తున్నాయని,మోడీ ప్రభుత్వం తన 12 సంవత్సరాల పాలనా వైఫల్యాన్ని కప్పిపుచ్చుకోవడానికి ఇరాన్పై అమెరికా, ఇజ్రాయిల్ చేస్తున్న దురాక్రమణ యుద్ధాన్ని సాకుగా చూపి ప్రజలపై కోలుకోలేని విధంగా భారాలను మోపుతోందని, అమెరికా చెప్పు చేతుల్లో మనదేశ సార్వభౌమత్వాన్ని మోడీ ప్రభుత్వం తాకట్టు తాకట్టు పెట్టిందని, మోడీ ప్రభుత్వానికి దేశ ప్రజల ప్రయోజనాల కంటే కార్పొరేట్ల ముఖ్యంగా ఆదానే అంబానీ లాంటి వారికి లాభాలను చేకూర్చేందుకు దేశ ప్రజలపై ఈ విధమైన భారాలను మోపటాన్ని సిపిఎం పార్టీ తీవ్రంగా వ్యతిరేకిస్తోందని మండిపడ్డారు. పెట్రోల్ డీజిల్ గ్యాస్ ధరలు పెరగడం వల్ల వ్యవసాయ, పాడిపరిశ్రమ, చేతి వృత్తులు ముఖ్యంగా రవాణా రంగం తీవ్రంగా దివాలా తీస్తే పరిస్థితులు ఏర్పడుతున్నాయని ఆగ్రహం వ్యక్తం చేశారు. మోడీ ప్రభుత్వం రాష్ట్ర ప్రజలపై ఇంత భారీ ఎత్తున భార్యలను మోపుతున్న ఎన్డీఏలో భాగస్వామిగా ఉన్నటువంటి చంద్రబాబు ప్రభుత్వం మాత్రం కనీసం నోరెత్తి మాట్లాడుకపోవడం అంటే మోడీ ప్రభుత్వం వేసే భారాలను చంద్రబాబు ప్రభుత్వం కూడా స్వాగతిస్తున్నట్లు ప్రజలు గమనించాలని తెలిపారు. అందుకనే ఈ మోసగారి ప్రభుత్వాలైన బిజెపి కేంద్ర ప్రభుత్వం మరియు రాష్ట్ర కూటమి ప్రభుత్వం పెంచిన పెట్రోల్, డిజిల్ ధరలను ఉపసంహరించుకోవాలని జూన్ 9న రాష్ట్రవ్యాపితంగా వామపక్ష పార్టీలు రాస్తారోకో కార్యక్రమాలకు పిలుపునిచ్చాయని ఈ కార్యక్రమంలో కేంద్ర రాష్ట్ర ప్రభుత్వ విధానాలను వ్యతిరేకించే ప్రతి ఒక్కరూ రాజకీయాలకు అతీతంగా పాల్గొని ఈ రాస్తారోకో కార్యక్రమాన్ని జయప్రదం చేయాలని ప్రజలకు పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో సీనియర్ నాయకులు నాగరాజు మరియు నాయకులు మధు తిమ్మరాజు అంజి రమేష్ శంకర్ అశోక్ మరియు పార్టీ నాయకులు పాల్గొన్నారు.

# 63 ఏళ్ల చెత్తకు శాశ్వత పరిష్కారం..

## రాయదుర్గంలో రూ.13 కోట్లతో పారిశుద్ధ్య విప్లవం

**డంపింగ్ యార్డు అభివృద్ధి పనులను పరిశీలించిన ఎమ్మెల్యే కాలవ శ్రీనివాసులు**



**రాయదుర్గం:** రాయదుర్గం పట్టణ పారిశుద్ధ్యాన్ని మరింత మెరుగుపరిచేందుకు రాష్ట్ర ప్రభుత్వం చేపడుతున్న కార్యక్రమాలు అభినందనీయమని ఎమ్మెల్యే కాలవ శ్రీనివాసులు పేర్కొన్నారు. రాయదుర్గం డంపింగ్ యార్డులో జరుగుతున్న చెత్త శుద్ధి, వ్యర్థాల నిర్వహణ పనులను శనివారం ఆయన పరిశీలించారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ... పట్టణంలో దశాబ్దాలుగా పేరుకుపోయిన చెత్తకు శాశ్వత పరిష్కారం చూపే దిశగా ప్రభుత్వం కీలక చర్యలు తీసుకుంటోందన్నారు. రాయదుర్గం డంపింగ్ యార్డులో సుమారు లక్ష మెట్రిక్ టన్నుల చెత్త పేరుకుపోయిందని, దానిని శాస్త్రీయ పద్ధతుల్లో శుద్ధి చేసి ఎరువుగా మార్చే ప్రక్రియ కొనసాగుతోందని తెలిపారు. ఇప్పటివరకు దాదాపు 40 వేల మెట్రిక్ టన్నుల చెత్తను ఎరువుగా మార్చగా, మరో 60 వేల



మెట్రిక్ టన్నుల చెత్తను శుద్ధి చేయాల్సి ఉందన్నారు. ఈ ప్రక్రియ సెప్టెంబర్ నాటికి పూర్తవుతుందని అధికారులు తెలియజేశారని చెప్పారు. 1963లో రాయదుర్గం మున్సిపాలిటీ ఏర్పడినప్పటి నుంచి సుమారు 63 సంవత్సరాలుగా పేరుకుపోయిన చెత్తను ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు నాయకత్వంలోని కూటమి ప్రభుత్వం తొలిసారిగా పూర్తిస్థాయిలో శుభ్రపరుస్తుండటం సంతోషకరమన్నారు. ఈ చెత్త శుద్ధి కార్యక్రమం కోసం సుమారు రూ.8 కోట్లు ఖర్చు చేస్తున్నామని తెలిపారు. అదేవిధంగా పట్టణంలోని వ్యక్తిగత మరుగుదొడ్ల నుంచి సేకరించే మలినాలను శాస్త్రీయ పద్ధతిలో శుద్ధి చేసే ప్రత్యేక యూనిట్‌ను రూ.2కోట్లతో ఏర్పాటు చేసినట్లు చెప్పారు. అలాగే తడి చెత్త, పొడి చెత్తను వేరు చేసి ప్రాసెసింగ్ చేసే ఆధునిక వ్యర్థాల నిర్వహణ యూనిట్‌ను మరో రూ.3 కోట్ల వ్యయంతో ఏర్పాటు చేశామని వివరించారు. పట్టణ పారిశుద్ధ్యాన్ని మెరుగుపరిచేందుకు సుమారు రూ.13 కోట్ల వ్యయంతో ఈ సదుపాయాలు ఏర్పాటు చేయడం జరిగిందన్నారు. భవిష్యత్తులో పట్టణం నుంచి వచ్చే చెత్తతో పాటు వ్యక్తిగత మరుగుదొడ్ల మలినాలను కూడా ఇక్కడే శుద్ధి చేయడం ద్వారా రాయదుర్గాన్ని పరిశుభ్రమైన పట్టణంగా తీర్చిదిద్దుతామని ఎమ్మెల్యే స్పష్టం చేశారు. ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడుకు పరిశుభ్రత, ప్రజారోగ్యంపై ఉన్న నిబద్ధతకు ఇవే నిదర్శనమన్నారు. మున్సిపల్ శాఖ మంత్రి పొంగూరు నారాయణ ప్రతిరోజూ మున్సిపల్ కమిషనర్లతో సమీక్షలు నిర్వహిస్తూ చెత్త శుద్ధి కార్యక్రమాలను వేగవంతం చేస్తున్నారని తెలిపారు. ప్రజల ఆరోగ్యం, పరిసరాల పరిశుభ్రత పట్ల ప్రభుత్వానికి ఉన్న చిత్తశుద్ధిని ఈ కార్యక్రమాలు ప్రతిబింబిస్తున్నాయన్నారు. రాయదుర్గం ప్రజల తరపున ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు, మున్సిపల్ శాఖ మంత్రి నారాయణ, స్వచ్ఛ ఆంధ్ర కార్పొరేషన్ ఛైర్మన్ పట్టాభిలకు ఎమ్మెల్యే కాలవ శ్రీనివాసులు హృదయపూర్వక కృతజ్ఞతలు తెలిపారు. ఈ కార్యక్రమంలో పట్టణ అధ్యక్షుడు బండి కృష్ణమూర్తి ,క్లస్టర్ ఇంఛార్జిలు, పోరాళ్ల పురుషోత్తం, ఇనాయత్, మాజీ చేనేత కార్పొరేషన్ డైరెక్టర్ టశీకశాల హనుమంతు,కొండాపురం శ్రీనివాసులు,కురుబ ఎల్లప్ప,పోరాళ్ల ధనర్జున,ఖలందర్,బట్టి తిప్పస్వామి, మెకానిక్ మల్లికార్జున తదితరులు పాల్గొన్నారు.

### పెనుగంచిప్రోలు మండల అడిషనల్ తహసీల్దారిగా

## బాధ్యతలు చేపట్టిన. ఎస్. వి. రవీంద్రనాథ్



**ఎన్టీఆర్ జిల్లా:** పెనుగంచిప్రోలు గ్రామంలోని ఈ రోజున పెనుగంచిప్రోలు మండలం అడిషనల్ తాసిల్దార్ గా బాధ్యతలు స్వీకరించిన ఎస్. వి. రవీంద్రనాథ్, తహశీల్దార్ (ఎఫ్ఎసి), వీరు నందిగామ ఆర్డీవో కార్యాలయము నందు లిడిప్యూటీ తాసిల్దారిగా బాధ్యతలు నిర్వర్తించారు. లివీరు ఇప్పుడు పెనుగంచిప్రోలు, ఇంచార్జ్ తాసిల్దార్ బాధ్యతలు స్వీకరించారు ఈరోజు విధుల్లో చేరారు. ఈ ఈ కార్యక్రమంలో రెవెన్యూ ఇన్స్పెక్టర్ .వీఆర్వోలు వీఆర్ఏలు. తాసిల్దార్ కార్యాలయం సిబ్బంది సాధనంగా ఆహ్వానించు స్వాగతం పలికినారు.

# శతక పద్యరత్న సత్యం మాస్టారు

## రవీంద్రభారతిలో మరో సత్కారానికి ఆహ్వానం




**ఎన్టీఆర్ జిల్లా:** పెనుగంచిప్రోలు గ్రామంలోని ఈ రోజున గ్రామంలో పెనుగంచిప్రోలుకు చెందిన ఉపాధ్యాయ రచయిత ముక్కా సత్య నారాయణను మరో బిరుదు పురస్కారం వరించింది. స్థానిక స్వామి పుల్లయ్య మెమోరియల్ బాలికల ఉన్నత పాఠశాలలో ఉపాధ్యాయుడిగా పనిచేస్తున్న సత్యనారాయణ కుసుమ ధర్మన్న కళా పీఠం సమూహములో నూట ఎనిమిది పద్యాలను రాసిన సందర్భంగా శతక పద్యరత్న బిరుదు ప్రధానం చేయడం జరిగింది. వివిధ అంశాలపై గత రెండు నెలలుగా ఈ రచనలు చేసినట్లు సత్య నారాయణ తెలిపారు. ఈ సందర్భంగా ఆయనను నిర్వాహకులు కుసుమ రాధ, ముని మడుగు శాంతలక్ష్మి, రచయితలు, ఉపాధ్యాయులు అభినందించారు. రవీంద్ర భారతిలో మహతి కవి విభూషణ బిరుదు పురస్కారంతో చేసే సన్మానం అందుకొన వలసిందిగా సంస్థ అధ్యక్షులు అడిగొప్పుల సదయ్య సత్యనారాయణకు ఆహ్వానం పంపినారు.

### శ్రీ తిరుపతమ్మ అమ్మవారిని దర్శించుకున్న

## నూతన తాసిల్దార్... ఎస్.వి. రవీంద్రనాథ్



**ఎన్టీఆర్ జిల్లా:** పెనుగంచిప్రోలు గ్రామంలోని ఈరోజున పెనుగంచిప్రోలు మండల తహసీల్దార్ (ఎఫ్ఎసి) ఎస్ వి. రవీంద్రనాథ్ నిన్న రాత్రి పదవీ బాధ్యతలు చేపట్టారు, అనంతరం ఈ రోజున పెనుగంచిప్రోలు గ్రామంలోని శ్రీ గోపయ్య సమేత తిరుపతమ్మ అమ్మవారు దర్శించుకున్నారు. అనంతరం ఆలయ అధికారులు ఈ సందర్భంగా ఈరోజు ఉదయం శ్రీ గోపయ్య సమేత శ్రీ తిరుపతమ్మ అమ్మవారిని దర్శించుకొని ప్రత్యేక పూజలు నిర్వహించారు, వీరికి ఆలయ అధికారులు వేద పండితుల ఆశీర్వచనం, స్వామి వారి శేష వస్త్రం, తీర్థ ప్రసాదాలు అందజేశారు. ఈ కార్యక్రమంలో రెవెన్యూ ఇన్స్పెక్టర్.వీఆర్వో లహోరి చైతన్య.శ్రీనివాసరావు. ప్రభాకర్. జాజాల వెంకటేశ్వర్లు మరియు తాసిల్దార్ సిబ్బందులు మరియు దేవస్థానం సిబ్బందిలో తదితరులు పాల్గొన్నారు.

### కేంద్ర పౌర శాఖ విమాన శాఖ మంత్రివర్యులు కింది వరకు రామ్మోహన్ నాయుడుని మర్యాదపూర్వకంగా కలిసిన సొసైటీ అధ్యక్షులు ఉమ్మినేని పుల్లారావు



**ఎన్టీఆర్ జిల్లా:** పెనుగంచిప్రోలు మండలం ముళ్లపాడు గ్రామ పిఎసిఎస్(సొసైటీ అధ్యక్షులు) తెలుగుదేశం పార్టీ సీనియర్ నాయకులు ఉమ్మనేని పుల్లారావు ఈరోజున కేంద్ర పౌరశాఖ మన శాఖ మంత్రివర్యులు కింజవరపు రామ్మోహన్ నాయుడుని మర్యాద పూర్వకంగా కలిసి వారికి అభినందనలు తెలియజేసి నా ముల్లపాడు పీఎస్సీఎస్ అధ్యక్షులు ఉమ్మినేని పుల్లారావు ఈ కార్యక్రమంలో తెలుగుదేశం పార్టీ నాయకులు ముళ్ళపాడు గ్రామ ప్రజలు కార్యకర్తలు పాల్గొన్నారు.

# ఎల్ నినో దృష్ట్యా ముందు జగ్రత్త చర్యలు



**ఆలూరు:** ఆస్పరి మండలం హాలిగేర గ్రామంలో మరియు బినిగెరి గ్రామాలలో రచ్చబండ దగ్గర గ్రామంలోని రైతులకు ఈ సంవత్సరం ఎల్ నినో ప్రభావం ఎక్కువగా ఉంటుందని శాస్త్ర వేత్తలు చెబుతున్నారని దాని ప్రభావం వలన వర్షాలు సకాలంలో కురవవని అలాగే కురుస్తే ఒకేసారి ఎక్కువ వర్షపాతం నమోదు అవుతుందని దీని వలన రైతులు నష్టపోయే అవకాశం ఉందని తెలిపారని అయితే ప్రకృతి వ్యవసాయ పద్ధతులు ఉపయోగించడం వలన నష్టాన్ని కొంతవరకు అపవచ్చునని తెలియజేస్తూ రైతులు నేలను 365 రోజులు నేలను కప్పిఉంచేలా పంటలు వేసుకోవాలని తద్వారా నేల సూర్యరశ్మి కి గురి అవ్వకుండా తేమను అలాగే పట్టివుంచుతుందని అలాగే మంచి సూక్ష్మజీవుల అభివృద్ధి జరుగుతుందని అలాగే నేల గుల్లబారి వర్షాలు కురిసినపుడు ఎక్కువ నీటిని ఇంకింపజేస్తుందని తెలియజేసారు ఇలా అవ్వాలంటే పీఎండీస్ విధానం ప్రధానమైనది అని అలాగే రైతులు ఇపుడు ప్రధాన పంటకు వెళ్తున్నారని విత్తనాలను నేరుగా వేస్తున్నారని అయితే అలా వేయడం వలన కొంత వర్షం పడితే కొన్ని విత్తనాలు మొలకెత్తి కొన్ని విత్తనాలు పాడైపోతాయని అలాగే వర్షం కొద్దీ రోజులు రాకపోతే వెంటనే మళ్ళీ మొక్కలు దెబ్బతినే అవకాశం ఉందని అలా కాకుండా ప్రకృతి వ్యవసాయ పద్దతిలో విత్తనం నేరుగా విత్తుకోకుండా విత్తన గుళికలుగా చేసుకొని విత్తుకోవడం వలన చాలా ఉపయోగాలు ఉన్నాయని విత్తన గుళికలుగా చేసిన విత్తనాలను విత్తుకుంటే విత్తనం మొలకెత్తడానికి అవసరమైన తేమ తగిలినపుడు అన్ని విత్తనాలు మొలకెత్తుతాయని అలాగే దానికి ఉపయోగించిన ఘనజీవమృతం వలన మొక్కకు కొద్దిగా వర్షం కురవడం అలస్యమైనప్పటికి ఆరోగ్యంగా ఉంటుందని కావున విత్తనాన్ని విత్తన గుళికలుగా చేసుకొని ఉపయోగించాలని చెప్పారు అలాగే రైతులు తమ పొలంలో ఒకే పంటను కాకుండా పలురకాల పంటలు బెట్టకు తట్టుకునే పంటలు వేసుకోవాలని అలా వేయడం వలన ఎల్ నినో పరిస్థితుల్లో రైతు నష్టపోకుండా ఒక పంట నుండి కాకపోయినా మరొక పంట నుండి ఆదాయం వస్తుందని అలాగే తమ పంటలను రసాయన మందులను ఉపయో గించ కుండా ప్రకృతి వ్యవసాయ పద్ధతులను ఉపయోగించి మంచి దిగుబడులను సాధించా లని ప్రకృతి వ్యవసాయ సిబ్బంది రైతులకు తెలియజేసారు కార్యక్రమంలో రైతులు ఎఫ్ఎంటి వీరేష్ నాగార్జున రైతు శాస్త్రవేత్తపులిశేకర్ ఐసిఆర్పిలు నరసింహులు, ప్రసాద్, లక్ష్మీకాంత, రంగముని, భులక్ష్మి, మల్లికార్జున, నరసింహులు, అనిమేష్, సునీత,నవీన్ లీడ్ ఫార్మర్సుధాకర్ పాల్గొన్నారు.

## 'ఆ'పాత' ఊరి ఊసులు

నులక మంచంలో సేద తీరడం
కోడి కూతలతో నిద్ర లేవడం
చేద బాయిలోంచి నీళ్లు తోడడం
పిడక బొగ్గుతో పండ్లు తోమడం !

చిందు నాటకాల చమత్కారాలు
చిర్రగోనే ఆటల చిలిపి చేష్టలు
పానాదుల వెంట పండ్ల వేటలు
పూల బతుకమ్మ సింగిడి రంగులు !

వరి గొలుసులకు వేలాడే పిచ్చుకలు
చిలక కొట్టిన జామ పండ్ల రుచులు
మంచె ఎక్కి పక్షుల్ని తరుమడాలు
చెరువుల్లో వచ్చీరాని ఈతల వెతలు !

కాల్చిన తాటి పండ్ల మధుర రసాలు
తాటి ముంజలకు గౌడన్న ప్రసన్నాలు
తాటి గేగుల్లోని బహు తియ్యటి గుజ్జులు
ముళ్లు గుచ్చినా పరికి పండ్ల వేటలు !

ఊరంతా వావివరుసల అల్లికలు
సుఖ దుఃఖాల్లో వాడంతా కోస్తాలు
వాగుల్లో చెలిమె నీళ్ళ స్వచ్ఛ తేటలు
అలుగు దునికిన చెరువుల్లో చేపలు !

బడిలో చెప్రాసీని చూస్తేనే భయాలు
తప్పు చేస్తే పంతులు బెత్తం వాతలు
గోడ కుర్చీలతో గగ్గోలు పెట్టిన రోజులు
తలరాతను మార్చిన బెత్తంతో దెబ్బలు !

పాజీల్లో ఎరవేసి పట్టిన కంజు పిట్టలు
గాలాల ఎరలు వేసి పట్టిన చేపలు
ఇంటి చుట్టు కోళ్ల ఫ్యాషన్ పరెడ్లు
బర్రెపాల నురగలతో నిద్రలేచే ఊళ్లు !

కట్టెల పొయ్యి గంజి కూడా తీయ్యన
పందిరి కింద గోలీల ఆటలు జోరున
పెరట్లో తిన్న టమాటా పండ్లు కమ్మన
కష్టసుఖాల కలబోత ఊరంతా చక్కన !

మధుపాళీ 9949700037

## బిమారెళ్ళ సూరమ్మకి

### నివాళులర్పించిన తన్నీరు నాగేశ్వరరావు



**ఎన్టీఆర్ జిల్లా:** వత్సవాయి మండలం చిట్యాల గ్రామం, సీనియర్ నాయకులు మారెళ్ళ పుల్లారెడ్డి మాతృమూర్తి సూరమ్మ హఠాత్తు మరణాన్ని చింతిస్తూ ఈరోజు వారి నివాసానికి



వెళ్లి భౌతిక కాయాన్ని సందర్శించి పూలమాలలు వేసి నివాళులర్పించిన జగ్గయ్యపేట నియోజకవర్గ వైఎస్ఆర్ సీపీ ఇన్–ఛార్జ్ తన్నీరు నాగేశ్వర్రావు ఘన నివాళులర్పించారు. ఈ కార్యక్రమంలో వైఎస్ఆర్ సీపీ నాయకులు.

# యాచకుల పట్ల

## సేవాగుణం కలిగి ఉండాలి



- 70 మంది యాచకులకు భోజనం పంపిణీ

**లిఖిత స్వచ్ఛంద సేవా సంస్థ చైర్మన్ రాటాల రామయ్య**

**సిద్ధవటం:** దొడ్డి పెంచలయ్య అలియాస్ చిన్న కుమార్తె దొడ్డి లక్ష్మి అలేఖ్య పుట్టినరోజు సందర్భంగా లిఖిత స్వచ్ఛంద సేవా సంస్థ ఆధ్వర్యంలో శనివారం ఒంటిమిట్ట,మాధవరం-1గ్రామాలలోని 70మంది యాచకులకు భోజన పంపిణీ కార్యక్రమం నిర్వహించారు.ఈ సందర్భంగా సంస్థ చైర్మన్ రాటాల రామయ్య మాట్లాడుతూ సమాజంలో నిరుపేదలు, యాచకుల పట్ల ప్రతి ఒక్కరూ సేవా భావంతో ముందుకు రావాలని అన్నారు.పుట్టినరోజులు వంటి ప్రత్యేక సందర్భాలను సేవా కార్యక్ర మాలకు వేదికగా మార్చడం అభినందనీయమని పేర్కొన్నారు.ఈ కార్యక్రమంలో భాగంగా యాచకులకు మధ్యాహ్నభోజనం పంపిణీ చేసి వారి ఆకలి తీర్చారు.దొడ్డిలక్ష్మి, అలేఖ్య జన్మదినాన్ని పురస్కరించుకుని నిర్వహించిన ఈ సేవా కార్యక్రమం పలువురి ప్రశంసలు అందు కుంది.సమాజంలో ఉన్న అశక్తులు,పేదలకు చేయూత అందించడం ద్వారా మానవత్వం చాటుకోవచ్చని నిర్వాహకులు తెలిపారు.ఈ కార్యక్రమంలో లిఖిత స్వచ్ఛంద సేవా సంస్థ సభ్యులు, సేవాభావం కలిగిన దాతలు పాల్గొని యాచకులకు భోజనం అందజేశారు.కార్యక్రమం అనంతరం దొడ్డి లక్ష్మి అలేఖ్యకు జన్మదిన శుభాకాంక్షలు తెలియజేశారు. ఈ కార్యక్రమంలో లిఖిత సేవా సంస్థ సభ్యులు పాల్గొన్నారు.

## ఏలూరు బాలల గ్రంథాలయం నందు వేసవి విజ్ఞాన శిబిరములు ముగింపు కార్యక్రమం



**ఏలూరు:** ఈ సందర్భంగా మానవతా స్వచ్ఛంద సేవ సంస్థ సభ్యురాలు వై నిర్మల విద్యార్థులకు నోట్ బుక్స్ మరియు పెన్నులు అందించారు. ఈ కార్యక్రమంలో భాగంగా వేసవి శిక్షణ శిబిరాల్లో వివిధ తరగతుల నిర్వహించిన రిసోర్స్ పర్సన్లను కేఎన్ఎన్ నైమిశా జీకే క్లాసులు,ఎం.లక్ష్మి మెడిటేషన్మరియు భగవద్గీత శ్లోకాలు, పిఎల్ నాగేశ్వరరావు పేపర్ క్రాఫ్ట్, ఎల్ మృణాళిని పర్సనాలిటీ డెవలప్మెంట్ వారిని అభివృద్ధి కమిటీ వారు సత్కరించారు. ఈ వేసవి శిక్షణ శిబిరం అనం తరం కూడా విద్యార్థులు గ్రంథాలయాలను వినియోగించు కోవాలని, ప్రతిరోజు విద్యార్థులకు గ్రంథాలయాలను అలవాటు చేయడమే ఈ వేసవి శిక్షణ శిబిరాల ముఖ్య ఉద్దేశం అని తెలిపారు. ఈ వేసవి శిక్షణ శిబిరాల్లో పాల్గొన్న విద్యార్థులకు సర్టిఫికెట్లు మరియు మెమెంటోలు అందజేసిన గౌరవ గ్రంథాలయ సంస్థ చైర్మన్ జుత్తిగ నాగరాజుకి బాలల గ్రంథాలయ అభివృద్ధి కమిటీవారు ప్రత్యేకధన్యవాదాలు తెలియజేశారు. ఈ కార్యక్రమంలో అభివృద్ధి కమిటీ అధ్యక్షులు కారంశెట్టి రమేష్ బాబు, గోగు నరసింహారావు వ.కొండలరావు, లంకలాపల్లి చాముండేశ్వర రావు విద్యార్థులు, పాఠకులు పాల్గొన్నారు.

### జగ్గయ్యపేట ఎమ్మెల్యే శ్రీరాం రాజగోపాల్ (తాతయ్య)ని మర్యాదపూర్వకంగా కలిసిన

## నూతన తహసీల్దార్ ఎస్. శిరీష



**ఎన్టీఆర్ జిల్లా:** జగయ్యపేట్ట పట్టణంలోని ఈరోజున జగ్గయ్యపేట తహసీల్దారుగా నూతనంగా బాధ్యతలు చేపట్టిన ఎస్. శిరీష శనివారం జగ్గయ్యపేట పట్టణంలోని ఎమ్మెల్యే ఢ తెలుగుదేశం పార్టీ పొలిట్ బ్యూరో సభ్యులు శ్రీరాం రాజగోపాల్ (తాతయ్య) ని వారి నివాసంలో మర్యాదపూర్వకంగా కలిశారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే నూతన తహసీల్దార్కు శుభాకాంక్షలు తెలియజేస్తూ, జగ్గయ్యపేట నియోజకవర్గ అభివృద్ధి, ప్రజలకు మెరుగైన సేవల అందజేత, రెవెన్యూ శాఖకు సంబంధించిన సమస్యల పరిష్కారంలో సమన్వయంతో పనిచేయాలని సూచించారు. నియోజకవర్గ ప్రజలకు పారదర్శకమైన, వేగవంతమైన పరిపాలన అందించేందుకు కృషి చేయాలని ఎమ్మెల్యే ఆకాంక్షించారు. తహసీల్దార్ ఎస్. శిరీష కూడా ప్రజా సమస్యల పరిష్కారానికి ప్రాధాన్యతనిస్తూ విధులను సమర్థవంతంగా నిర్వహిస్తానని తెలిపారు.

### మండలంలోని పాఠశాలలకు పాఠ్యపుస్తకాల తరలింపు: ఎంఈఓ రెడ్డన్నశెట్టి



**అన్నమయ్య జిల్లా:** పుంగనూరులో ప్రభుత్వ పాఠశాలలకు పాఠ్యపుస్తకాలు, నోట్బుక్స్ పంపిణీ కార్యక్రమాన్ని శనివారం ఎంఈవో రెడ్డెన్నశెట్టి ప్రారంభించారు. పట్టణంలోని కొత్తయిండ్లు పాఠశాల కేంద్రంగా మండలం, మున్సిపాలిటీ పరిధిలోని 136 ప్రభుత్వ పాఠశాలలకు 1, 5, 10 తరగతుల విద్యార్థుల కోసం టెక్స్టబుక్స్,నోట్బుక్స్ పంపిణీ చేస్తున్నట్లు తెలిపారు. 6,9తరగతులకు అవసరమైన పుస్తకాలలో ప్రస్తుతం 50శాతం మాత్రమే అందాయని, మిగిలిన పుస్తకాలను కూడా పాఠశాలలు ప్రారంభమయ్యేలోపు సరఫరా చేసి విద్యార్థులకు అందజేస్తామని పేర్కొన్నారు. విద్యా సంవత్సరం ప్రారంభానికి ముందే అన్ని ఏర్పాట్లు పూర్తి చేస్తున్నట్లు ఆయన తెలిపారు.

## కుప్పం బాదూరు జిల్లా వర్షిత్ ప్రభుత్వ పాఠశాలలో ఎర్లీ చైల్డ్ హుడ్ డెవలప్మెంట్




**రామచంద్రాపురం:** ఐసిడిఎస్ చంద్రగిరి ప్రాజెక్టు పరిధిలో ఏఐ ఎనేబుల్ మరియు ఈసిడి ఎర్లీ చైల్డ్ హుడ్ డెవలప్మెంట్ పై అంగన్వాడి కార్యకర్తలకు మండలంలోని కుప్పం భాదూర్ జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో అంగన్వాడి కార్యకర్తలకు శిక్షణా తరగతులు నిర్వ హించారు. ఈ శిక్షణతరగతులు సిడిపిఓ పి ఆర్ ప్రతీప,ఎసిడిపిఓ జ్యోతి ఆధ్వర్యంలో, కమ్మపల్లి ప్రాథమిక ఆస్పత్రి మెడికల్ ఆఫీసర్ సయ్యద్ జవీద్ పాల్గొని పిల్లలలో దీర్ఘకాలిక లోపాలను ఎలా గుర్తించాలి. వాటిని తగ్గించడానికి తగిన చర్యలు ఎలా తీసుకోవాలి? ఎర్లీ ఇంటర్వెన్షన్ ఎలా ఏ దశలో ప్రారంభించాలి అనే వాటిపై అంశాలపై అంగన్వాడీ కార్యకర్తలకు పిపిటి రూపంలో వర్చువల్ ట్రైనింగ్ నిర్వహించడం జరిగింది ఈ శిక్షణతరగతులలో నవ చేతన యాప్ ఎలా పనిచేస్తుంది ఎలా మన అంగ న్వాడీ పిల్లల్లో లోపాలను గుర్తించాలి, డేటాని ఎలా పొందుపరచాలి సింక్ చేయాలి, అనేవి రిసోర్స్ పర్సన్స్ అయినా సూపర్వైజర్లు డిపా ర్ట్మెంటిక్ సంబంధించిన ఇన్స్ట్రక్షన్స్ ఇచ్చి కార్య కర్తలకు ట్రైనింగ్ నిర్వహించడం జరిగిందని తెలియజేశారు. 0నుండి 6సంవత్సరాల వయస్సు గల పిల్లలలో శారీరక మరియు మానసిక అభివృద్ధిని అత్యంత కచ్చితంగా అంచనా వేయడానికి ఈ నూతన AI-సాంకేతికత ఎంతగానో ఉపయోగపడుతుంది. పిల్లల ఎదుగుదలలో ఏవైనా లోపాలు ఉంటే వాటిని ప్రాథమిక దశలోనే గుర్తించి, సత్వరమే తగిన చర్యలు తీసుకోవడానికి క్షేత్రస్థాయి అంగన్వాడి కార్యకర్తలను సన్నద్ధం చేయడమే ఈ కార్యక్రమ ముఖ్య ఉద్దేశమన్నారు. ఈ కార్యక్రమంలో మెడికల్ ఆఫీసర్ సయ్యద్ జవీద్, ఐసిడిఎస్ సూపర్వైజర్ మనీలా, రేవతి, సుబ్రహ్మణ్యం పాఠశాల ఉపాధ్యాయులు, అంగ న్వాడి కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

## అనారోగ్యంతో అంగన్వాడీ కార్యకర్త మృతి



**ఎన్టీఆర్ జిల్లా:** పెనుగంచిప్రోలు... మండలం పరిధిలోని లింగగూడెం గ్రామంలో అంగన్వాడీ కార్యకర్తగా విధులు నిర్వర్తిస్తున్న ఉప్పులూరి అనురాధ 50సంవత్సరాలు తీవ్రఅనారోగ్యం తోఈరోజు మృతిచెందారు, కొంతకాలంగా తీవ్ర అనారోగ్యంతో బాధ పడుతున్న ఆమె, పరిస్థితి విష మించడంతో విజయవాడ ప్రభుత్వ ఆసు పత్రికి తరలించారు,పరిస్థితి విషమించడంతో ఈరోజు మరణించారు, ఆమె మరణవార్త తెలుసుకుని తోటి అంగన్వాడీ కార్యకర్తలు, సహాయకులు తీవ్ర దిగ్భ్రాంతి వ్యక్తం చేశారు.

## తండ్రి కొడుకుల మృతిపై విచారణ జరిపించాలి



**రాయదుర్గం:** అనంతపురం జిల్లా, రాయదుర్గం నియోజక వర్గము, గుమ్మగట్ట మండలం పరిధిలోని సిరిగెదొడ్డి పంచాయతీ కరిసూరయ్య దొడ్డిలో విద్యుదాఘాతంతో రాయదుర్గం మండలం బొమ్మక్కపల్లి గ్రామానికి చెందిన బోర్ మెకానిక్ ఆనంద్ అతని కొడుకు తేజ 05.06.2024 న మృతి చెందినారని ఈ ప్రమాద ఘటన స్థలాన్ని నేను స్వయంగా పరిశీలించినాను నా దృష్టికి వచ్చిన విషయము ఇలా ఉన్నాయి. ప్రమాదానికి =బౌ, పంచాయతీ అధికారుల నిర్లక్ష్యము వల్ల జరిగిందని తెలుస్తుంది వారి పర్యవేక్షణలో ఈ పని జరుగలేదు కావున వారిపై శాఖ పరమైన చర్యలు తీసుకోవాలి ఆర్థికముగా బలహీన వర్గాలకు చెందినవారైతే వారికి ప్రభుత్వ పరంగా లభించే నష్ట పరిహారముతో పాటు ఉద్యోగము లేదా గృహ వసతి కల్పించేలా చర్యలు చేపట్టాలి, ఇలాంటి ప్రమాదాలు మళ్ళీ పునరావృతం కాకుండా ఉండేదుకు జిల్లా వ్యాప్తంగా ప్రమాదకరంగా ఉన్న ఇంటి విద్యుత్ లైన్లను సరిచేయాలి అవసరమైతే భద్రత చర్యలు తీసుకోవాలి అధికారుల భాధ్యత రహిత్యం వల్ల రెండు నిండు ప్రాణాలు బలికొందని ఒకే కుటుంబములో ఇద్దరు వ్యక్తులు మృతి చెందడంతో ఆ కుటుంబము వీధిన పడిందని ఆ కుటుంబాన్ని అన్నీ రకాలుగా ప్రభుత్వము ఆదుకోవాలని విజ్ఞప్తి. కావున పూర్తి విచారణ జరిపి సంబందించిన వారిపై శాఖ పరమైన చర్యలు తీసుకోవాలని విజ్ఞప్తి.

## అంబేడ్కర్ ఆశయాలతో అందరూ పని చేయాలి



ఆర్.పి.ఐ జాతీయ నేత డా.ఎం వెంకటస్వామి

**సిద్ధవటం:** రాజ్యాంగ నిర్మా త,భరత మాత ముద్దు బిడ్డ డాక్టర్ బాబాసాహెబ్ అంబేద్కర్ ఆశయాలతో ప్రతి ఒక్కరూ పని చేయాలని రిపబ్లికన్ పార్టీ ఆఫ్ ఇండియా(అత్వాలే)జాతీయ వర్కింగ్ కమిటీ ప్రెసిడెంట్ డా.ఎం. వెంకట స్వామి పిలుపు నిచ్చారు. శనివారం బెంగళూరు నాగసేన ప్రాంతంలో ఆ పార్టీ దక్షిణ రాష్ట్రాల అధ్యక్షుడు ఎన్. డి.అజయ్ ప్రసన్న ఆధ్వర్యంలో కార్యాలయంలో ఏర్పాటు చేసిన ముఖ్య కార్య కర్తల సమావేశానికి ఆయన ముఖ్య అతిథిగా హాజరై మాట్లాడారు. స్వాతంత్ర్యం వచ్చి 76 సంవత్సరాలు కావస్తున్న పుటికీ దళితులు, గిరిజన, బడుగు బలహీన వర్గాల సంక్షేమం ఎక్కడ వేసిన గొంగళి అక్కడే అన్న చందంగా ఉందని చెప్పారు,కావున ప్రతి కార్యకర్త అంబేద్కర్ ఆలోచనా విధానాన్ని పేద ప్రజల వద్దకు తీసుకెళ్లాలని సూచించారు. ఇందులో భాగంగా ఆ పార్టీ మీడియా చైర్మన్గా జ్యోతి జార్జ్, లీగల్ సెల్ రాష్ట్ర ప్రధాన కార్యదర్శిగా నాగదాసరి విజయ్భాస్కర్,రాయలసీమ వర్కింగ్ కమిటీ ప్రెసిడెంట్గా దర్శి లక్ష్మీ చెన్న కేశవ రావులను ఎన్నుకోగా వెంకటస్వామి తన చేతుల మీదుగా నియామక పత్రాలను అందజేశారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ తమకు అన్ని రకాలుగా సహకరించిన ఆర్.పి.ఐ అధినాయకులైన డా.ఎంవెంకట స్వామికి అజయ్ ప్రసన్నకు ధన్యవాదాలు తెలిపారు.

## పెంచిన పెట్రోల్ డీజిల్ గ్యాస్ ధరలను తగ్గించాలి




సిపిఐ ఏలూరు జిల్లా సమితి సహాయ కార్యదర్శి బండి వెంకటేశ్వరరావు

**ఏలూరు జిల్లా:** భారత కమ్యూనిస్టు పార్టీ (సిపిఐ)ఏలూరు ఏరియా సమితి ఆధ్వర్యంలో పెంచిన పెట్రోల్ డీజిల్ గ్యాస్ ధరలను తగ్గించాలని ఆర్.ఆర్.పేట పార్కు నుండి పత్తే బాద రైతు బజారు వరకు ర్యాలీ నిర్వహించి కరపత్రాలను పంపిణీ చేశారు. కార్యక్రమంలో పాల్గొన్న సిపిఐ ఏలూరు జిల్లా సమితి సహాయ కార్యదర్శి బండి వెంకటేశ్వరరావు మాట్లాడుతూ ఐదు రాష్ట్రాల ఎన్నికల అనంతరం దేశ వ్యాప్తంగా పెట్రోల్,డీజిల్ ధరలను పెంచిందని ఆరోపించారు. రాష్ట్రవ్యాప్తంగా వామపక్ష పార్టీలు ఈ పెంచిన ధరలకు వ్యతిరేకంగా ఈ నెల 8వ తారీఖు వరకు కరపత్రాలు పంపిణీ చేస్తూ ప్రచారం నిర్వహించి 9వ తేదీ ఏలూరు పాత బస్టాండ్ వద్ద రాస్తారోకో నిర్వహించాలని పిలుపునిచ్చిన నేపథ్యంలో ప్రజలందరూ పెరిగిన ధరలను తగ్గించేంతవరకు జరిగే ఉద్యమాలలో పాల్గొనాలని పిలుపునిచ్చారు. సిపిఐ ఏలూరు ఏరియా సమితి కార్యదర్శి ఉప్పులూరి హేమ శంకర్ మాట్లాడుతూ దేశం లో పెట్రోల్,డీజిల్,గ్యాస్ పశ్చిమాసియా దేశాలలో యుద్ధం ప్రారంభమైన వారం రోజులకే దేశంలో విపరీతమైన సంక్షోభం ఏర్పడిందని దాన్ని అరికట్టడంలో కేంద్ర ప్రభుత్వం కేంద్ర ప్రభుత్వం వైఫల్యం చెందిం దని విమర్శించారు. పెరిగిన పెట్రోల్ డీజిల్ గ్యాస్ ధరలు తగ్గించాలని భారత కమ్యూనిస్టు పార్టీల ఆధ్వర్యంలో జరుగుతున్న కార్యక్రమా లలో ప్రజలందరూ పాల్గొనాలని పిలుపుని చ్చారు. ఈ కార్యక్రమంలో సిపిఐ ఏలూరు ఏరియా సమితి సహాయ కార్యదర్శి కురెళ్ల వరప్రసాద్,కార్యవర్గ సభ్యురాలు మావూరి విజయ,గొర్లి స్వాతి, శాయన అభిలాష్ కుమార్, కౌన్సిల్ సభ్యులు కొండేటి రాంబాబు, జిల్లా కౌన్సిల్ సభ్యులు భజంత్రీ శ్రీనివాసరావు, ఉప్పు లూరి లక్ష్మి,పూజ్య లక్ష్మీ అరుణ,తాళ్లూరి సురేఖ, అక్కిరెడ్డి రత్నకుమార్ తదితరులు పాల్గొన్నారు.

## విశేష పూజలందుకున్న శ్రీ కళ్యాణ వెంకటేశ్వరస్వామి



**అన్నమయ్య జిల్లా:** పుంగనూరు పట్టణంలోని కోనేటి వద్ద గల శ్రీ కళ్యాణ వెంకటరమణ స్వామి ఆలయంలో శనివారం సందర్భంగా స్వామివారికి విశేష పూజలు జరిగాయి. సూర్యోదయం కాక ముందె ఆలయ అర్చకులు శ్రీనివాసులాచారి స్వామివారికి విశేష అభిషే కాలు నిర్వహించి అనంతరం శ్రీదేవి భూదేవి సమేత శ్రీ కళ్యాణ వెంకటరమణ స్వామిని పలు రకాల పుష్పాలతో పట్టు వస్త్రాలతో శోభాయ మానంగా అలంకరించారు. అనంతరం స్వామివారికి మహా మంగళహారతులు సమర్పించి ఉదయం నుండి స్వామివారిని దర్శించుకునేందుకు పెద్ద ఎత్తున భక్తులు ఆలయానికి తరలివచ్చి స్వామివారి దివ్య మంగళ స్వరూపాన్ని దర్శించుకుని విశేష పూజలు నిర్వహించారు. అనంతరం ఆలయా నికి విచ్చేసిన భక్తులకు ఆలయ అర్చకులు తీర్థప్రసాదాలు అందజేశారు.

### బాక్స్లో పెట్టినచినారికి అనారోగ్యంతో ఆర్థిక సహాయం నిమిత్తం

## ఎల్ఓసి లెటర్ క్రియేట్ చేయించిన ఎమ్మెల్యే రోషన్ కుమార్




**ఏలూరు జిల్లా:** చింతలపూడికామవరపుకోట మండలం రావికంపాడు గ్రామానికి చెందిన పదిలం నరేంద్ర -బేబీ స్వాతి దంపతుల 11 రోజుల వయస్సు గల చిన్నారికి తీవ్ర అనారోగ్యంగా(బాక్స్లో పెట్టాల్సి వచ్చింది) ఉండటంతో వైద్య చికిత్సకు భారీ ఖర్చులు అవసరమయ్యాయి. ఆర్థికంగా భరించలేని పరిస్థితిలో ఉన్న తల్లిదండ్రులు చింతలపూడి శాసనసభ్యులు శ్రీ సొంగా రోషన్ కుమార్ గారిని కలిసి తమ సమస్యను వివరించారు.వారి వినతిని ఆలకించిన శాసనసభ్యులు వెంటనే స్పందించి, చిన్నారి వైద్య చికిత్స నిమిత్తం రూ.7,04,800/- లక్షల విలువైన LOC (లెటర్ ఆఫ్ క్రెడిట్)ను మంజూరు చేసి తక్షణమే అందజేశారు.ఈ సందర్భంగా చిన్నారి ఆరోగ్యం త్వరగా కోలుకోవాలని ఆకాంక్షిస్తూ, ప్రజల కష్టసుఖాల్లో అండగా నిలవడం తన బాధ్యత అని శాసనసభ్యులు తెలిపారు. శాసనసభ్యుల సత్వర స్పందనకు చిన్నారి తల్లిదండ్రులు హృదయపూర్వక కృతజ్ఞతలు తెలిపారు. ఈ కార్యక్రమంలో కామవరపుకోట మండలం రావికంపాడు జనసేన పార్టీ ప్రెసిడెంట్ మల్లిశెట్టి చాణిక్య పాల్గొన్నారు.

## వడ్డీ చెల్లించలేదని 6పాడి ఆవులను దౌర్జన్యంగా తీసుకెళ్లిన సంఘమిత్ర



**పుంగనూరు:** సోమల మండలం అన్నమయ్య జిల్లా పుంగనూరు నియోజకవర్గం సోమల మండలం కందూరు పంచాయతీ మిట్టపల్లి గ్రామంలో కాపురం ఉంటున్న రాధమ్మ, డ్వాక్రా గ్రూపులో శ్రీనిధి లో లక్ష రూపాయలు రుణం తీసుకొని చెల్లించడం జరిగింది వడ్డీ బకాయి పడ్డారు ఈ నేపథ్యంలో వడ్డీ చెల్లించలేని కారణంగా సంఘమిత్ర మౌనిక, గ్రూప్ సభ్యులు రాధమ్మ, పై దాడికి పాల్పడి దౌర్జన్యంగా 6 పాడి ఆవులను తీసుకెళ్లారు. తనకు జీవనాధారమైన పాడి ఆవులను దౌర్జన్యం చేసి తీసుకెళ్లిన సంఘమిత్ర పై చర్యలు తీసుకొని తనకు న్యాయం చేయాలని సీఎం చంద్రబాబు డిప్యూటీ సీఎం పవన్ కళ్యాణ్ మంత్రి నారా లోకేష్ ను బాధితురాలు కోరారు న్యాయం జరగకుంటే ఆత్మహత్య తప్ప వేరే మార్గం లేదని ఆవేదన చెందారు.

## ఆహార భద్రతపై తల్లిదండ్రులకు అవగాహన అవసరం





**అన్నమయ్య జిల్లా:** పుంగనూరు పట్టణంలోని లీనార్డ్ పాఠశాలలో శనివారం జిల్లా న్యాయ సేవాధికార సంస్థ ఆదేశాల మేరకు ఆహార భద్రతపై తల్లిదండ్రులకు అవగాహన సదస్సు నిర్వహించారు. జిల్లా ఫుడ్ సేఫ్టీ అధికారి గురులక్ష్మీ ఆధ్వర్యంలో జరిగిన ఈ కార్య క్రమంలో ఐసీడీఎస్ సూపర్వైజర్ సుగుణ పాల్గొన్నారు. ఈ సందర్భంగా గురులక్ష్మీ మాట్లా డుతూ జూన్ 7న నిర్వహించే ప్రపంచ ఆహార భద్రత దినోత్సవాన్ని పురస్కరించుకుని ప్రజల్లో ఆహార భద్రతపై అవగాహన పెంపొందిం చాల్సిన అవసరం ఉందన్నారు. పిల్లలు వృద్ధులు తల్లిదండ్రులు తీసుకోవాల్సిన పోషకాహారం, ఆరోగ్యకరమైన ఆహార అలవాట్లపై వివరిం చారు. నిత్యాహారంలో ఆకుకూరలు, పండ్లు ఎక్కువగా తీసుకోవాలని కల్తీఆహార పదార్థాలకు దూరంగా ఉండాలని ఆరోగ్యకర మైన ఆహారం పిల్లలకి ఇవ్వాలని సూచించారు. ఆహార భద్రత పాటించడం ద్వారా ఆరోగ్యవంతమైన సమాజ నిర్మాణానికి తోడ్పడవచ్చని ఆమె తెలిపారు.

## ప్రభుత్వ పాఠశాలకు

### టెక్స్ బుక్స్ను పంపిణీ చేసిన రవీంద్ర నాయక్



**ఎన్టీఆర్ జిల్లా:** పెనుగంచిప్రోలు గ్రామంలోని ఈరోజున ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర ప్రభుత్వం యొక్క ఆదేశాల మేరకు గౌరవ మండల విద్యాశాఖ అధికారి డి రవీందర్ నాయక్ ఆధ్వర్యంలో ప్రధానోపాధ్యాయుల సమక్షంలో మండలంలోని అన్ని పాఠశాలలకు టెక్స్ట్ బుక్స్ ను పంపిణీ చేయడం జరిగింది.ఈ కార్యక్రమంలో ఎంఆర్సి సిబ్బంది మరియు ప్రధానోపాధ్యాయులు పాల్గొనడం జరిగింది అదేవిధంగా జూన్ 12న పాఠశాలల్లో పున ప్రారంభం అవుతాయని గౌరవ మండల విద్యాశాఖ అధికారి డి రవీంద్ర నాయక్ తెలియజేశారు. ఈ కార్యక్రమంలో పాల్గొన్న వారు పాఠశాల ప్రధాన ఉపా ధ్యాయులు ఈ కార్యక్రమంలో పాల్గొన్నారు.

# కృష్ణా ఫార్మర్స్ సొసైటీల ఆధ్వర్యంలో రైతులు మరియు డ్వాక్రా మహిళా సంఘాలకు ఆర్థిక సహాయం అందించే కార్యక్రమం




**ఎన్టీఆర్ జిల్లా:** జగయ్యపేట్ట మండలం పరిధిలోని గౌరవరం మంగోల్లు మరియు కృష్ణా ఫార్మర్స్ సొసైటీల ఆధ్వర్యంలో రైతులు మరియు డ్వాక్రా మహిళా సంఘాలకు ఆర్థిక సహాయం అందించే కార్యక్రమం ఈరోజు ఘనంగా నిర్వహించబడింది. ఈ సందర్భంగా జగ్గయ్యపేట పట్టణంలో కేఎఫ్సిఎస్ సొసైటీలో సుమారు మూడు కోట్ల ఏడు లక్షల రూపాయల విలువైన చెక్కులను కేడీసీసీ బ్యాంక్ చైర్మన్ మాజీ మంత్రి నెట్టెం రఘురాం మరియు జగ్గయ్యపేట ఎమ్మెల్యే శ్రీరామ్ రాజగోపాల్ (తాతయ్య) లబ్ధిదారులకు అందజేశారు. ఈ సందర్భంగా నెట్టెం రఘురాం మాట్లాడుతూ "రైతులు మరియు డ్వాక్రా మహిళా సంఘాల అభివృద్ధే కూటమి ప్రభుత్వం మరియు చంద్రబాబు నాయుడు లక్ష్యం. కేడీసీసీ బ్యాంక్ ఎప్పుడూ రైతులకు అండగా నిలుస్తుంది. మూడు కోట్ల రూపాయల చెక్కుల పంపిణీ ద్వారా ఎన్నో కుటుంబాలకు ఆర్థిక భరోసా కలుగుతోంది" అని నెట్టెం రఘురాం అన్నారు. నాడు అన్న నందమూరి తారక రామారావు మహిళల సంక్షేమం కోసం ఎన్నోపథకాలు తీసుకు వచ్చారనిమహిళా సాధికారతకు స్వర్గీయ నందమూరి తారక రామారావు తండ్రి ఆస్తిలో సమాన హక్కు కల్పించి వారి గౌరవాన్ని పెంచారని, టిడిపి మొదటి నుంచి మహిళలకు రాజకీయాలలో సముచిత ప్రాతినిధ్యంతో స్థానిక సంస్థలలో 50శాతం సీట్లు ఇప్పటికే ఇస్తున్నామని, రాబోయే రోజులలో అసెంబ్లీ పార్లమెంటు నియోజకవర్గాలలో కూడ 33% అవకాశం కల్పించుటకు చంద్రబాబు నాయుడు సిద్ధంగా ఉన్నారని, చంద్రబాబు నాయుడు మహిళలకు చేయూతనిస్తూ మహిళలను పారిశ్రామిక వేత్తలుగ ఎదగటానికి ఎక్కువ అవకాశాలు కల్పిస్తున్నారని, తల్లికి వందనం, దీపం పథకంతో స్త్రీ శక్తి మహిళా సాధికారతకు అనేక సంక్షేమ పథకాలు అమలు చేస్తున్నారని. మహిళ ఆర్థిక సాధికారత సాధించుటకు 12 లక్షల ఎస్ హెచ్ జి గ్రూపులకు కోటి మంది మహిళలకు 68,830 కోట్లు బ్యాంకు లింకేజీ రుణాలు ద్వారా బలోపేతం చేస్తున్నారని తెలియజేసినారు. అలాగే ఎమ్మెల్యే శ్రీరామ్ రాజగోపాల్ (తాతయ్య) మాట్లాడుతూ "రైతు మరియు మహిళా సంక్షేమమే ప్రభుత్వ లక్ష్యం. ప్రజలకు ఉపయోగపడే ప్రతి కార్యక్రమంలో మేము ముందుంటాం. రఘురాం సహకార రంగాన్ని బలోపేతంచేస్తూ మంచిసేవలు అందిస్తున్నారు" అని తెలిపారు. అదేవిధంగా కృష్ణాజిల్లా సహకార కేంద్ర బ్యాంక్ (కేడిసిసీ బ్యాంక్) చైర్మన్‌గా నెట్టెం రఘురాం విజయ వంతంగా ఒక సంవత్సరం పూర్తి చేసుకున్న సందర్భంగా నాయకులు, కార్యకర్తలు, రైతులు మరియు మహిళా సంఘాల సభ్యుల సమక్షంలో ఘనంగా కేక్‌కటింగ్ కార్యక్రమం నిర్వహించారు. ఈ కార్యక్రమంలో గౌరవరం పిఎసిఎస్ అధ్యక్షుడు అధ్యక్షులు కట్టా వెంకట నంసింహారావు పోచంపల్లి. పీ.ఏ.సీ.ఎస్. అధ్యక్షులు ముల్లంగి రామకృష్ణారెడ్డి కృష్ణ ఫార్మసీ సొసైటీ అధ్యక్షుడు యానాల గోపీచంద్ మంగోలు.పీ.ఏ.సీ.ఎస్. అధ్యక్షుడు బొల్లం పురుషోత్తం గోపాలకృష్ణ సొసైటీ అధ్యక్షుడు ధూళిపాళ్ల లక్ష్మణరావు జగ్గయ్యపేట మండల డ్వాక్రా సమైక్య అధ్యక్షులు నాయిని రజిని మార్కెట్ యార్డ్ డైరెక్టర్ ఇస్లావత్ శీను నాయక్ మహిళా సంఘాల సభ్యులు లబ్ధిదారులు కేడీసీసీ సిబ్బంది పాల్గొన్నారు.




# 7 మంది అధికారులకు ఎం.పీ.డి.ఓలుగా స్థాన నియామక ఉత్తర్వులు అందజేసిన జిల్లా పరిషత్ చైర్‌పర్సన్ ఘంటా పద్మశ్రీ ప్రసాద్



**ఏలూరు జిల్లా:** ఆంధ్రప్రదేశ్ పంచాయతీరాజ్ శాఖ కమిషనర్ వారి 29-05-2026 తేదీ ఉత్తర్వుల మేరకు పదోన్నతి పొందిన 7 మంది అధికారులకు ఈరోజు ఉమ్మడి పశ్చిమ గోదావరి జిల్లా పరిషత్ చైర్‌పర్సన్ శ్రీమతి ఘంటా పద్మశ్రీ ప్రసాద్ మరియు జిల్లా పరిషత్ ముఖ్య కార్యనిర్వహణాధికారి (సీఈఓ) శ్రీమతి పి. జగదాంబ స్థాన నియామక(ప్లేస్ పోస్టింగ్) ఉత్తర్వులను అందజేశారు. జిల్లా పరిషత్ కార్యాలయంలో నిర్వహించిన కార్యక్రమంలో ముగ్గురు పరిపాలనాధికారులు (ఏ. ఓ ఎస్), నలుగురు ఉప మండల పరిషత్ అభివృద్ధి అధికారులు (డిప్యూటీ.ఎంపీడీఓస్) మండల పరిషత్ అభివృద్ధి అధికారులు (ఎంపీడీఓస్ )గా పదోన్నతి పొందారు. పదోన్నతి పొందిన అధికారులను జిల్లా పరిషత్ చైర్‌పర్సన్ అభినందిస్తూ, గ్రామీణాభివృద్ధి, పంచాయతీ రాజ్ వ్యవస్థ బలోపేతం, ప్రభుత్వ సంక్షేమ పథకాల సమర్థ అమలు, ప్రజలకు మెరుగైన సేవలు అందించడంలో తమ బాధ్యతలను సమర్థవంతంగా నిర్వహించాలని సూచించారు. ఈ సందర్భంగా చైర్‌పర్సన్ మాట్లాడుతూ, రాష్ట్ర ప్రభుత్వం గ్రామీణాభివృద్ధికి అత్యంత ప్రాధాన్యత ఇస్తోందని, మండల స్థాయిలో ఎం.పీ.డి.ఓలు కీలక పాత్ర పోషిస్తున్నారని తెలిపారు. ప్రజల సమస్యల పరిష్కారం, అభివృద్ధి కార్యక్రమాల పర్యవేక్షణ, పారదర్శక పరిపాలన, సంక్షేమ పథకాల అమలులో అధికారులు అంకితభావంతో పనిచేయాలని సూచించారు. జిల్లా పరిషత్ సీఈఓ శ్రీమతి పి. జగదాంబ మాట్లాడుతూ, పదోన్నతి అనేది బాధ్యతల పెరుగుదలతో కూడుకున్నదని, అధికారులందరూ ప్రభుత్వ లక్ష్యాల సాధనలో సమన్వయంతో పనిచేసి జిల్లాకు మంచి పేరు తీసుకురావాలని ఆకాంక్షించారు.

**పదోన్నతి పొంది స్థాన నియామకాలు పొందిన అధికారులు**

- శ్రీ జి.శ్రీనివాసరావు, పరిపాలనాధికారి, జీలుగుమిల్లి మండల ప్రజా పరిషత్ - తణుకు మండలానికి ఎంపీడీఓగా
- శ్రీమతి ఆర్.ఎ.ఎల్. సుజాత, పరిపాలనాధికారి, తాడేపల్లిగూడెం మండల ప్రజా పరిషత్ -పెనుమంట్ర మండలానికి ఎంపీడీఓగా
- శ్రీ జి.వి.వి.ఎస్.ఎన్. విజయకుమార్, పరిపాలనాధికారి, పి.ఆర్.ఐ. డివిజన్, జంగారెడ్డిగూడెం -నల్లజెర్ల మండలానికి ఎంపీడీఓగా
- శ్రీ ఎం. అమీర్ షరీఫ్, ఉప మండల పరిషత్ అభివృద్ధి అధికారి, పెదవేగి -టి. నర్సాపురం మండలానికి ఎంపీడీఓగా
- శ్రీ వై.వి.ఆర్.వి. ప్రసాద్, ఉప మండల పరిషత్ అభివృద్ధి అధికారి, పెంటపాడు - కామవరపుకోట మండలానికి ఎంపీడీఓగా
- శ్రీ కె. ఆంజనేయ శర్మ, ఉప మండల పరిషత్ అభివృద్ధి అధికారి, ఉండ్రాజవరం -నిడదవోలు మండలానికి ఎంపీడీఓగా
- శ్రీ పి.వి. సత్యనారాయణ, ఉప మండల పరిషత్ అభివృద్ధి అధికారి, గణపవరం - గణపవరం మండలానికి ఎంపీడీఓగా

పదోన్నతి పొందిన అధికారులు జిల్లా పరిషత్ చైర్‌పర్సన్ మరియు సీఈఓలకు కృతజ్ఞతలు తెలియజేస్తూ, తమపై ఉంచిన నమ్మకాన్ని నిలబెట్టుకుంటూ ప్రజా సేవలో మరింత నిబద్ధతతో పనిచేస్తామని తెలిపారు. ఈ కార్యక్రమంలో జిల్లా పరిషత్ అధికారులు, సిబ్బంది మరియు పదోన్నతి పొందిన అధికారులు పాల్గొన్నారు.

# థైరాయిడ్ వ్యాధుల నిర్ధారణలో సమగ్ర విధానం అవసరం ఏఐఎంఎస్ఆర్‌లో 'థైరాయిడ్ ఇన్ ఫోకస్' సదస్సు



**చిత్తూరు:** జీవనశైలి మార్పులు, పెరుగుతున్న ఆరోగ్య సమస్యల నేపథ్యంలో థైరాయిడ్ వ్యాధులు ఆందోళనకరంగా పెరుగుతున్నాయని, వీటి నిర్ధారణలో సకాలంలో పరీక్షలు, చికిత్సలో బహుళ విభాగాల సమన్వయం అత్యవసరమని వైద్య నిపుణులు అభిప్రాయపడ్డారు. ఏఐఎంఎస్ఆర్ పాథాలజీ విభాగం ఆధ్వర్యంలో నిర్వహించిన 'థైరాయిడ్ ఇన్ ఫోకస్'సదస్సులో దేశవ్యాప్తంగా పేరొందిన నిపుణులు పాల్గొని తాజా పరిశోధనలు, ఆధునిక చికిత్సా విధానాలపై వైద్యులకు అవగాహన కల్పించారు. ఈ కార్యక్రమాన్ని ది అపోలో యూనివర్సిటీ వైస్ ఛాన్సలర్ డా. హెచ్. వినోద్ భట్ ప్రారంభించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ఆధునిక వైద్య రంగంలో నూతన సాంకేతికతలు వేగంగా అందుబాటులోకి వస్తున్నాయని,వాటిని వైద్యులు ఎప్పటికప్పుడు నేర్చుకోవాల్సిన అవసరం ఉందన్నారు. థైరాయిడ్ సంబంధిత వ్యాధులు ప్రస్తుతం మహిళల్లోనే కాకుండా అన్ని వయస్సుల వారిలో పెరుగుతున్న నేపథ్యంలో సకాలంలో నిర్ధారణ, సరైన చికిత్స అత్యంత అవసరమని పేర్కొన్నారు. సదస్సులో దేశంలోని ప్రముఖ వైద్య నిపుణులు పాల్గొని వివిధ అంశాలపై ఉపన్యాసాలు అందించారు. శ్రీ చరిత్ ఆసుపత్రుల కన్సల్టెంట్, ఎండోక్రైనాలజిస్ట్ డాక్టర్ కావ్య జొన్నలగడ్డ, తిరుపతి ఎస్వీఐఎంఎస్ రేడియాలజీ విభాగాధిపతి డాక్టర్ విజయలక్ష్మి, ఎస్వీఐఎంఎస్ పాథాలజీ విభాగ ప్రొఫెసర్ డాక్టర్ శాంతి, ఎంవీజే మెడికల్ కళాశాల, బెంగళూరు పాథాలజీ విభాగాధిపతి డాక్టర్ రాజా పార్థిబన్ ఎస్.ఆర్., కేఎంసీ మణిపాల్ శస్త్రచికిత్స విభాగ ప్రొఫెసర్ డాక్టర్ రాజగోపాల్ కె.షెనోయ్, పీఈఎస్ ఐఎంఎస్ఆర్, కుప్పం పాథాలజీ విభాగాధిపతి డాక్టర్ ఎ.ఎస్. రామస్వామి, అపోలో ఆసుపత్రుల సీనియర్ కన్సల్టెంట్ డాక్టర్ వెంకట కార్తికేయన్ సి. థైరాయిడ్ వ్యాధుల నిర్ధారణ, చికిత్సలో తాజా పరిణామాలపై ప్రసంగించారు. ఈ సందర్భంగా వైద్య రంగంలో వస్తున్న సాంకేతిక మార్పులకు అనుగుణంగా వైద్యులు నిరంతరం తమ జ్ఞానాన్ని పెంపొందించుకోవాల్సిన అవసరం ఉందని వక్తలు పేర్కొన్నారు. థైరాయిడ్ వ్యాధుల నిర్ధారణలో రేడియాలజీ, పాథాలజీ, ఎండోక్రైనాలజీ, శస్త్రచికిత్స విభాగాల సమన్వయం ద్వారా రోగులకు మెరుగైన వైద్య సేవలు అందించవచ్చని తెలిపారు. అనంతరం థైరాయిడ్ నోడ్యూల్స్ నిర్వహణపై నిపుణుల ప్యానెల్ చర్చ నిర్వహించారు. కార్యక్రమంలో ఏఐఎంఎస్ఆర్ అసోసియేట్ డీన్(అకడమిక్స్) డాక్టర్ రామ్య రామకృష్ణన్, పాథాలజీ విభాగాధిపతి, సదస్సు ఆర్గనైజింగ్ చైర్మన్ డాక్టర్ పి. విజయ్ కుమార్, సదస్సు నిర్వహణ కార్యదర్శి, పాథాలజీ విభాగ ప్రొఫెసర్ డాక్టర్ భవదీప్ కుమార్ రెడ్డి, వైద్యులు, అధ్యాపకులు, పీజీ విద్యార్థులు, ఇంటర్న్ వైద్యులు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు.

# ఓటర్ల జాబితా సవరణ పట్ల అప్రమత్తంగా ఉండండి బిటిడిపి క్యాడర్‌కు ఎమ్మెల్యే కాలవ సూచన




**రాయదుర్గం:** ఓటర్ల సవరణ జాబితాలో అర్హులైన ప్రతి ఓటరు పేరు తప్పక ఉండేలా చూడాల్సిన బాధ్యత మనపై ఉందని ఎమ్మెల్యే కాలవ శ్రీనివాసులు పార్టీ నాయకులకు సూచించారు. ప్రతి ఓటర్ విషయంలో అప్రమత్తంగా ఉండాలని, ఏ మాత్రం ఏమరుపాటు పనికిరాదని హెచ్చరించారు. రాయదుర్గం పట్టణంలోని తెలుగుదేశం పార్టీ కార్యాలయంలో శనివారం పార్టీ యూనిట్ ఇన్చార్జులు, క్లస్టర్ ఇంచార్జిలు, మండల, పట్టణ పార్టీ కన్వీనర్లతో ప్రత్యేక సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా "ప్రత్యేక ఓటర్ల జాబితా సవరణ -2026" కార్యక్రమంపై వారికి దిశా నిర్దేశం చేశారు. ఎమ్మెల్యే కాలవ మాట్లాడుతూ, ఈనెల 15వ తేదీ నుండి జూలై 14 వ తేదీ వరకు ప్రత్యేక ఓటర్ల జాబితా సవరణ కార్యక్రమం జరుగుతుందని గుర్తు చేశారు. ఈ నెల రోజుల పాటు బూత్ లెవెల్ అధికారులు ఇంటింటికి వెళ్లి ప్రతి ఓటరు వివరాలను సమగ్రంగా పరిశీలించి అర్హులైన ఓటర్లను సవరణ జాబితాలో (హౌస్ మ్యాపింగ్) పొందుపరుస్తారని వివరించారు. సర్వే అధికారులు ఇంటింటికి వెళ్లినప్పుడు స్థానిక బూత్ లెవెల్ ఏజెంట్లు, యూనిట్ఇన్చార్జిలు వారితో కలిసి వెళ్లాలన్నారు. ఆయా ఇండ్లలో అర్హులైన ఓటర్ల వివరాలను వారికి అందజేసేలా చూడాలన్నారు. ఇందులో ఏమాత్రం అప్రమత్తంగా లేకపోయినా... ప్రత్యర్థి పార్టీలు మన ఓట్లను గల్లంతచేసి కుట్రలకు పాల్పడే అవకాశం లేకపోలేదని హెచ్చరించారు. ముఖ్యంగా కూటమి పార్టీలకు చెందిన, పార్టీ మద్దతుదార్ల, తటస్థదార్ల ఓటర్లను సవరణ జాబితాలో తప్పించకుండా చూడాల్సిన బాధ్యత ఉందన్నారు. ఇప్పుడు నిద్రపోతే ఎన్నికల్లో నష్టపోయే ప్రమాదం ఉందని హెచ్చరించారు. త్వరలో స్థానిక సంస్థల ఎన్నికలు జరగబోతున్నాయని పేర్కొన్నారు. ఈలోగా ఎలాంటి తప్పులకు అవకాశం లేకుండా ఓటర్ల జాబితా సమగ్రంగా ఉండేలా బాధ్యతగా పని చేయాలన్నారు. 18 సంవత్సరాలు పైబడ్డ వారందరి పేర్లను ఓటరు జాబితాలో తప్పక చేర్పించాల్సి ఉందన్నారు. అలాగే చనిపోయిన, పెళ్లిళ్లు చేసుకొని ఇతర ప్రాంతాలకు వెళ్లిన, లేదా శాశ్వత వలసదారులను గుర్తించి వారి పేర్లను జాబితా నుండి తొలగించేలా చూడాలన్నారు. వైసిపి పార్టీ వారు రెండు, మూడు చోట్ల తమ పేరు నమోదు చేసుకోకుండా చూడాల్సిన బాధ్యత కూడా మనపైనే ఉందన్నారు. ఎక్కడైనా అలా ఉంటే..! వెంటనే గుర్తించి సంబంధిత అధికారి దృష్టికి తీసుకెళ్లి ఓటర్ల జాబితా నుండి తొలగింప చేయాలన్నారు. రాబోయే నెల రోజులు మనకు పరీక్ష సమయమని, ఏమాత్రం అలసత్వం ప్రదర్శించకుండా ఓటరు జాబితా సవరణ కార్యక్రమంలో చురుగ్గా పాలుపంచుకోవాలని ఎమ్మెల్యే కాలవ శ్రీనివాసులు సూచించారు. ఈ కార్యక్రమంలో పట్టణ పార్టీ అధ్యక్షుడు బండి కృష్ణ మూర్తి, మండల పార్టీ అధ్యక్షులు కురుబ హనుమంతు, కాలవ సన్నన్న, వన్నారెడ్డి, కురుబ మల్లెన్న,క్లస్టర్ ఇంఛార్జీలు తలారి గంగాధర్, గోవింద్, హరిజన ఆనంద్, మారుతీ, పోరాళ్ల పురుషోత్తం, ఇనాయత్, వాల్మీకి సిద్ధప్ప, తదితరులు పాల్గొన్నారు.

మారెళ్ల పుల్లారెడ్డి మాతృమూర్తి మరణించారన్న విషయాన్ని తెలుసుకుని వారి స్వగృహం నందు వారి భౌతిక గాయానికి నివాళులర్పించిన

# ఎన్టీఆర్ జిల్లా జనసేన పార్టీ అధ్యక్షులు సామినేని ఉదయభాను



**ఎన్టీఆర్ జిల్లా:** వత్సవాయి మండలం, చిట్యాల గ్రామంలో సీనియర్ నాయకులు మారెళ్ల పుల్లారెడ్డి మాతృమూర్తి మరణించారన్న విషయాన్ని తెలుసుకుని వారి స్వగృహం నందు వారి భౌతిక గాయానికి నివాళులర్పించి వారి కుటుంబ సభ్యులను పరామర్శించిన ఎన్టీఆర్ జిల్లా జనసేన పార్టీ అధ్యక్షులు సామినేని



ఉదయభాను. ఈ కార్యక్రమంలో పాల్గొన్నవారు రాష్ట్ర విశ్వబ్రాహ్మణ కార్పొరేషన్ డైరెక్టర్ తునిగిపాటి శివ పెనుగంచిప్రో లు గ్రామ మాజీ సొసైటీ అధ్యక్షులు జనసేన పార్టీ నాయకులు మరియు జనసేన పార్టీ నాయకులు వీర మహిళా నాయకురాలు పాల్గొన్నారు.

ఏలూరు జిల్లా,ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వం - రాష్ట పౌర గ్రంథాలయశాఖ- ఉమ్మడి పశ్చిమగోదావరి జిల్లా గ్రంథాలయసంస్థ

# ఏలూరు జిల్లాకేంద్ర గ్రంథాలయంలో వేసవివిజ్ఞాన శిక్షణశిబిరం సమ్మర్ క్యాంప్ ఎంతో ఘనంగా ముగిసింది




**ఏలూరు:** ఈ సందర్భంగా ఈరోజు ముగింపు సభ కార్యక్రమం ఎంతో ఘనంగా సాగింది. ఉమ్మడి పశ్చిమగోదావరి జిల్లా గ్రంథాలయ సంస్థ కార్యదర్శి ఎమ్ శేఖర్ బాబు పాల్గొని సభాధ్యక్షత వహించారు. ఈ నేపథ్యంలో శిక్షణ తరగతులలో పాల్గొనిన చిన్నారులను ఉద్దేశించి కార్యదర్శి మాట్లాడుతూఈ వేసవి శిక్షణ శిబిరంలో కథలు, కథనాలు, సృజనాత్మక కృత్యాలలో శిక్షణ పొందిన చిన్నారులకు మరియు చిన్నారుల తల్లి దండ్రులకు అభినందనలు తెలుపుతూ మరియు ఈ సమ్మర్ క్యాంప్‌లో స్నాక్స్‌ను ఏర్పాటు చేసిన దాతలశీదరికి ధన్యవాదాలు తెలియజేసారు.ఈ సందర్భంగా ఈ సమ్మర్ క్యాంప్ లో చిన్నారులకు వ్యాసరచన, జనరల్ నాలెడ్జ్ క్విజ్, డ్రాయింగ్ పోటీలు నిర్వహించారు. ఈ పోటీల్లో గెలుపొందిన విజేతలకు బహుమతులను



దాతలు ఇంటర్నేషనల్ వైశ్యాస్ ఫెడరేషన్ అధ్యక్షురాలు గుడిమెట్ల అచ్యుత, గుడిమెట్ల సత్యదేవ్ దంపతులు, గుడిమెట్ల ఐశ్వర్య, మరియు అంతర్జాతీయ సేవా సంస్థ ఇన్నర్ వీల్ క్లబ్ ఆఫ్ ఏలూరు ప్రెసిడెంట్ ఇ.సరోజ అతిథులుగా పాల్గొని చిన్నారులకు మెడల్స్, గిఫ్ట్స్,లను బహుకరించారు. ఈరోజు చిన్నారులందరికీ స్నాక్స్ ఏర్పాటు చేసిన దాతలు పాలెపు సూర్యనారాయణమూర్తి, భాగ్యలక్ష్మి మనవరాలు అయిన పాలేపు మోక్ష (ఖూూ) లో ఉంటున్న మనవరాలు పేరు మీద తాతయ్య, అమ్మమ్మలు చిన్నారులకు స్నాక్స్ పంపిణీ చేయడం జరిగింది.ఈ కార్యక్రమంలో వయోజన విద్య అసిస్టెంట్ ప్రాజెక్ట్ ఆఫీసర్ ఆర్ విజయ్ కుమార్ విజ్ఞానం పెంపొందించే విధంగా మోరల్ స్టోరీస్‌ను వివరిస్తూ చిన్నారులను ఆకట్టుకున్నారు. ఈ కార్యక్రమంలో డిప్యూటీ లైబ్రేరియన్ ఎ.నారాయణ రావు, రిసోర్స్ పర్సన్స్, చలసాని వెంకట సురేంద్ర, వై ఫణికాంత్, ఆర్ భాస్కర్ సాయికుమార్, డి శ్రీవల్లి, సిహెచ్ పద్మావతి, జిల్లా కేంద్ర గ్రంథాలయం సిబ్బంది, బి రమేష్ బాబు, ఎండి అస్లాం పాషా, బివిఎస్ లక్ష్మీ,పాఠకులు, చిన్నారుల తల్లిదండ్రులు, చిన్నారులు అధిక సంఖ్యలో పాల్గొన్నారు. వేసవి శిక్షణ శిబిరం జనగణమన తో ఎంతో ఘనంగా ముగిసింది.

# ఎన్‌టీఏ వైఫల్యాలకు బాధ్యత వహిస్తూ కేంద్ర విద్యాశాఖ మంత్రి ధర్మేంద్ర ప్రధాన్ రాజీనామా చేయాలి

## నేషనల్ టెస్టింగ్ ఏజెన్సీ కాదు నేషనల్ టార్చర్ ఏజెన్సీ ఎస్ఎఫ్ఐ రాష్ట్ర కార్యదర్శి కె.ప్రసన్న కుమార్




**తిరుపతి:** నేషనల్ టెస్టింగ్ ఏజెన్సీ (ఎన్‌టిఏ) వరుస వైఫల్యాలు, నీట్ పరీక్ష పేపర్ లీక్, యూజీసీ-నెట్ దరఖాస్తుల నిర్వహణలో జరిగిన అవకతవకలు, సీబీఎస్ఈ పరీక్షల మూల్యాంకనంలో లోపాలు, సీయూఈటీ-యూజీ పరీక్షలను చివరి నిమిషంలో రద్దు చేయడం వంటి ఘటనలకు పూర్తి బాధ్యత వహిస్తూ కేంద్ర విద్యాశాఖ మంత్రి వెంటనే రాజీనామా చేయాలని డిమాండ్ చేస్తూ భారత విద్యార్థి ఫెడరేషన్ (ఎస్ఎఫ్ఐ) తిరుపతి జిల్లా కమిటీ ఆధ్వర్యంలో ఈ రోజు స్థానిక ఎం ఆర్ పల్లి సర్కిల్ వద్ద నిరసన కార్యక్రమం నిర్వహించారు. ఈ సందర్భంగా ఎస్ఎఫ్ఐ రాష్ట్ర కార్యదర్శి కె. ప్రసన్నకుమార్ మాట్లాడుతూ దేశవ్యాప్తంగా లక్షలాది మంది విద్యార్థుల భవిష్యత్తుతో కేంద్ర ప్రభుత్వం నిర్లక్ష్యంగా వ్యవహరిస్తోందని విమర్శించారు. దేశంలో ఉన్నత విద్య ప్రవేశాలు, జాతీయ స్థాయి పోటీ పరీక్షల నిర్వహణ బాధ్యతలు నిర్వహిస్తున్న ఎన్‌టీఏ పూర్తిగా విఫలమైందని పేర్కొన్నారు. గత కొన్నేళ్లుగా నీట్, యూజీసీ-నెట్, సీయూఈటీ వంటి పరీక్షల నిర్వహణలో వరుసగా లోపాలు బయటపడుతున్నప్పటికీ కేంద్ర ప్రభుత్వం ఎలాంటి సంస్కరణలు చేపట్టకుండా విద్యార్థులను అయోమయానికి గురి చేస్తోందన్నారు. నీట్ పరీక్ష పేపర్ లీక్ ఘటన దేశవ్యాప్తంగా కోట్లాది మంది విద్యార్థులు, తల్లిదండ్రుల్లో ఆందోళన కలిగించిందని, అయినప్పటికీ బాధ్యులపై కఠిన చర్యలు తీసుకోవడంలో ప్రభుత్వం విఫలమైందని విమర్శించారు. యూజీసీ-నెట్ దరఖాస్తుల ప్రక్రియలో సాంకేతిక సమస్యలు, పరీక్షల నిర్వహణలో గందరగోళం, సీబీఎస్ఈ మూల్యాంకనంలో వచ్చిన ఫిర్యాదులు, సీయూఈటీ-యూజీ పరీక్షలను చివరి నిమిషంలో రద్దు చేయడం వంటి చర్యలు విద్యార్థుల మానసిక స్థితిపై తీవ్ర ప్రభావం చూపాయని అన్నారు. విద్యను హక్కుగా కాకుండా నిర్లక్ష్యంగా చూస్తున్న కేంద్ర ప్రభుత్వ విధానాల వల్లే ఈ పరిస్థితులు ఏర్పడ్డాయని పేర్కొన్నారు. విద్యార్థుల భవిష్యత్తును కాపాడాలంటే ఎన్‌టీఏ వ్యవస్థలో సమూల మార్పులు తీసుకురావాలని, పరీక్షల నిర్వహణలో పారదర్శకత, జవాబుదారీతనం పెంచాలని, వైఫల్యాలకు బాధ్యులైన అధికారులపై చర్యలు తీసుకోవాలని డిమాండ్ చేశారు. అలాగే కేంద్ర విద్యాశాఖ మంత్రి ధర్మేంద్ర ప్రధాన్ నైతిక బాధ్యత వహించి వెంటనే రాజీనామా చేయాలని కోరారు. ఈ కార్యక్రమంలో ఎస్ఎఫ్ఐ జిల్లా కార్యదర్శి అక్బర్ , ఎస్ఎఫ్ఐ జిల్లా ఆఫీస్ బేరర్స్ అశోక్, వినోద్, తేజ, నర్సన్న, తదితర విద్యార్థిని విద్యార్థులు పాల్గొన్నారు.

నిజాయితీ - నిష్పాక్షికత
వార్తలు
దిన పత్రిక
ఆదివారం ,
జూన్ 07, 2026



## ఎర్లీ చైల్డ్ హుడ్ డెవలప్మెంట్

**శ్రీకాళహస్తి:** ఐసిడిఎస్ శ్రీకాళహస్తి ప్రాజెక్టు పరిధిలో ఏఐ ఎనేబుల్ మరియు ఈసిడి ఎర్లీ చైల్డ్ హుడ్ డెవలప్మెంట్ మీద తొట్టంబేడు శ్రీకాళహస్తి, మున్సిపాలిటీలోని కార్యకర్తలకు పూడి గ్రామంలోని వైసి స్కూల్ నందు శ్రీకాళహస్తిలోని జడ్పీహెచ్ఎస్ బాయ్ స్కూల్ నందు మరియు బాబు అగ్రహారం స్కూల్ నందు అంగన్వాడి కార్యకర్తలకు శిక్షణా తరగతులు నిర్వహించారు. ఈ శిక్షణతరగతులు సిడిపిఓ శాంతిదుర్గా ఆధ్వర్యంలో, రిసోర్స్ పర్సన్స్‌గా తొట్టంబేడు పీహెచ్సీ డాక్టర్ మరియు సిహెచ్ఓ పాల్గొని పిల్లలలో దీర్ఘకాలిక లోపాలను ఎలా గుర్తించాలి. వాటిని తగ్గించడానికి తగిన చర్యలు ఎలా తీసుకోవాలి




ఎర్లీ ఇంటర్వెన్షన్ ఎలా ఏ దశలో ప్రారంభించాలి అనే వాటిపై అంశాలపై అంగన్వాడీ కార్యకర్తలకు పిపిటి రూపంలో వర్చువల్ ట్రైనింగ్ నిర్వహించడం జరిగింది ఈ శిక్షణతరగతులలో నవ చేతన యాప్ ఎలా పనిచేస్తుంది ఎలా మన అంగన్వాడీ పిల్లల్లో లోపాలను గుర్తించాలి, డేటాని ఎలా పొందుపరచాలి సింక్ చేయాలి, అనేవి రిసోర్స్ పర్సన్స్ అయినా సూపర్వైజర్స్ డిపార్ట్మెంటిక్ సంబంధించిన ఇన్స్ట్రక్షన్స్ ఇచ్చి కార్యకర్తలకు ట్రైనింగ్ నిర్వహించడం జరిగిందని తెలియజేశారు. 0 నుండి 6 సంవత్సరాల వయస్సు గల పిల్లలలో శారీరక మరియు మానసిక అభివృద్ధిని అత్యంత కచ్చితంగా అంచనా వేయడానికి ఈ నూతన AI-సాంకేతికత ఎంతగానో ఉపయోగపడుతుంది. పిల్లల ఎదుగుదలలో ఏవైనా లోపాలు ఉంటే వాటిని ప్రాథమిక దశలోనే గుర్తించి, సత్వరమే తగిన చర్యలు తీసుకోవడానికి క్షేత్రస్థాయి అంగన్వాడి కార్యకర్తలను సన్నద్ధం చేయడమే ఈ కార్యక్రమ ముఖ్య ఉద్దేశమన్నారు.

## పెట్రోల్, డీజిల్, వంటగ్యాస్ ధరలను రద్దు చేయాలని కోరుతూ ప్రగతిశీల ఆటో డ్రైవర్ల సంఘం




**ఏలూరు:** కేంద్ర ప్రభుత్వం పెంచిన పెట్రోల్, డీజిల్, వంటగ్యాస్ ధరలను రద్దు చేయాలని కోరుతూ ప్రగతిశీల ఆటో డ్రైవర్ల సంఘం ఆధ్వర్యంలో స్థానిక పెద్ద రైల్వే స్టేషన్ వద్ద ఆటో డ్రైవర్లు నిరసన తెలియజేశారు. ఈ సందర్భంగా ఆటో డ్రైవర్లు కేంద్ర ప్రభుత్వం పెంచిన పెట్రోల్ డీజిల్ ధరలను అరికట్టాలి, పెట్రోల్, డీజిల్ లను జీఎస్టీ పరిధిలోకి తీసుకురావాలని, ఆటో రవాణా రంగ కార్మికులను ఆదుకోవాలని పెద్ద ఎత్తున నినదించారు. ఈ నిరసన కార్యక్రమం ఉద్దేశించి సిపిఐ ఎంఎల్ న్యూ డెమొక్రసీ ఏలూరు నగర కార్యదర్శి బద్దా వెంకటరావు మాట్లాడుతూ ఐదు రాష్ట్రాల ఎన్నికలకు ముందు నరేంద్ర మోడీ ప్రభుత్వం ప్రజలకు అనేక వాగ్దానాలు చేసిందని,కానీ ఎన్నికల అయిన వెంటనే ప్రజలపై మోయలేని విధంగా పెట్రోల్, డీజిల్ వంట గ్యాస్ ధరలను పెంచిందని విమర్శించారు. తక్షణమే ప్రజానీకానికి భారమైన పెట్రోల్, డీజిల్, వంటగ్యాస్ ధరలను రద్దు చేయాలని డిమాండ్ చేశారు. పెట్రోల్ ను, డీజిల్ను, జిఎస్టి కి పరిధిలోకి తీసుకురావాలని ఆయన ప్రభుత్వాన్ని కోరారు. ఇంకా నిరసన కార్యక్రమం నుద్దేశించి ఐఎఫ్టియు ఏలూరు నగర అధ్యక్షులు బి సోమయ్య ఆటో డ్రైవర్స్ యూనియన్ అధ్యక్షులు పప్పు మహేష్ కుమార్ మాట్లాడారు. ఈ కార్యక్రమంలో ఆటో డ్రైవర్ యూనియన్ నాయకులు పూర్ణచంద్రరావు, అన్నవరం, బుల్లబ్బాయి, భాస్కర్, దుర్గాప్రసాద్, శ్రీను మాతయ్య, విజయ్,రమణ ఆర్, .వి.రమణ రాంబాబు, రాము తదితరులు పాల్గొన్నారు.

## జగ్గయ్యపేట: పెంచిన పెట్రోల్ డీజిల్ గ్యాస్ ధరలు తగ్గించాలని కోరుతూ సిఐటి ఆధ్వర్యంలో నిరసన కార్యక్రమం




**ఎన్టీఆర్ జిల్లా:** జగ్గయ్యపేట పట్టణంలోని ఈరోజున పెట్రోల్, డీజిల్, గ్యాస్ ధరలు ఉపసంహరించాలని కోరుతూ సిఐటియు రాష్ట్ర కమిటీ పిలుపులో భాగంగా శనివారం పట్టణంలోని ఎన్టీఆర్ సర్కిల్‌లో మండల సిఐటియు ఆధ్వర్యంలో నిరసన కార్యక్రమం చేపట్టారు. ఈ కార్యక్రమానికి సీఐటీయూ ఎన్టీఆర్ జిల్లా ప్రధాన కార్యదర్శి ఎన్ సి హెచ్ శ్రీనివాస్ పాల్గొన్నారు. ఈ సందర్భంగా ఎన్ సిహెచ్ శ్రీనివాస్ మాట్లాడుతూ పెట్రోల్, డీజిల్, గ్యాస్ ధరలు రోజు రోజుకి పెరుగుతున్నా కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు ధరలను నియంత్రించటంలో పూర్తిగా విఫలం చెందాయి అన్నారు. కార్పొరేటర్ల లాభాల కోసమే ప్రభుత్వాలు పనిచేస్తున్నాయి తప్ప ప్రజల ప్రయోజనాలు కోసం పనిచేయటం లేదని తెలిపారు. కృష్ణ గోదావరి బేసిన్‌లో ఉత్పత్తి అవుతున్న గ్యాస్ పెట్రోలియం లో 50% వాటా మన రాష్ట్రానికి కేటాయిస్తే ఇప్పుడున్న రేట్లు కంటే సగం ధరలకే గ్యాస్ పెట్రోల్ అందించవచ్చని తెలిపారు. పెట్రోల్, డీజిల్, గ్యాస్ ధరలు పెరగటం వలన ప్రతి వస్తువు ధర పెరుగుతుందని ప్రజలు కార్మికుల ఆదాయాలు మాత్రం పెరగటం లేదని తెలిపారు. పెంచుతున్న ధరలను ఉపసంహరించాలని లేనిపక్షంలో దశల వారి ఉద్యమాన్ని చేపడుతామని కేంద్ర,రాష్ట్ర ప్రభుత్వాన్ని హెచ్చరించారు. ఈ కార్యక్రమంలో సిఐటియు సిఐటియు మండల కార్యదర్శి షేక్ గౌస్ మియా, నాయకులు కోట రవికుమార్, దంతాల నరేంద్ర, కె వెంకటేశ్వర్లు, రావెళ్ల శేషు, వివి రాంప్రసాద్, ఆటో వర్కర్స్ యూనియన్ నాయకులు కే సుధాకర్ తదితరులు పాల్గొన్నారు.

## జనసేన పార్టీ నుండి రాజ్యసభ సభ్యునిగా నామినేషన్ దాఖలు చేసిన లింగమనేని రమేష్

### మర్యాదపూర్వకంగా కలిసి శుభాకాంక్షలు తెలియజేసిన ఆర్టీసీ జోన్ 2 చైర్మన్ రెడ్డి అప్పలనాయుడు





**అమరావతి:** వెలగపూడి ఆంధ్ర ప్రదేశ్ సచివాలయం నందు ఈరోజు జనసేన పార్టీ తరఫున రాజ్యసభ సభ్యునిగా నామినేషన్ దాఖలు చేసిన లింగమనేని రమేష్ ని ఏపీఎస్ ఆర్టీసీ విజయవాడ జోనల్ చైర్మన్, ఏలూరు నియోజకవర్గం జనసేన పార్టీ ఇంచార్జి రెడ్డి అప్పల నాయుడు మర్యాదపూర్వకంగా కలిసి హృదయపూర్వక శుభాకాంక్షలు తెలిపారు. అనంతరం జనసేన ఎమ్మెల్సీలు కొణిదల నాగబాబు ని, శ్రీ పిడుగు హరిప్రసాద్ ని, మహాన్యూస్ ఎండీ మారెళ్ళ వంశీ కృష్ణ ని, కాకినాడ ఎంపీ శ్రీ తంగెళ్ళ ఉదయ్ శ్రీనివాస్ గారిని రెడ్డి అప్పలనాయుడు గారు మర్యాద పూర్వకంగా కలిశారు. ఈ సందర్భంగా రెడ్డి అప్పలనాయుడు మాట్లాడుతూ "రాజ్యసభ సభ్యునిగా శ్రీ లింగమనేని రమేష్‌కి లభించిన ఈ గౌరవం ప్రజాసేవ పట్ల వారి అంకిత భావానికి నిదర్శనం అన్నారు. ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర అభివృద్ధి, ప్రజల సంక్షేమం మరియు రాష్ట్ర హక్కుల పరిరక్షణ కోసం మీరు మరింత సమర్థవంతంగా సేవలందించాలని ఆకాంక్షించారు. రమేష్ పదవీకాలం విజయవంతంగా సాగాలని మనస్ఫూర్తిగా కోరుకుంటూ మరోసారి శుభాకాంక్షలు తెలియజేశారు.

## సురక్షిత, నాణ్యమైన ఆహారమే ఆరోగ్యానికి పునాది

### (07 జూన్ "ప్రపంచ సురక్షిత ఆహార దినోత్సవం" సందర్భంగా)

సురక్షిత ఆహారానికి కేంద్ర బిందువు వైజ్ఞానికశాస్త్రమే. సైన్స్ ద్వారానే కలుషిత ఆహారాన్ని గుర్తించడంతో పాటు దానికి సంబంధించిన వ్యాధులను నివారించడం జరుగుతోంది. ప్రమాదకర బ్యాక్టీరియా, వైరస్, పరాన్నజీవులు, విష రసాయనాలతో కలుషితమైన లేదా అసురక్షితమైన ఆహారం తినడం వల్ల ప్రతి ఏట 600 మిలియన్ల ప్రజలు దాదాపు 200 రకాల రోగాల బారిన పడడం కొనసాగుతున్నది. సురక్షిత ఆహారం ప్రాణాలను కాపాడుతుంది, జబ్బులను నివారిస్తుంది. అల్పాదాయ, మధ్యాదాయ దేశాల్లో తీవ్ర ఆహార కొరత వేధిస్తున్న వేళ, కలుషిత ఆహారం ఆ పేదల పాలిట శాపంగా మారుతున్నది. సురక్షిత ఆహారం అందించడం వల్ల ప్రతి ఏట 4.2 లక్షల మందిని, అందులో 40 శాతం వరకు పిల్లల నిండు ప్రాణాలను కాపాడవచ్చని అధ్యయనాలు వెల్లడిస్తున్నాయి.

**సురక్షిత ఆహారానికి వైజ్ఞానికశాస్త్రమే పునాది :**

సురక్షిత, కాలుష్య రహిత ఆహార పదార్థాల ప్రాధాన్యాన్ని గుర్తించిన ఐరాస – ప్రపంచ ఆరోగ్య సంస్థ – ఆహార వ్యవసాయ సంస్థలు సంయుక్తంగా ప్రతి ఏట 07 జూన్ రోజున "ప్రపంచ సురక్షిత ఆహార దినోత్సవం (వరల్డ్ ఫుడ్ సేఫ్టీ డే)" నిర్వహించుట ఆనవాయితీగా మారింది. 2026 ప్రపంచ సురక్షిత ఆహార దినం ఇతివృత్తంగా "భారం నుండి పరిష్కారం వరకు – ప్రతి చోట సురక్షిత ఆహారం" అనబడే అంశాన్ని తీసుకొని ప్రచారం నిర్వహిస్తున్నారు. కలుషిత ఆహార సమస్యల పట్ల ప్రజల్లో అవగాహన, అసురక్షిత ఆహారం ద్వారా అనారోగ్యాలు, ఆహార భద్రత పట్ల పలు సంస్థల ఏకీకరణ, కలుషిత ఆహార మూలాలను తెలుసుకొని నిరోధించడం, సురక్షిత ఆహారానికి మార్గాలను వివరించడం లాంటి కార్యక్రమాలను ఈ వేదికగా వివరించడం జరుగుతుంది. కలుషిత ఆహారాన్ని గుర్తించి నివారించడం, కలుషిత ఆహార కారణ రోగాలను నియంత్రించడంతో మానవ ఆరోగ్యం సంరక్షించబడుతుంది. ఆహార పదార్థాలు కలుషితం కావడానికి మూలాలుగా వ్యవసాయ క్షేత్రాలు, మార్కెటింగ్ మార్గాలు, పర్యాటకం, ఆహార రవాణా, నిల్వ చేయడం, పంపిణీ, వంట పద్ధతులు, శుభ్రత పాటించక పోవడం, అపరిశుభ్ర నీటి వినియోగం, సరిగ్గా ఉడికించకపోవడం, తినే సమయాల్లో చేతులను శుభ్రం చేసుకోకపోవడం లాంటి ప్రధాన అంశాలు గుర్తించబడ్డాయి.

**కలుషితమైనది అసలు ఆహారమే కాదు :**

సురక్షిత ఆహారం కుటుంబ ఆరోగ్యానికి మూలం. అసురక్షితమైనది ఆహారమే కాదని, అది ఒక విషంతో సమానమని తెలుసుకోవాలి. అసురక్షిత ఆహారం రోగాలను, పేదరికాన్ని పెంచి పోషిస్తున్నది. ముఖ్యంగా యుద్ధాలు, సంక్షోభ ప్రదేశాల్లో అన్ని వయస్సుల అభాగ్యులు/వలసదారులు అసురక్షిత ఆహార విషవలయంలో చిక్కి విలవిల్లాడుతున్నారు. ఈ గంభీరమైన సమస్యలను అధిగమించడానికి ప్రభుత్వాలు, ఆహారాన్ని పండించే రైతులు, వ్యాపారులు, విద్యావంతులు, విద్యాలయ యువత, వినియోగదారులు, పంపిణీదారులు ఏకమై పోషకాహార నాణ్యతను కాపాడడానికి తగు చర్యలు తీసుకోవాలి. సురక్షిత, పోషక, చవకైన, నమ్మకమైన ఆహారాన్ని పొందడం ప్రతి పౌరుని కనీస మానవ హక్కు అని గుర్తుంచుకోవాలి. సురక్షిత నాణ్యమైన పోషకాహారానికి మూల సూత్రాలుగా శుభ్రత, సరిగ్గా వండడం, సురక్షిత నీటి వినియోగం, ఆహార పదార్థాల శుద్ధి, సరైన ఉష్ణోగ్రతల్లో నిల్వ ఉంచడం లాంటివి పేర్కొనబడ్డాయి. వైజ్ఞానికశాస్త్రంలోని మైక్రోబయాలజీ, ఫుడ్ టెక్నాలజీ, వాతావరణ వైజ్ఞానిక శాస్త్రం, సామాజిక వైజ్ఞానిక శాస్త్రం, సామాజిక శాస్త్రాల సమన్వయంతో ఆహార నాణ్యత, పోషక విలువలను కాపాడడానికి కృషి జరగాలి. ప్రతి ఒక్కరు తమ దినచర్యలో సురక్షిత ఆహారానికి తగు ప్రాధాన్యం ఇవ్వడం, చిన్న చిన్న చర్యలతో పెద్ద పెద్ద రోగాలకు అడ్డుకట్ట వేయడం జరగాలి. మన ఆరోగ్యం, మనం తీసుకునే ఆహార నాణ్యత పైననే ప్రధానంగా ఆధారపడి ఉంటుందని తెలుసుకోవాలి. మన ఆరోగ్యం, మన చేతుల్లోనే, చేతల్లోనే ఉంటుంది. ఎంత తింటున్నామన్నది ముఖ్యం కాదని, ఏం తింటున్నామన్నదే ప్రధానమని తెలుసుకుందాం. తినే రెండు ముద్దలు సుచిగా,రుచిగా, శుభ్రంగా, సురక్షి తంగా ఉండే విధంగా జాగ్రత్తపడదాం.ఆహారాన్ని విషతుల్యం చేయకుండా వివిధ దశల్లో తగిన చర్యలు తీసుకుందాం. "మన సురక్షిత ఆహారమే మన సంపూర్ణ ఆరోగ్యం" అంటూ నినదిద్దాం. డాక్టర్: బుర్ర మధుసూదన్ రెడ్డి 9949700037.

## ఎద్దు గర్వం



ఒక ఊరిలో ప్రతి సంవత్సరం దేవుడిని ఊరేగింపు తీసుకెళ్లే సాంప్రదాయం ఉండేది. ప్రతి సంవత్సరం ఊళ్ళో వారంతా పండగ చేసుకుని, పూజలు చేసి, ఊరేగింపు కోసం అన్ని వీధులు శుభ్రం చేసి,ముగ్గులతో, తోరణాలతో,పువ్వులతో, చాలా అందంగా అలంకరించేవారు. ఊరేగింపుకు ఒక ఎద్దు బండి కట్టేవారు. ఆ బండిని కడిగి, పసుపు రాసి, బొట్లు పెట్టి, పూలు కట్టి దాన్ని కూడా అందంగా అలంకరించేవారు. మరి ఆ బండిని తోలే ఎద్దు సంగతి చెప్పాలా? ఊళ్ళో అన్నిటికన్నా ఆరోగ్యవంతంగా, బలంగా ఉన్న ఎద్దును ఎంచుకునేవారు. ఆ ఎద్దు చర్మం నిగనిగలాడేలా దానికి స్నానం చేయించి, బొట్లు పెట్టి, గంటలు కట్టి పట్టు వస్త్రాలు వేసేవారు. ఆహా! చాలా చూడ ముచ్చటగా తయారు చేసేవారు. ప్రతి సంవత్సరంలా ఈ సంవత్సరం కూడా ఊరేగింపుకు ఊరు తయారయ్యింది. రాముడు అనే ఒక ఎద్దును ఎంచుకున్నారు. బాగా తయారు చేసి, బండి కట్టారు. గుడి ముందర నుంచో పెట్టి, దేవుడి విగ్రహాన్ని బండిలో పెట్టి, హారతి ఇచ్చి ఊరేగింపు మొదలెట్టారు. ఆ రోజంతా రాముడు ఎక్కడికెళ్తే అక్కడ మనుషులు వంగి, నమస్కారాలు పెట్టారు. వెర్రి రాముడు ఇదంతా తనకి చేస్తున్న సత్కారం అనుకుని భ్రమ పడ్డాడు. ప్రతి సంవత్సరంలా ఈ సంవత్సరం కూడా ఊరేగింపుకు ఊరు తయారయ్యింది. రాముడు అనే ఒక ఎద్దును ఎంచుకున్నారు. బాగా తయారు చేసి, బండి కట్టారు. గుడి ముందర నుంచోపెట్టి, దేవుడి విగ్రహాన్ని బండిలో పెట్టి, హారతి ఇచ్చి ఊరేగింపు మొదలెట్టారు. ఆ రోజంతా రాముడు ఎక్కడికెళ్తే అక్కడ మనుషులు వంగి, నమస్కారాలు పెట్టారు. వెర్రి రాముడు ఇదంతా తనకి చేస్తున్న సత్కారం అనుకుని భ్రమ పడ్డాడు.రోజంతా చాలా గర్వంగా, పొగరుగా, కొమ్ములు పైకి పెట్టి, ఛాతీ బయిటికి పెట్టి నడిచాడు. తనలో తానె మురిసిపోయి, పొంగిపోయాడనుకోండి! ఇక సాయంత్రంతో మళ్ళీ ఊరేగింపు గుడికి చేరింది. ఎదురు సన్నాహంతో, బాజా బజంత్రీలతో, గ్రామ ప్రజలు తమ దేవుడి విగ్రహాన్ని బండిలోంచి దింపి లోపలి తీలుకుని వెళ్లారు. విగ్రహం బండిలోంచి దిగంగానే ఇంకేముంది? అందరు రాముడిని మర్చి పోయారు. ఎవరి పనుల్లో వాళ్ళు పడిపోయారు. రాముడిపాయి వేసిన పట్టు వస్త్రాలు తీసేసి మళ్ళీ రాముడిని ఎడ్ల పాక లో తీసుకుని వెళ్లి అక్కడ వదిలేశారు. ఎవ్వరు దండాలు పెట్టలేదు. అప్పుడు రాముడికి అర్ధమయ్యింది. మనుషులు గౌరవం ఇచ్చేది మనకి కాదు, మనం చేసే పనులకని.

## దేవుడే కాపాడుతాడు!

అనగనగా ఒక నది గట్టున ఒక ఊరు వుండేది. ఊళ్ళో జనాలంతా ప్రశాంతంగా, కలిసి కట్టుగా ఉండేవారు. ఆ ఊళ్ళో ఒక గుడి వుండేది. రోజు గ్రామ ప్రజలు ఆ ఊళ్ళో పూజలు చేసేవారు. గుడిలో పూజారిని ఆదరించి వారు. అలాంటి పండంటి ఊళ్ళో ఒక సంవత్సరం ఉద్ధృతం గా వర్షాలు పడి, నది పొంగి, వరదలు వచ్చాయి. ఊరంతా నీళ్ళు నిండి పోవడం మొదలయ్యింది. ఊళ్ళో వున్న వారంతా వరదనుంచి తప్పించుకోవటానికి, తమ ఇళ్ళను వదిలేసి పయి ప్రాంతాలకు బయలుద్యారారు. అందులో ఒక పెద్దమనిషి గుడి వైపు పరిగెత్తి అందులోని పూజారి గారిని కూడా వారితో వచ్చేయమని ప్రాధేయ పడ్డాడు– "వరద నీళ్ళు ఊళ్ళోకి వచ్చేసాయి, ఇంటి గడపల దాకా నీళ్ళున్నాయి, పరిస్థితి ప్రమాదకరంగా వుంది. మేము అందరం ఊరు వదిలి వెళ్లి పోతున్నాము, మీరు కూడా మాతో వచ్చేయండి!" ఆ పూజారి ప్రశాంతంగా, "నా గురించి దిగులు పడకండి, నేను నిత్యం సేవించే నా స్వామే నన్ను కాపాడుతాడు. మీరు వెళ్ళండి." అన్నారు. ఈ మాట విని ఆ పెద్దమనిషి వెళ్ళిపోయాడు. కొంత సేపటికి నీళ్ళు నడుము దాకా వచ్చేసాయి. పూజరిగారు గుడి గట్టున నుంచొని జపం చేసుకుంటుంటే ఒక గుర్రపు బండిలో పోతున్న వారు కొంత మంది ఆగి, పూజారిగారిని కూడా బండి యెక్క మన్నారు. కానీ పూజారిగారు మట్టుకు, "నన్ను దేవుడే కాపాడతాడు!" అని గుడిలోనే వుండిపోయారు. ఇంకొంచం సేపటికి నీళ్ళు మెడ దాకా వచ్చేసాయి. పడవలో ప్రయాణం చేస్తున్న కొందరు చూసి వారితో వచ్చేయమని బ్రతిమాలుకున్నారు. "మీరు ఇంకా ఇక్కడే వున్నారా! ఇక్కడ వుండడం చాలా ప్రమాదం, నీళ్ళు చాలా వేగంగా వచ్చేస్తున్నాయి, మీరు మాతో రండి!" అన్నారు. కాని వారితో కూడా పూజరిగారు, "మీరు వెళ్ళండి, నన్ను దేవుడే కాపాడతాడు" అన్నారు. చలితో వణుకుతూ ఆ పూజారి ముక్కు దాకా నీళ్ళు వచ్చేసరికి ఇంక ఖంగారు పడ్డాడు. అతి త్వరలో గుడి మొత్తం నీళ్ళు నిండిపోయాయి. పూజరిగారు దేవుడి



ధ్యానం చేసుకుంటూనే గుడి గోపురం ఎక్కి కూర్చున్నారు. కొంత సేపటికి దిగులు మొదలయ్యింది. ఎప్పటికీ వాన ఆగటంలేదు, చలి గా వుంది, నీళ్ళ ప్రవాహం ఎక్కడా ఆగేలా కనిపించటంలేదు. "దేవుడా! కొంత సేపటికి దిగులు మొదలయ్యింది. ఎప్పటికీ వాన ఆగటంలేదు, చలి గా వుంది, నీళ్ళ ప్రవాహం ఎక్కడా ఆగేలా కనిపించటంలేదు. "దేవుడా! నేను నీకు ఏమి తక్కువ చేసాను? రోజు శ్రద్ధగా పూజలు చేసాను. నిన్నే నమ్ముకున్నాను! అయినా నన్ను కాపాడడానికి రావేంటి!" అని దేవుడితో ఫిరియాదు చేసుకోవడం మొదలెట్టాడు. దేవుడు ప్రత్యక్షం అయ్యాడు. "మూర్ఖుడా! నీకు మనిషిని పంపించాను, బండిని పంపించాను, పడవను పంపించాను! నువ్వే రాకుండా ఇక్కడ తిష్ట వేసావు. నువ్వు నన్ను గుర్తు పట్టకపోతే అది నా తప్పా?" అని మందలించి మాయమయిపోయాడు. పూజారికి వెంటనే గ్యానోదయం అయ్యింది. చేసిన పొరపాటు గ్రహించి, క్షమాపణ కోరాడు. కొంత సేపటికి మరో పడవలో కొంత మంది కనిపించారు. "పూజారి గారు! మీరు ఇంకా ఇకాడే వున్నారని తెలిసింది, మాతో రండి, ఇక్కడ వుండడం మంచిది కాదు!" అన్నారు. పూజారి గారు మరో మాట మాట్లాడకుండా పడవ ఎక్కి ప్రాణాలను కాపాడుకున్నారు.

## కార్యకర్తే పార్టీకి వెన్నెముక - ఎంపీ చిన్ని

- **లోకేష్ తరహాలో ఎంపీ చిన్ని కొత్త ట్రెండ్**
- **కార్యకర్తల సమస్యలు తెలుసుకునేందుకు కొత్త బాట**
- **ప్రతి రోజు నాయకులు కార్యకర్తల తో ఆత్మీయ సమావేశం**
- **విజయవాడ నగరంలో ఈరోజున జగయ్యపేట్ట నియోజకవర్గంలోనీ వత్సవాయి మండల టీడీపీ నాయకులు కార్యకర్తలకు ఎంపీ చిన్ని ఆత్మీయ విందు క్యాడర్‌తో కలిసి మెలిసి సహాపంక్తి భోజనం చేసిన ఎంపీ చిన్ని ఎమ్మెల్యే తాతయ్య**
- **72 నాయకలు కార్యకర్తలతో మందితో ఏక కాలంలోనే భేటీ**
- **ఇంటికి పిలిచి సమస్యలు తెలుసుకుని పరిష్కరించే నాయకుడు ఎంపీ చిన్నినే అంటున్న కార్యకర్తలు**



**విజయవాడ (ఎంపీ కార్యాలయం):** ప్రజా ప్రతినిధిగా రెండేళ్ల ప్రయాణాన్ని పూర్తి చేసుకున్న విజయవాడ ఎంపీ కేశినేని శివనాథ్ (చిన్ని) పార్టీ కేడర్‌తో తన అనుబంధాన్ని మరోసారి చాటుకున్నారు. జగ్గయ్యపేట నియోజకవర్గంలోని వత్సవాయి మండలానికి చెందిన టీడీపీ ముఖ్య నేతలు, కార్యకర్తలతో



ఆత్మీయ సమావేశం నిర్వహించి వారి అభిప్రాయాలు, సూచనలు కష్ట సుఖాలు అడిగి తెలుసుకున్నారు. ఈ సందర్భంగా గత రెండేళ్లలో నియోజకవర్గంలో జరిగిన అభివృద్ధి కార్యక్రమాలు, ప్రస్తుతం కొనసాగుతున్న పనులు, భవిష్యత్తులో చేపట్టాల్సిన ప్రాజెక్టులు పార్టీ బలోపేతం స్థానిక సంస్థల ఎన్నికలు కార్యకర్తల సమస్యలు ఇలా అనేక విషయాలు పై సుదీర్ఘంగా చర్చించారు. ప్రజలకు సంక్షేమ పథకాలు సమర్థవంతంగా అందుతున్నాయా లేదా అనే అంశంపై ఆరా తీసిన ఎంపీ చిన్ని, ప్రభుత్వ కార్యక్రమాలు ప్రతి అర్హుడికి చేరేలా క్షేత్రస్థాయిలో మరింత చొరవ చూపాలని నేతలకు సూచించారు. పార్టీ బలోపేతంపై ప్రత్యేకంగా దృష్టి సారించిన ఎంపీ చిన్ని, "తెలుగుదేశం పార్టీ ఒక రాజకీయ పార్టీ మాత్రమే కాదనీ... లక్షలాది కార్యకర్తల కుటుంబం అనీ వ్యక్తిగత భేదాభిప్రాయాలను పక్కనపెట్టి అందరూ ఒకే లక్ష్యంతో ముందుకు సాగాలి" అని పిలుపునిచ్చారు. అసంతృప్తితో ఉన్న నాయకులను సైతం కలుపుకొని వెళ్లడం ద్వారానే పార్టీ మరింత బలపడుతుందని స్పష్టం చేశారు. సమావేశంలో ప్రతి నాయకుడితో నేరుగా మాట్లాడి వారి అభిప్రాయాలు తెలుసుకోవడం, సమస్యలను ఓపికగా వినడం ద్వారా ఎంపీ చిన్ని కేడర్‌కు మరింత చేరువయ్యారు. అనంతరం కార్యకర్తలు, మండల నేతలతో కలిసి ఆత్మీయ విందులో పాల్గొని అందరితో స్నేహపూర్వకంగా ముచ్చటించారు. ఎంపీ హోదాలో ఉన్నప్పటికీ ఎలాంటి ఆడంబరాలకు తావివ్వకుండా సాధారణ కార్యకర్తలా అందరితో కలిసిపోవడం, కేడర్ అభిప్రాయాలకు ప్రాధాన్యత ఇవ్వడం కార్యకర్తలను ఆకట్టుకుంది."పార్టీ కోసం కష్టపడే ప్రతి కార్యకర్తను గుర్తించి, వారి మధ్యే ఉంటూ నడిపించే నాయకత్వం ఎంపీ చిన్ని సొంతం. కేడర్‌కు భరోసా కల్పిస్తూ, అభివృద్ధి–కార్యకర్తల సంక్షేమం అనే రెండు చక్రాలతో ముందుకు సాగుతున్న ఆయన తీరు మాకు కొత్త ఉత్సాహాన్ని ఇస్తోంది" అని పలువురు నాయకులు అభిప్రాయపడ్డారు. సమావేశంలో జగ్గయ్యపేట ఎమ్మెల్యే శ్రీ రామ్ రాజగోపాల్ (తాతయ్య) కూడా పాల్గొన్నారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ, "ఎంపీ కేశినేని చిన్ని నిరంతరం కేడర్‌తో మమేకమవుతూ వారి అభిప్రాయాలకు విలువ ఇవ్వడం పార్టీ బలోపేతానికి ఎంతో దోహదపడుతోందన్నారు. కార్యకర్తలే తెలుగుదేశం పార్టీకి నిజమైన బలంఅనీ వారిసంక్షేమం, వారి గౌరవమే మనందరి ప్రాధాన్యత" అని పేర్కొన్నారు. అలాగే, ఎంపీ చిన్ని నాయకత్వంలో పార్టీ శ్రేణుల్లో కొత్త ఉత్సాహం నెలకొందని, నాయకులు–కార్యకర్తలు సమష్టిగా పనిచేస్తే జగ్గయ్యపేట నియోజకవర్గంలో టీడీపీ మరింత బలోపేతం అవుతుందని విశ్వాసం వ్యక్తం చేశారు. వత్సవాయి మండల నేతలతో జరిగిన ఈ సమావేశం పార్టీ శ్రేణుల్లో నూతన ఉత్సాహాన్ని నింపడమే కాకుండా, భవిష్యత్ రాజకీయ కార్యాచరణకు దిశానిర్దేశం చేసిన కీలక సమావేశంగా నిలిచిందని కార్యకర్తలు పేర్కొన్నారు. కేడర్‌తో కలిసి నడుస్తూ, వారి అభిప్రాయాలకు ప్రాధాన్యత ఇస్తూ పార్టీని మరింత బలోపేతం చేసే దిశగా ఎంపీ కేశినేని చిన్ని తీసుకుంటున్న చొరవకు టీడీపీ శ్రేణుల నుంచి విశేష స్పందన లభిస్తోంది.

# రూ.12వేలతో ఎలక్ట్రికల్ పవర్ టిల్లర్ కరీంనగర్ ఇంజినీరింగ్ విద్యార్థుల రూపకల్పన



కరీంనగర్ : ఆధునిక వ్యవసాయంలో యంత్రాల వినియోగం అనివార్యమైంది. విత్తనం వేసింది మొదలు పంట చేతికి వచ్చే వరకు సాంకేతికత కీలక పాత్ర పోషిస్తోంది. అయితే, ప్రస్తుత డీజిల్, పెట్రోల్ ఆధారిత యంత్రాల వల్ల కాలుష్యం పెరిగిపోవడమే కాకుండా రైతులకు ఖర్చులూ భారమవుతున్నాయి. ఈ నేపథ్యంలో కరీంనగర్ జిల్లాకు చెందిన విద్యార్థులు వినూత్నంగా ఆలోచించి ఎలక్ట్రిక్ పవర్ టిల్లర్‌ను రూపొందించారు. పర్యావరణానికి కాలుష్యం లేకుండా రైతులకు అధిక పెట్టుబడి కాకుండా తయారుచేసిన ఈ ఆవిష్కరణ ప్రస్తుతం అందరి దృష్టిని ఆకర్షిస్తోంది.తక్కువ వ్యయంతో అన్నదాతకు అండగా : పూర్తిగా విద్యుత్తు శక్తితో నడిచే పవర్ టిల్లంను తయారు చేసిన విద్యార్థులది కరీంనగర్ జిల్లా, హుజూరాబాద్ మండలం సింగాపూర్ కమలా ఇనిస్టిట్యూట్ ఆఫ్ టెక్నాలజీ అండ్ సైన్?కిట్స్) ఇంజినీరింగ్ కళాశాలలోని మెకానికల్ విభాగానికి చెందిన విద్యార్థులు. తక్కువ ఖర్చుతో, ఎక్కువ పనిచేసేలా రైతులకు ఉపయోగపడే పవర్ టిల్లర్‌ను తయారు చేయాలని లక్ష్యంగా పెట్టుకున్నారు. ఈ యంత్రంతో ఆధునిక వ్యవసాయం మరింత సులువవుతుందని విద్యార్థులు చెబుతున్నారు."దీన్ని రూపొందించడానికి ప్రధాన కారణం దీని నుంచి వాతావరణ కాలుష్యం ఉండదు. కాంపాక్ట్? సైజ్‌లో ఉండటంతో ట్రాక్టర్ వెళ్లలేని ప్రాంతానికి కూడా వెళ్లగలదు. ఇందులో డీసీ బ్యాటరీలను అమర్చాం. ఇది చైన్ డ్రైవ్ మెకానిజం ద్వారా పనిచేస్తుంది. వేగాన్ని నియంత్రించడానికి రెగ్యులేటర్? వినియోగించాం. ఈ యంత్రం ఒక్కసారి ఛార్జ్ చేస్తే మూడు గంటల దాకా పనిచేస్తుంది. ఈ టిల్లర్‌తో గంటకు ఎకరం దాకా దుక్కి నేలను చదును చేయవచ్చు. ఇది బ్యాటరీ ఆధారంగా నడుస్తుంది. సోలార్ ప్యానెల్ అమర్చితే ఛార్జ్ చేసే అవసరం కూడా లేకుండా కూడా టిల్లర్? పనిచేస్తుంది" - మాకు ప్రోత్సహిస్తే వీటిని అప్డేట్ చేయగలం - మంద అర్జున్, ఫైనల్ ఇయర్ మెకానికల్ ఇంజినీర్, కిట్స్ కలుపు నివారణకు అనువుగా : ట్రాక్టర్?తో పోల్చుకుంటే ఈ టిల్లర్ తక్కువ శబ్దంతో నడుస్తుంది. భారీ వాహనాలు పనిచేయలేని చోట కూడా ఈ యంత్రాన్ని అవలీలగా ఉపయోగించవచ్చు. అంటే పంట ఏపుగా పెరిగిన తర్వాత పొలంలో ట్రాక్టర్ ప్రవేశించలేదు. ఈ సమయంలో కలుపు నివారణకు ఈ మెషీన్ చాలా అనువైంది. ప్రయోగాత్మకంగా ప్రదర్శించిన టిల్లర్‌తో మంచి ఫలితాలు కనిపించాయని కళాశాల ప్రిన్సిపల్ శంకర్, ఎలక్ట్రికల్ డిపార్ట్‌మెంట్ విభాగాధిప తి సతీష్ విద్యార్థులను అభినంది స్తున్నారు." డెవలప్‌మెంట్ ఆఫ్ పోర్టబుల్‌మినీ ఎలక్ట్రిక్ పవర్ టిల్లం మెషీన్ పేరుతో మేము ఈ యంత్రాన్ని రూపొందించాం. గతంలో రైతులు పొలాన్ని చదును చేసేందుకు సంప్రదాయ పద్ధతులను అనుసరించేవారు. దీని ద్వారా ఎక్కువ సమయం పాటు అధికంగా శ్రమించాల్సి వచ్చేది. క్రమేణా ట్రాక్టర్లు వచ్చాయి. వీటిని రైతులందరికీ వినియోగించే తాహతు లేదు. అంతేకాకుండా దీని నుంచి వాయు, శబ్ద కాలుష్యం అవుతుంది. దీన్ని అరికట్టాలని మేము ఎలక్ట్రిక్ కల్టివేషన్ యంత్రాన్ని ఆవిష్కరించాం. ఇది నేలను చదును చేయడమే కాకుండా విత్తనాలు నాటడానికి, తోట పనులకు కూడా ఉపయోగపడుతుంది. ఈ టిల్లర్ పరిమాణం చిన్నగా ఉండటంతో ఎక్కడికైనా సులభంగా తీసుకెళ్లవచ్చు" - జి. మల్లయ్య, మెకానికల్ ఇంజినీరింగ్? ప్రొఫెసర్, కిట్స్ప్రోత్సాహం లభిస్తే మరిన్ని యంత్రాలు : కేవలం రూ.12వేల ఖర్చుతో తయారు చేసిన ఈ యంత్రం ద్వారా రైతులకు శ్రమ, పనిభారం, పెట్టుబడి ఖర్చులు తగ్గుతాయని విద్యార్థులు వివరిస్తున్నారు. నేలను దున్నడం దగ్గర నుంటి ప్రతి పనిలోనూ రైతులకు ఉపయోగపడే ఈ మల్టీ పర్పస్? ఆవిష్కరణ తమకు పేరు తెచ్చిపెట్టిందనీ, సహకారం అందిస్తే మరిన్ని యంత్రాలను తయారు చేస్తామని విద్యార్థులు చెబుతున్నారు.

# ఫోన్ ట్యాపింగ్ నిందితులకు శిక్ష పడాల్సిందే




హైదరాబాద్, జూన్ 6: ఫోన్ ట్యాపింగ్ కేసులో సిట్ ఎదుట భువనగిరి ఎంపీ చామల కిరణ్ కుమార్ రెడ్డి హాజర య్యారు. బంజారాహిల్స్‌లోని కమాండ్ కంట్రో ల్ సెంటర్‌లో కిరణ్ స్టేట్‌మెంట్‌ను సిట్ అధికా రులు రికార్డ్ చేశారు. గతంలో చామల ఫోన్ ట్యాప్ అయినట్లు సిట్ గుర్తించింది. గత అసెంబ్లీ ఎన్నికల సమయంలో కాంగ్రెస్ పార్టీ వ్యూహ రచనలో కిరణ్ కుమార్ కీలక పాత్ర పోషిం చారు. ఎన్నికల వ్యూహాలను పసిగట్టేందుకు అప్పటి బీఆర్ఎస్ ప్రభుత్వం వారి ఫోన్లను అక్ర మంగా ట్యాప్ చేసినట్లు ఆరోపణలు ఉన్నాయి. సిట్ విచారణ అనంతరం ఎంపీ మీడియాతో మాట్లాడుతూ.. సిట్ ఈరోజు తనను బాధితుడిగా విచారణకు పిలిచిందని అన్నారు. తాను మీడియా కమిటీ చైర్మన్‌గా ఉన్న సమయంలో ఫోన్ ట్యాప్ అయ్యిందని సిట్ అధికారులు చెప్పారని ఎంపీ తెలిపారు. ఆనాడు బీఆర్ఎస్ సొంత పార్టీ మంత్రుల ఫోన్‌లు కూడా ట్యాప్ చేసినట్లు తెలిపారు. 'జులై 30న నా ఫోన్ ట్యాప్ అయినట్లు సిట్ గుర్తించింది. జులై 30 నుంచి అసెంబ్లీ ఎన్నికల వరకు నా ఫోన్ ట్యాప్ అయింది' అని ఎంపీ వెల్లడించారు. నిజాం పాలనలో నిజాం రాజు.. రజాకార్లపై కూడా ఇంతలా నిఘా పెట్టి వేధించలేదని ఆగ్రహం వ్యక్తం చేశారు. గతంలో తన ఐఫోన్‌కి అలర్ట్ వచ్చిందని.. అయితే అది నార్మల్‌గా వచ్చే అలర్ట్ అని భావించినట్లు చెప్పారు. ఎన్నికల ప్రచారంలో పార్టీ ముఖ్య నేతలతో మాట్లాడే విషయాలన్నీ తెలుసుకునే వారన్నారు. బీఆర్ఎస్ పార్టీ నుంచి వేరే పార్టీకి వెళ్లే వాళ్లని ముందుగానే గుర్తించి బెదిరింపులకి పాల్పడినట్లు ఆరోపించారు.

# జూన్ 8 నుంచి చేప ప్రసాదం పంపిణీ:




హైదరాబాద్: చేప ప్రసాదం పంపిణీ కార్యక్రమానికి ప్రభుత్వం విస్తృత ఏర్పాట్లు చేసినట్లు మంత్రి వాకిటి శ్రీహరి, ఫిషరీస్ కార్పొరేషన్ చైర్మన్ మెట్టు సాయి తెలిపారు. ఏబీఎన్‌తో మాట్లాడుతూ.. చేప ప్రసాదం అనేది ప్రజల విశ్వాసంతో ముడిపడి ఉన్న అంశమని, ఎలాంటి ప్రచారాలు చేయకపోయినా దేశం నలుమూలల నుంచి వేలాదిగా ప్రజలు స్వచ్ఛందంగా వస్తున్నారని వారు పేర్కొన్నారు. అపోహలకు తావు ఇవ్వకుండా..చేప ప్రసాదం వల్ల ప్రయోజనం పొందిన వారే ఈ కార్యక్రమానికి ప్రచారం చేస్తున్నారని, శాస్త్రానికి అంతుచిక్కని అనేక విషయాలు ఉన్నాయని వారు వ్యాఖ్యానించారు. అందువల్ల అపోహలకు తావు ఇవ్వకుండా ప్రజలు నమ్మకంతో పాల్గొనాలని సూచించారు.చేపపిల్లలు సిద్ధంఈసారి లక్ష మందికి పైగా భక్తులు హాజరవుతారని అంచనా వేస్తున్నామని, అందుకు అనుగుణంగా మూడు లక్షలకు పైగా చేపపిల్లలను సిద్ధం చేసినట్లు తెలిపారు. చివరి వ్యక్తి వరకు చేప ప్రసాదం అందేలా ప్రత్యేక చర్యలు చేపట్టామని చెప్పారు.జూన్ 8వ తేదీ రాత్రి 9 గంటలకజూన్ 8వ తేదీ రాత్రి 9 గంటలకు చేప ప్రసాదం పంపిణీ ప్రారంభమై, జూన్ 9వ తేదీ సాయంత్రం వరకు కొనసాగుతుందని వెల్లడించారు. గత సంవత్సరాల కంటే ఎక్కువ సంఖ్యలో కౌంటర్లను ఏర్పాటు చేశామని, భక్తుల రద్దీని దృష్టిలో ఉంచుకుని ప్రత్యేక ఏర్పాట్లు చేసినట్లు తెలిపారు.అధైర్యపడకండ అలాగే 200 మందికి పైగా మత్స్యశాఖ సిబ్బంది కార్యక్రమంలో పాల్గొని సేవలు అందించనున్నారని పేర్కొన్నారు. కార్యక్రమానికి వచ్చే భక్తులకు ఎలాంటి అసౌకర్యం కలగకుండా అన్ని చర్యలు తీసుకున్నామని, ఎవరూ అధైర్యపడాల్సిన అవసరం లేదని మంత్రి వాకిటి శ్రీహరి స్పష్టం చేశారు.

# బరాబర్ ఇది మా జాగీరే ఆ భూమిని వెంటనే ప్రభుత్వానికి ఇవ్వాలి'






హైదరాబాద్ :తెలుగు రాష్ట్రాల రాజకీయాల్లో మరోసారి ప్రకం పనలు రేపుతూ.. జనసేన అధినేత, ఆంధ్రప్రదేశ్ డిప్యూటీ సీఎం పవన్ కల్యాణ్ లక్ష్య ంగా తెలంగాణ రక్షణ సేన () అధ్యక్షు రాలు కల్వకుంట్ల కవిత సంచలన వ్యాఖ్యలు చేశారు. పవన్ కల్యాణ్‌పై వస్తున్న కోటి చెరువు కబ్జా ఆరోపణలను ప్రస్తావిస్తూ ఆమె తీవ్ర స్థాయిలో ధ్వజమెత్తారు. జూబ్లీహిల్స్‌లోని పార్టీ కార్యా లయంలో ఏర్పాటు చేసిన మీడియా సమా వేశంలో కవిత మాట్లాడుతూ.. 'ఒకవేళ నేను చెరువును ఆక్రమించానని రుజువైతే వెంటనే ఆ భూమిని తెలంగాణ ప్రభుత్వానికి రాసిస్తానని పవన్ కల్యాణ్ గతంలో ప్రగల్భాలు పలికారు. ఇరిగేషన్ శాఖకు సంబంధించిన అధికారిక రికార్డులు అది స్పష్టంగా చెరువు శిఖం భూమి అని చెబుతున్నాయి. కాబట్టి పవన్ కల్యాణ్ వెంటనే తన మాట నిలబెట్టుకుని, ఆ భూమిని ప్రభుత్వానికి అప్పగించాలి. అక్కడ అక్రమంగా వేసిన కంటైనర్లు, మట్టిని తక్షణమే తొలగి ంచాలి' అని డిమాండ్ చేశారు.ఈ భూమికి సంబంధించిన రిజిస్ట్రేషన్ ప్రక్రియలో అనేక అవకతవకలు, తప్పిదాలు దొర్లాయని కవిత ఆరోపించారు. పవన్ కల్యాణ్ పేరిట జరిగిన రిజిస్ట్రేషన్‌లో కేవలం 3 ఎకరాలు మాత్రమే శిఖం భూమి అని, మిగిలిన 7 ఎకరాలు మాగాణి అని చూపించారని ఆమె పేర్కొన్నారు. అయితే.. ఇరిగేషన్ రికార్డుల ప్రకారం ఆ మొత్తం 10 ఎకరాల భూమి కూడా శిఖం పరిధిలోకి వస్తుందని దీనికి సంబంధించిన పూర్తి సాక్ష్యాధారాలు తమ వద్ద ఉన్నాయని స్పష్టం చేశారుఇటీవల హైదరాబాద్ వేదికగా పవన్ కల్యాణ్ మాట్లాడుతూ.. తెలంగాణ మీ అయ్య జాగీరా? అంటూ చేసిన వ్యాఖ్యలపై కవిత ఘాటుగా స్పందించారు. 'ఇది బరాబర్ మా జాగీరే.. 1 200 మంది అమరవీరుల త్యాగాలు, దశాబ్దాల పాటు కడుపు కట్టుకుని పోరాడి తెచ్చుకున్న తెలంగాణ గడ్డ ఇది. ఈ నేల ఇక్కడి ప్రజల సొత్తు. ఇది పవన్ కల్యాణ్ తాతల, ముత్తాతల జాగీరు ఎంతమాత్రం కాదు' అని ఆగ్రహం వ్యక్తం చేశారు. ఆంధ్రాలో సరైన రాజధానిని కూడా నిర్మించుకోలేక, తెలంగాణకు వచ్చి డైవర్షన్ పాలిటిక్స్ చేస్తున్నారని మండపడ్డారు. రాజ్యాంగం ప్రకారం ఎవరైనా ఎక్కడైనా పోటీ చేయవచ్చునని, కానీ దానికి కనీస నైతికత ఉండాలని హితవు పలికారు. ఉమ్మడి రాష్ట్రంలో సీమాంధ్ర పాలకుల వల్లే తెలంగాణ వనరులు దోచుకోబడ్డాయని ఇక్కడి సంస్కృతి మరుగున పడిపోయిందని గుర్తుచేశారు. తెలంగాణలో బీజేపీకి సరైన నాయకులు లేరని, అందుకే పవన్ కల్యాణ్‌ను ముందు పెట్టి రెండు ఓట్లు రాబట్టుకోవాలని చూస్తోందని కానీ రాష్ట్ర ప్రజలు వారికి తగిన బుద్ధి చెబుతారని అన్నారు.ప్రస్తుత కాంగ్రెస్ ప్రభుత్వంపై కూడా కవిత తీవ్ర విమర్శలు గుప్పించారు. రాష్ట్ర వనరులను కాంగ్రెస్ దారుణంగా దోచుకుంటోందని ఆరోపించారు. గత ప్రభుత్వంలో ఖు= అంటే కేసీఆర్, తన్నీరు హరీష్ రావు, రామారావు పాలన నడిచిందని, ఇప్పుడు కూడా రాష్ట్రంలో ఖు= అంటే కొండల్ రెడ్డి, తిరుపతి రెడ్డి, రేవంత్ రెడ్డి పాలనే నడుస్తోందని విమర్శించారు. గత హయాంలో దోపిడీకి కిటికీలు తెరిస్తే.. ప్రస్తుత కాంగ్రెస్ హయాంలో ఏకంగా తలుపులే తెరిచేశారని ధ్వజమెత్తారు.

# తెలంగాణ నిరుద్యోగులకు గుడ్ న్యూస్ జూన్ 12 నుండి టీజీపీఎస్సీ ఆన్‌లైన్ దరఖాస్తులు ప్రారంభం




హైదరాబాద్ :తెలంగాణలోని నిరుద్యోగులకు తెలంగాణ పబ్లిక్ సర్వీస్ కమిషన్ వరుస నోటిఫికే షన్లతో తీపి కబురు అందిస్తోంది. కమిషన్ పునర్వ్యవస్థీకరణ తర్వాత నియామక ప్రక్రియను వేగవంతం చేసిన టీజీపీఎస్సీ.. కేవలం నాలుగు రోజుల వ్యవధిలోనే మరొక కీలక ఉద్యోగ ప్రకటనను జారీ చేసింది. రాష్ట్ర విద్యాశాఖలో సుదీర్ఘకాల ంగా ఖాళీగా ఉన్న డిప్యూటీ ఎడ్యుకేషనల్ ఆఫీసర్స్, గెజిటెడ్ హెడ్ మాస్టర్ గ్రేడ్-1 పోస్టుల భర్తీకి కమిషన్ శుక్రవారం నాడు అధి కారిక నోటిఫికేషన్‌ను విడుదల చేసింది. ఈ విద్యాసంవత్సరంలో ప్రభుత్వ పాఠశాలలు, విదా ్యసంస్థల పర్యవేక్షణను మరింత బలోపేతం చేసే లక్ష్యంతో ప్రభుత్వం ఈ పోస్టుల భర్తీకి గ్రీన్ సిగ్నల్ ఇచ్చింది.ఈ నోటిఫికేషన్ ద్వారా రాష్ట్రవా ్యప్తంగా మొత్తం 24 అత్యున్నత స్థాయి ఖాళీ పోస్టులను భర్తీ చేయనున్నారు. ఈ గెజిటెడ్ హోదా పోస్టులకు సంబంధించిన అర్హతల వివరాలను పరిశీలిస్తే.. జులై 1, 2026 నాటికి అభ్యర్థుల వయస్సు కనీసం 18 ఏళ్లు నిండి ఉండాలి. అలాగే గరిష్ట వయోప ిరిమితిగా 44 ఏళ్లను నిర్ణయించారు. అయితే, తెలంగాణ ప్రభుత్వ నిబంధనల ప్రకారం ఎస్సీ, ఎస్టీ, బీసీ, ఈడబ్ల్యూఎస్, శారీరక దివ్యాం గులకు, తెలంగాణ ప్రభుత్వ ఉద్యోగులకు గరిష్ట వయోపరిమితిలో చట్టబద్ధమైన సడలింపులు వర్తిస్తాయని కమిషన్ స్పష్టం చేసింది. దీనివల్ల వయసఏళ్లను నిర్ణయించారు. అయితే, తెలంగాణ ్ర పైబడిన సీనియర్ అభ్యర్థులకు కూడా ఈ పరీక్ష రాసేందుకు సువర్ణావకాశం లభించన ంది.ఈ పోస్టులకు దరఖాస్తు చేసుకునేందుకు అర్హులైన అభ్యర్థుల నుండి కేవలం ఆన్‌లైన్ విధానం ద్వారా మాత్రమే దరఖాస్తులను ఆహ్వానిస్తున్నారు. అభ్యర్థులు జూన్ 12 నుండి జులై 19 వరకు కమిషన్ వెబ్‌సైట్ ద్వారా తమ దరఖాస్తులను సమర్పించవచ్చు. చివరి నిమిషంలో సర్వర్ ఇబ్బందులు తలెత్తకుండా అభ్యర్థులు ముందే దరఖాస్తు చేసుకోవాలని నిపుణులు సూచిస్తున్నా రు. ఈ పోస్టులకు సంబంధించిన నిర్దేశిత విద్యా అర్హతలు, పరీక్షా విధానం, సిలబస్, దరఖాస్తు రుసుము, జిల్లాల వారీగా ఖాళీల బ్రేకప్, ఇతర పూర్తి వివరాల కోసం అభ్యర్థులు కమిషన్ అధికారిక వెబ్‌సైట్ ను సందర్శించాల్సిందిగా టీజీపీఎస్సీ కార్యదర్శి తన ప్రకటనలో ప్రత్యేకంగా కోరారు. దరఖాస్తు ప్రక్రియ ప్రారంభమయ్యే నాటికి వెబ్‌సైట్‌లో సమగ్రమైన పీడీఎఫ్ అందుబాటులో ఉంటుందని తెలిపారు.

# మాజీ ఎమ్మెల్యే బిగాల గణేశ్ గుప్తా కారుకు



కామారెడ్డి, జూన్6 : కామారెడ్డి జిల్లాలో (శనివారం) రోడ్డు ప్రమాదం జరిగింది. ఈ ఘటనలో నిజామాబాద్ అర్బన్ మాజీ ఎమ్మెల్యే బిగాల గణేశ్ గుప్తా త్రుటిలో ప్రాణాపాయం నుంచి బయటపడ్డారు. బిక్కనూర్ మండలంలోని బస్వాపూర్ సమీప జాతీయ రహదారిపై ఈ ప్రమాదం చోటుచేసుకుంది. హైదరాబాద్ నుంచి నిజామాబాద్‌కు కుటుంబ సభ్యులతో కలిసి కారులో ప్రయాణిస్తున్న సమయంలో వెనుక నుంచి వచ్చిన ఓ లారీ గణేశ్ గుప్తా వాహనాన్ని ఢీకొట్టింది. ఈ ఘటనపై పోలీసులు కేసు నమోదు చేసి దర్యాప్తు చేపట్టారు. పోలీసులు తెలిపిన వివరాల ప్రకారం.. అతివేగంగా, నిర్లక్ష్యంగా వచ్చిన లారీ బిగాల గణేశ్ గుప్తా ప్రయాణిస్తున్న కారును వెనుక నుంచి బలంగా ఢీకొట్టింది. దీంతో కారు అదుపుతప్పి డివైడర్‌పైకి దూసుకెళ్లింది. అనంతరం వాహనం సుమారు 50 మీటర్ల మేర ఈడ్చుకుపోయింది. ప్రమాదం తీవ్రంగా ఉన్నప్పటికీ కారులో ప్రయాణిస్తున్న మాజీ ఎమ్మెల్యే గణేశ్ గుప్తాతో పాటు ఆయన కుటుంబ సభ్యులు సురక్షితంగా బయటపడ్డారు. ప్రమాదం జరిగిన వెంటనే స్థానికులు, ప్రయాణికులు సంఘటన స్థలానికి చేరుకుని సహాయక చర్యలు చేపట్టారు.

# హైదరాబాద్‌లో విషాదం.. లిఫ్ట్ ప్రమాదంలో మహిళ మృతి

హైదరాబాద్, జూన్6 : ఖైరతాబాద్‌లో విషాదకర ఘటన చోటుచేసుకుంది. ఆనంద్ నగర్ కాలనీలో ఉన్న భావన అపార్ట్‌మెంట్స్‌లో లిఫ్ట్ ప్రమాదంలో ఓ మహిళ ప్రాణాలు కోల్పోగా, ఆమెతో ఉన్న మనవడు గాయపడ్డాడు. ఈ ఘటన స్థానికంగా తీవ్ర విషాదాన్ని నింపింది. ఈ ఘటనపై పోలీసులు కేసు నమోదు చేసి దర్యాప్తు చేపట్టారు. పోలీసులు తెలిపిన వివరాల ప్రకారం.. ఖైరతాబాద్ ఆనంద్ నగర్ కా ఖైరతాబాద్ ఆనంద్ నగర్లనీలోని భావన అపార్ట్‌మె ంట్స్ (హౌస్ నంబర్: 6-3-627/ఏ)లో లిఫ్ట్‌లో ప్రమాదం జరిగింది. ఈ ఘటనలో రాధ (58) అనే మహిళ అక్కడికక్కడే మృతిచెందారు. ఈ ప్రమాదం అపార్ట్‌మెంట్ 5వ అంతస్తులో జరిగింది. లిఫ్ట్ పూర్తిగా ఆ అంతస్తుకు చేరుకోకముందే బాధితురాలు తలుపు తెరిచింది. దీంతో ఆమె ఒక్కసారిగా లిఫ్ట్ గుంతలో పడిపోవడంతో తీవ్ర గాయాలై అక్కడికక్కడే మృతిచెందింది. ఆమెతో పాటు ఉన్న 13 నెలల మనవడు జియోల్ గాయపడటంతో వెంటనే సమీప ఆస్పత్రికి తరలించి చికిత్స అందిస్తున్నారు. చిన్నారి ఆరోగ్య పరిస్థితిపై వైద్యులు ప్రత్యేకంగా పర్యవేక్షిస్తున్నారు. ఈ ఘటన అనంతరం అపార్ట్‌మెంట్ నివాసితులు తీవ్ర ఆందోళనకు గురయ్యారు.

# కాంగ్రెస్ పాలనలో తెలంగాణ ఉనికికి ప్రమాదం



నిజామాబాద్ : రాష్ట్రంలోని కాంగ్రెస్ ( పాలనలో తెలంగాణ ఉనికికి ప్రమాదం ఏర్పడిందని మాజీ మంత్రి, ఎమ్మెల్యే వేముల ప్రశాంత్ రెడ్డి ) ఆందోళన వ్యక్తం చేశారు. కమ్మర్‌పల్లి మండలంలో బీఆర్ఎస్ బాల్కొండ నియోజక వర్గ సభ్యత్వ నమోదు సన్నాహక సమావేశంలో ఆయన పాల్గొని మాట్లాడారు. కేసీఆర్ కట్టిన ప్రాజెక్టుల వద్దకు సీఎం రేవంత్ రెడ్డి సందర్శనకు వెళుతున్నారని ఆరోపించారు. ముఖ్యమంత్రి ఆంధ్రా, కర్ణాటక రాష్ట్రాలతో లోపాయికారి ఒప్పందం చేసుకుని తెలంగాణలోని నీటి ప్రాజెక్టులకు తీరని అన్యాయం చేయబోతున్నారని ఆరోపించారు. రాష్ట్రంపై మళ్లీ కుట్రలు మొదలయ్యాయని పేర్కొ న్నారు. రాష్ట్రంలో సీఎం, మంత్రులు కబ్జాలకు పాల్పడు తున్నారని, అవినీతి బాగోతంపై ప్రశ్నిస్తే కేసులు పెడుతున్నారని విమ ర్శించారు. ముఖ్యమంత్రి ఆంధ్రా, కర్ణాటక రాష్ట్రాలతో లోపాయికారి ఒప్పందం చేసుకుని తెలంగాణలోని నీటి ప్రాజెక్టులకు తీరని అనా ్యయం చేయబోతున్నారని ఆరోపించారు. రైతులు అనేక ఇబ్బందులు పడుతున్నా పట్టించుకోవడం లేదని, ధాన్యం తరలించడానికి లారీలు పంపడం లేదని అన్నారు. అక్రమంగా ఇసుకను తరలించడానికి వందలాది లారీలు వస్తున్నాయని ఆరోపించారు. అవినీతి ప్రభుత్వాన్ని గద్దెదించే వరకు పోరాటం కొనసాగుతుందని అన్నాఅక్రమంగా ఇసుకను తరలించడానికి వందలాది లారీలు వస్తున్నాయని ఆరోపించారు. అవినీతి ప్రభుత్వాన్నిరు. ఈ సమావేశంలో ఆర్టీసీ మాజీ చైర్మన్ బాజిరెడ్డి గోవర్ధన్, మాజీ ఎమ్మెల్యే హనుమంత్ షిండే, జాజల సురేందర్, జీవన్ రెడ్డి, దావ వసంత, వీజీ గౌడ్, పాల్గొన్నారు.

# పట్టాలెక్కిన 'సౌత్ కోస్ట్ రైల్వే' - గుంతకల్లు, విజయవాడ డివిజన్లదే పైచేయి




**విజయవాడ :** ఈ నెల 1వ తేదీన విశాఖపట్నం కేంద్రంగా కార్యకలాపాలు ప్రారంభించిన 'సౌత్ కోస్ట్ రైల్వే జోన్' పరిధిలోని వివిధ డివిజన్ల రూట్- రన్నింగ్ కిలోమీటర్ల గణాంకాలపై స్పష్టత వచ్చింది. గుంతకల్లు డివిజన్ అత్యధిక రూట్ - కిలోమీటర్ల నెట్‌వర్క్‌ను కలిగి ఉండగా విజయవాడ డివిజన్ రన్నింగ్ ట్రాక్ కిలోమీటర్ల పరంగా మిగిలిన వాటి కంటే ముందుంది. ఈ జోన్ నాలుగు రాష్ట్రాల్లో విస్తరించి ఉన్నప్పటికీ దీని పరిధిలో 97.75 శాతం ఆంధ్రప్రదేశ్ రాష్ట్రంలోనే ఉంది. రూట్-కిలోమీటర్ల నెట్‌వర్క్ : సౌత్ కోస్ట్ రైల్వే జోన్‌లో విశాఖపట్నం, విజయవాడ, గుంటూరు, గుంతకల్లు డివిజన్లు ఉన్నాయి. ఈ జోన్ పరిధిలోని రైలు మార్గాల పొడవును అధికారులు రెండు రకాలుగా లెక్కించారు. కేవలం ప్రధాన రైల్వే లైన్ల పొడవును "రూట్ కిలోమీటర్లు"గా పిలుస్తారు. ఇది మొత్తం 3,532 కిలోమీటర్లుగా ఉంది. అలాగే ప్రధాన లైన్లతో పాటు డబుల్, ట్రిపుల్, బైపాస్ లైన్లన్నింటినీ కలిపి "రన్నింగ్ ట్రాక్ కిలోమీటర్లు"గా పరిగణిస్తారు. ఇది మొత్తం 6,455 కిలోమీటర్లుగా నమోదైంది. గుంతకల్లు డివిజన్ అత్యంత విస్తృతమైన రూట్-కిలోమీటర్ల నెట్‌వర్క్‌ను కలిగి ఉండగా విజయవాడ డివిజన్ అత్యధిక రన్నింగ్ ట్రాక్ కిలోమీటర్లను కలిగి ఉంది. గతంలో ఉన్న వాల్తేరు డివిజన్‌ను విశాఖ పట్నం రాయగడ డివిజన్లుగా పునర్వ్యవస్థీకరించిన నేపథ్యంలో విశాఖపట్నం డివిజన్ సౌత్ కోస్ట్ జోన్‌లో విలీనం చేశారు. విజయవాడ-గూడూరు మార్గంలో ట్రిపుల్ లైన్ : ఈ జోన్‌లోని మిగిలిన మూడు డివిజన్లతో పోలిస్తే విశాఖపట్నం డివిజన్ చిన్న నెట్‌వర్క్ (460 రూట్ కిలోమీటర్లు) కలిగి ఉన్నప్పటికీ ఇది 979 రన్నింగ్ ట్రాక్ కిలోమీటర్లను కలిగి ఉంది. గుంతకల్లు డివిజన్‌తో పోలిస్తే విజయవా డ డివిజన్ రూట్ పొడవు (రూట్ కిలోమీ టర్లలో) తక్కువగా ఉన్నప్పటికీ విజయవాడ-గూడూరు మార్గంలో ట్రిపుల్ లైన్ విజయవాడ వద్ద బైపాస్ లైన్ల వంటి అంశాల కారణంగా ఇది ఎక్కువ రన్నింగ్ ట్రాక్ కిలోమీటర్లను కలిగి ఉంది.మూడు రాష్ట్రాలలో చిన్న భాగాలు : సౌత్ కోస్ట్ జోన్ నాలుగు రాష్ట్రాల్లో విస్తరించి ఉంది. దీని పరిధిలో అత్యధిక భాగం అంటే 97.75 శాతం మన రాష్ట్రంలోనే ఉంది. మిగిలిన చిన్న భాగాలు కర్ణాటక, తెలంగాణ తమిళనాడు రాష్ట్రాల్లో ఉన్నాయి. కర్ణాటకలోని ఈ మార్గంలో గుంతకల్లు నుంచి వాడి బళ్లారి వైపు విస్తరించి ఉన్న విభాగాలతో కూడిన 47.03 కిలోమీటర్ల మేర విస్తీర్ణం 'సౌత్ కోస్ట్ జోన్' పరిధిలోకి వస్తుంది .అలాగే విజయవాడ నుంచి కాజీపేట మార్గంలో తెలంగాణలోని 25 రూట్-కిలోమీటర్ల విభాగం కూడా ఈ కొత్త జోన్‌లో చేర్చారు. అదనంగా చిత్తూరు మీదుగా పాకాల జంక్షన్ నుంచి కాట్పాడికి వెళ్లే మార్గంలో తమిళనాడు పరిధిలోని 6.86 రూట్-కిలోమీటర్ల మేర ఉన్న మార్గం 'సౌత్ కోస్ట్ జోన్' పరిధిలోకి వస్తుంది.

# కన్న తల్లి, సొంత చెల్లి నుంచే జగన్ వెన్నుపోటు మొదలు



**అమరావతి, జూన్ 6:** మాజీ సీఎం వైఎస్ జగన్ మోహన్ రెడ్డిపై మంత్రి వాసంశెట్టి సుభాశ్ తీవ్ర స్థాయిలో విరుచుకుపడ్డారు. శనివారం మీడియాతో మాట్లాడుతూ.. సొంత ఇంటి నుంచే వెన్నుపోటును ప్రారంభించిన జగన్.. వెన్నుపోటు దినానికి కేరాఫ్ అడ్రస్‌గా మారారంటూ వ్యాఖ్యానించారు. కన్న తల్లి, సొంత చెల్లి నుంచే జగన్ వెన్నుపోటు మొదలైందని అన్నారు. బాబాయ్‌కి వెన్నుపోటుతో పాటు గొడ్డలి పోటు వేయించి గంగ్ర గొడ్డలి పార్టీగా పేరు తెచ్చారంటూ విమర్శించారు. పేర్ని నాని, కొడాలి నానిల పిచ్చి పిచ్చి ప్రెస్‌మీట్‌లు.. మరో పిచ్చోడైన జగన్‌కు మాత్రమే నచ్చుతాయన్నారు.జగన్ మానసిక స్థితికి మందుల డోస్ పెంచితే ఏం ప్రమాదం ఉంటుందో అనే భయం వైద్యుల్లో ఉందని మంత్రి వ్యాఖ్యానించారు. జగన్‌కు అప్పుడప్పుడు కరెంట్ షాక్ లాంటి చికిత్స అవసరమన్నారు. జగన్ ప్రెస్‌మీట్ అంటే కాసేపు నవ్వుకోవడానికి స్ట్రెస్ రిలీఫ్‌గా ఫీలవుతున్నామని అన్నారు. పేకాట క్లబ్‌లు, క్యాసినోలు ఆడించే బ్యాచ్‌కు బ్రిడ్జ్ కోర్సు గురించి ఎలా తెలుస్తుందన్నారు.

# జనసేన రాజ్యసభ అభ్యర్థిగా లింగమనేని రమేశ్ నామినేషన్



**అమరావతి, జూన్ 6:**
జనసేన రాజ్యసభ అభ్యర్థిగా లింగమనేని రమేశ్ నామినేషన్ దాఖలు చేశారు. రమేశ్ నామినేషన్‌ను 10 మంది కూటమి ఎమ్మెల్యేలు ప్రతిపాదించారు. రమేష్ నామినేషన్‌పై ఆరు గురు జనసేన ఎమ్మెల్యేలు, ముగ్గురు టీడీపీ ఎమ్మెల్యేలు, ఒక బీజేపీ ఎమ్మెల్యే సంతకాలు చేశారు. లింగమనేని వెంట మద్దతుగా కూటమి ఎమ్మెల్యేలు పులపర్తి రామాంజనేయులు, బొలి శెట్టి శ్రీనివాస్ నాయకర్, వంశీకృష్ణ శ్రీనివాస్, దేవ వరప్రసాద్, కొల్లు రవీంద్ర, నాదెండ్ల మనోహర్, కాగిత కృష్ణ ప్రసాద్, నక్కా ఆనంద్ బాబు, ఎన్ ఈశ్వర రావు (బీజేపీ) వెళ్లారు.వారికి ప్రత్యేక ధన్యవాదాలు: రమేశ్జనసేన అభ్యర్థిగా రాజ్యసభకు నామినేషన్ వేసినట్లు రమేశ్ తెలిపారు. తనకు అవకాశం కల్పించిన ఉపముఖ్యమంత్రి పవన్ కల్యాణ్‌కు హృదయ పూర్వక ధన్యవాదాలు తెలియజేశారు. తన అభ్యర్థిత్వాన్ని బలపరిచిన ప్రధాని నరేంద్ర మోదీ, ముఖ్యమంత్రి చంద్రబాబుకు లింగమనేని రమేశ్ ప్రత్యేక ధన్యవాదాలు తెలిపారు. ఎలెక్ట్ అయ్యాక అందరితో మరోసారి మాట్లాడుతానని రమేశ్ వెల్లడించారు.రమేశ్ స్వగ్రామంలో సంబరాలలింగమనేని రమేశ్ రాజ్యసభకు ఎంపికవడంపై స్వగ్రామం మొవ్వ మండలం పెద్ద ముత్తెవిలో సంబరాలు అంబరాన్నంటాయి. రమేశ్.. గ్రామస్థాయి నుంచి రాజ్యసభ వరకు ఎదిగారు. పెదముత్తేవి శ్రీలక్ష్మీ పతి స్వామి ఆలయంలో రమేశ్ విజయానికి ప్రత్యేక పూజలు నిర్వహించారు. పట్టుదలతో చిన్న వ్యాపారాల నుంచి రమేశ్ ఎదిగారని హౌసింగ్ కార్పొరేషన్ డైరెక్టర్ రామలింగేశ్వరరావు అన్నారు. రమేశ్‌కు ఇంకా ఉన్నత పదవులు గ్రామస్థులు ఆకాంక్షించారు.

# మాస్కోలో స్కూల్ 21ను సందర్శించిన మంత్రి లోకేశ్



**అమరావతి, జూన్ 6:**రష్యా పర్యటనలో ఉన్న మంత్రి లోకేశ్ ఆ దేశం లో పెట్టుబడిదారులతో సమావేశాలు నిర్వహి ంచడంతో పాటు అక్కడ విద్యావిధానాలనూ పరిశీలిస్తున్నారు. మాస్కోలో స్బేర్ ఆధ్వర్యంలో నడుస్తున్న విభిన్నమైన పాఠశాల స్కూల్ 21ను లోకేశ్ సందర్శించారు .సాంప్రదాయ విద్యావి ధానానికి భిన్నంగా పాఠశాలలో అనుసరిస్తున్న విధానాలను నిర్వాహకులు, విద్యార్థుల ద్వారా ప్రత్యక్షంగా తెలుసుకున్నారు. స్కూల్ 21 అనేది రష్యాలో స్బేర్‌బ్యాంక్ ప్రారంభించిన ఉచిత ప్రోగ్రామింగ్, సాఫ్ట్‌వేర్ డెవలప్‌మెంట్ విద్యా కార్యక్రమమని నిర్వాహకులు వివరించారు. ట్యూషన్-రహిత విధానం: విద్యార్థుల నుంచి ఎలాంటి ట్యూషన్ ఫీజు వసూలు చేయరన్నారు. స్కూల్ 21 ఇంటర్నేషనల్ 42 నెట్‌వర్క్‌లో సభ్య త్వం కలిగి, స్వతంత్రంగా పనిచేస్తుందని చెపా ్పరు. ఫ్రెంచ్ కోడింగ్ స్కూల్ ఎకోల్ 42 రూపొందించిన వినూత్నమైన "భవిష్యత్ పాఠశాల" విద్యా పద్ధతులను అనుసరిస్తుందని తెలిపారు. పాఠశాలలో ఉపాధ్యాయులు, అధికారిక ఉపన్యాసాలు, సంప్రదాయ గ్రేడ్‌లు ఉండవన్నారు.ఒకరి కోడ్‌ను మరొకరు మూల్యాంకనం: సహచర విద్యార్థుల ద్వారా అభ్యసనం, పూర్తిగా గేమిఫైడ్, ప్రాజెక్ట్-ఆధారిత సహకార పనుల ద్వారా విద్యార్థులు నేర్చుకుంటారన్నారు. ఒకరి కోడ్‌ను మరొకరు మూల్యాంకనం చేసుకుంటారన్నారు. స్బేర్‌బ్యాంక్ ఈ ప్రోగ్రామ్‌కు పూర్తిగా నిధులు సమకూరుస్తుందని దీనివల్ల ఎంపికైన అభ్యర్థులు ఎలాంటి ఖర్చు లేకుండా ఐటీ, సాఫ్ట్‌వేర్ ఇంజనీరింగ్ చదవడానికి అవకాశం కలుగుతుందన్నారు. క్యాంపస్‌లు నిరంతరం పనిచేస్తాయని దీనివల్ల విద్యార్థులు తమ సొంత అధ్యయన వేగాన్ని, షెడ్యూల్‌లను నిర్వహించుకోవచ్చని నిర్వహకులు వివరించారు.విభిన్నమైన ఎంపిక ప్రక్రియ: స్కూల్ 21లో ప్రవేశం కోసం ఎంపిక ప్రక్రియ వినూత్నంగా, విభిన్నంగా ఉంటుందని తెలిపారు. గత విద్యా ప్రతిభ, డిగ్రీలు లేదా ముందస్తు కోడింగ్ పరిగణనలోకి తీసుకోరన్నా రు. సాధారణ నమోదుకు ముందు దరఖాస్తుదా రులు ఆన్‌లైన్ కాగ్నిటివ్ పరీక్షను పూర్తి చేయాలని తెలిపారు. దాని తర్వాత, సమస్య పరిష్కార నైపుణ్యాలను, అనుకూలతలను అంచనా వేయడానికి "పిసిన్" (స్విమ్మింగ్ పూల్) అని పిలువబడే, అనేక వారాల పాటు జరిగే ఒక ఇంటెన్సివ్ ఆన్-సైట్ ఎంపిక శిబిరంలో పాల్గొనాలన్నారు. అక్కడ వారు ఇచ్చిన టాస్క్‌లపై ప్రత్యక్షంగా ప్రదర్శించిన తెలివితేటల ఆధారంగా వారి ఎంపిక ప్రక్రియ ఉంటుందని వివరించారు.ఇదిలా ఉండగా మరోవైపు మంత్రి లోకేశ్ వరుసగా మూడోరోజూ దిగ్గజ సంస్థల ప్రతినిధులతో వేర్వేరుగా సమావేశం అయ్యారు. రష్యాకు చెందిన గ్లోబల్ న్యూక్లియర్ టెక్నాలజీ లీడర్ 'రోసాటమ్' ఐటీ అండ్ డిజిటలైజేషన్ డైరెక్టర్ అబాకుమోవ్ ఎవ్ జెనీ బృందంతో చర్చలు జరిపారు. రాష్ట్రంలోని పారిశ్రామిక జోన్‌లకు 24/7 విద్యుత్ అందించేలా తదుపరి తరం స్మాల్ మాడ్యులర్ రియాక్టర్ల ఏర్పాటు చేయాలని కోరారు.రాష్ట్రాన్ని గ్లోబల్ ఎగుమతి కేంద్రంగా మార్చాలి: విశాఖ-చెన్నై ఇండస్ట్రియల్ కారిడార్‌లో హైవాల్యూ ఆటోమోటివ్, ఏరోస్పేస్ అల్లాయ్ ప్లాంట్, అల్యూమినియం ఫాయిల్ తయారీ యూనిట్ నెలకొల్పాలని విజ్ఞప్తి చేశారు. ఏపీకి చెందిన పయనీర్ అల్యూమినియంలో 26 శాతం వాటాదారుగా ఉన్న రుసాల్ సంస్థ ఏపీతో తమకున్న బంధాన్ని మరింత బలోపేతం చేసుకునేందుకు సుముఖత వ్యక్తం చేసింది. రష్యాకు చెందిన అగ్రశ్రేణి రోలింగ్ స్టాక్ తయారీదారైన 'ట్రాన్స్ మాస్ హోల్డింగ్ జెఎస్‌సీ' కంపెనీ గ్లోబల్ ఫైనాన్స్ హెడ్ వాక్రోమోవ్ ఇల్యాతో లోకేశ్ భేటీ అయ్యారు.తిరుపతి జిల్లా శ్రీసిటీలోని ఆల్స్టోమ్ మెట్రో రోలింగ్ స్టాక్ సదుపాయానికి ఆనుకొని ఒక ప్రధాన రైలు విడిభాగాల అసెంబ్లింగ్, సరుకు రవాణా లోకోమోటివ్, బోగీ తయారీ కేంద్రాన్ని ఏర్పాటు చేయాలని కోరారు. ఏపీ పోర్టుల్లో ప్రాథమిక రోలింగ్ స్టాక్ ఓవర్‌హాల్ సదుపాయాలు కల్పించి రాష్ట్రాన్ని గ్లోబల్ ఎగుమతి కేంద్రంగా మార్చాలని విజ్ఞప్తి చేశారు.

# సర్వేలు చేయిస్తున్నాం - తప్పులు చేసిన వారిని వదిలించుకుంటాం



**అమరావతి, జూన్ 6:** రాష్ట్రం, పార్టీ శ్రేయస్సు కోసం తప్పులు చేసిన వాళ్లని, తేడాగా ఉన్నవాళ్లని వదిలించుకు ంటానని ముఖ్యమంత్రి, తెలుగుదేశం అధినేత చంద్రబాబు నాయకులకు తేల్చిచెప్పారు. యుద్ధాన్ని గెలిపించే బాధ్యత తనదని, తనతో పాటు అలుపెరగకుండా పోరాడే బాధ్యత మీదేనంటూ శ్రేణులకు హితబోధచేశారు. ఇకపై పార్టీకి ఓటమి లేదు, రాదనే స్థాయిలో జాగ్రత్తలు తీసుకుంటున్నామని స్పష్టం చేశారు. ప్రజలతో మంచిగా ఉంటూ, ప్రజాస్వామ్యాన్ని గౌరవిస్తూ, సంక్షేమం-అభివృద్ధి చేస్తూ, ప్రజలకు స్వేచ్ఛను ఇవ్వటంతో పాటు ఆత్మ విమర్శ చేసుకుంటున్నాం కాబట్టే ఓటమి రాదని ధీమా వ్యక్తం చేశారు. సర్వేలు చేయిస్తున్నాం, తప్పులు చేసిన వాళ్లను వదిలించుకుంటానని చంద్రబాబు తేల్చిచెప్పారు.టీడీపీ కేంద్ర కార్యాల యం ఎన్టీఆర్ భవన్‌లో శిక్షణ పొందుతున్న క్లస్టర్ ఇంచార్జ్‌లతో కాఫీ కబుర్లు సమావేశంలో చంద్రబాబు పాల్గొన్నారు. కార్యకర్తలను నాయకులుగా మలిచేందుకే శిక్షణ ఇస్తున్నామని తెలిపారు. ప్రజలకు మంచి చేయాలి, నాయ కులుగా ఎదగాలనే సంకల్పం తీసుకోవాలని సూచించారు. డీఎస్సీ నిర్వహణపై చేస్తున్న దుష్ప్రచారానికి గట్టిగా ఇచ్చిన కౌంటర్లతో గొడ్డలి పార్టీ కంగుతిందని చంద్రబాబు తెలిపారు.కార్యకర్తలందరూ సీక్రెట్ పుస్తకాన్ని చదవాలి : కార్యకర్తలందరూ సీక్రెట్ అనే పుస్తక న్ని చదవాలని చంద్రబాబు సూచించారు. సంకల్పం తీసుకుని పని చేస్తే ఆ సంకల్పం నెరవేరడానికి కావాల్సిన ఎకో సిస్టం ఆటోమేటిగ్గా ఏర్పడుతుందని తెలిపారు. మంచి ఆలోచనలు చేసే వాళ్ల చుట్టూ మంచి వాళ్లే తోడవుతారు, చెడు ఆలోచనలు చేసే వాళ్ల చుట్టూ గొడ్డలి బ్యాచ్ జమ అవుతుందని అన్నారు. పార్టీ పదవులు మొదలుకుని టిక్కెట్ల కేటాయింపుల వరకు నిరంతరం సర్వేలు చేస్తున్నామన్నారు. ప్రజలు, కార్యకర్తల అభిప్రాయాలకు అనుగుణంగా నిర్ణయాలు తీసుకుంటున్నామని తెలిపారు.ప్రతి బూత్ లోనూ గతానికి మించి ఓట్లు రావాలి : ఓడిన స్థానంలోనే గెలిచిన లోకేశ్ మంగళగిరిలో చక్కగా పని చేస్తూ నియోజకవర్గాన్ని టీడీపీకి కంచుకోటగా మార్చారని చంద్రబాబు ప్రశంసించారు. రాష్ట్రంలోని ప్రతి బూత్ లోనూ గతానికి మించి ఓట్లు రావాలని సూచించారు. మద్యపానం నిషేధం చేస్తామని హామీ ఇచ్చి గొడ్డలి పార్టీ చేతులెత్తేసింది, సీపీఎస్ వారం రోజుల్లో రద్దు చేస్తామని పక్కన పెట్టేసిందని ఆరోపించారు. జాబ్ క్యాలెండర్ అమలు చేస్తామని గొడ్డలి పార్టీ మాట తప్పిందని గుర్తుచేశారు. ఇంతటితో ఆగకుండా వ్యవస్థలను విధ్వంసం చేసిందని మండిపడ్డారు. వాళ్లు చెప్పినవి చేయకపోగా మనం నిర్వహించిన డీఎస్సీ-2025పై బురద జల్లారని సీఎం ఆరోపించారు.గొడ్డలి పార్టీ ఆగడాలు శృతి మించితే : వివేకా హత్యపై ఎలా దుష్ప్రచారం చేసి లబ్ది పొందారో, డీఎస్సీ విషయంలోనూ దుష్ప్రచారంతో లబ్దిపొందాలనుకున్నారన్న ఆయన, దుష్ప్రచారం చేయడం, ఫేక్ రాజకీయాలు చేయడం గొడ్డలి పార్టీ విధానం, సిద్దాంతమని దుయ్యబట్టారు. అధికారంలో ఉన్నాం సహనం, ఓపిక అవసరమన్న చంద్రబాబు, కానీ గొడ్డలి పార్టీ ఆగడాలు శృతి మించితే వదిలి పెట్టమని హెచ్చరించారు.

# జగన్ హయాంలో ఎన్నో అరాచకాలు, అక్రమాలకు పాల్పడ్డారు



**ప్రకాశం, జూన్6 :** వైసీపీ అధినేత వైఎస్ జగన్ మోహన్ రెడ్డిపైఆంధ్రప్రదేశ్ హోంమంత్రి వంగలపూడి అనిత తీవ్ర ఆగ్రహం వ్యక్తం చేశారు. వైసీపీ హయాంలో ఎన్నో అరాచకాలు, అక్రమాలకు పాల్పడ్డారని ధ్వజమెత్తారు. జగన్ అండ్ కో చేసిన దాష్టీకాలను అందరూ గుర్తుకు తెచ్చుకోవాలని అన్నారు. జగన్ హయాంలో దళితులు ఎన్ని ఇబ్బందులు పడ్డారో అందరికీ తెలుసుని చెప్పుకొచ్చారు. తనపై, ఎమ్మెల్యే ఎంఎస్ రాజుపై కూడా అట్రాసిటీ కేసులు పెట్టారని ధ్వజమెత్తారు. ఈరోజుకు కూడా అట్రాసిటీ కేసుల గురించి కడప కోర్టుకు తిరుగుతున్నామని తెలిపారు.ప్రకాశం జిల్లాలోని కనిగిరిలో అంబేడ్కర్ విగ్రహాన్ని ఆవిష్కరించారు. ఈ కార్యక్రమంలో కేంద్రమంత్రి చిరాగ్ పాశ్వాన్, హోంమంత్రి అనిత పాల్గొన్నారు. ఈ సందర్భంగా అనిత మాట్లాడారు. అంబేడ్కర్ భావజాలం అందరికీ నరనరాల్లో లేకపోతే ఆయన చేసిన సేవ బూడిదలో పోసిన పన్నీరు అవుతుందని చెప్పుకొచ్చారు.వ ాట్లాడుతున్నారని.. కానీ లోకేశ్ పాదయాత్రలో పట్టుకున్న రాజ్యాంగం కనిపించలేదా అని ప్రశ్నించారు. పట్టుకునే లోకేశ్ పాదయాత్ర చేశారని హోంమంత్రి వంగలపూడి అనిత పేర్కొన్నారు.

# దేశ చిత్రపటంలో ఆంధ్రప్రదేశ్‌కు ప్రత్యేక గుర్తింపు



**మార్కాపురం, జూన్ 6:** కనిగిరిలో అంబేద్కర్ కాంస్య విగ్రహాన్ని కేంద్ర మంత్రి చిరాగ్ పాశ్వాన్ ఆవిష్కరించారు. ఈ సందర్భంగా కేంద్ర మంత్రి మాట్లాడుతూ.. అంబేద్కర్ విగ్రహం ఆవిష్కరణకు రావడం సంతోషంగా ఉందన్నారు. కనిగిరి ప్రజలందరూ కలిసి అంబేద్కర్ విగ్రహం పెట్టడం అభినందనీయమని అన్నారు. అంబేద్కర్ ఆశయాలు అందరికీ ఆదర్శం కావాలని సూచించారు. దేశంలో చాలా పార్టీలు అంబేద్కర్ పేరు వాడుకుంటున్నాయని.. కానీ అంబేద్కర్ ఆశయాలను అనుసరి ంచడం లేదని తెలిపారు. కాంగ్రెస్ పార్టీ నాయకులు అంబేద్కర్ ఫొటో జేబులో పెట్టుకుం టున్నారు కానీ.. ఆయన సిద్ధాంతాలకు వ్యతిరేకంగా పని చేస్తున్నారని విమర్శించారు. 'నా తండ్రి రామ్ విలాస్ పాశ్వాన్.. అంబేద్కర్ ఆశయ సాధన కోసం పని చేశారు. ప్రధాని నరేంద్ర మోదీ కూడా అంబేద్కర్ సిద్ధాంతాన్ని పాటిస్తున్నారు' అని చెప్పారు.గతంలో ఉన్న కాంగ్రెస్ ప్రభుత్వంలో దళితులకు న్యాయం జరగలేదని కేంద్ర మంత్రి వ్యాఖ్యానించారు. ఏ దళితుడికీ అన్యాయం జరగకుండా ఎన్డీయే ప్రభుత్వం పని చేస్తోందన్నారు. ఆంధ్రప్రదేశ్ అభివృద్ధిలో దూసుకుపోతోందని కేంద్ర మంత్రి అన్నారు. దేశ చిత్రపటంలో ఆంధ్రప్రదేశ్‌కు ప్రత్యేక గుర్తింపు ఉందన్నారు. ఏపీలో మహిళల రక్షణకు సీఎం చంద్రబాబు, హోం మినిస్టర్ అనిత ప్రత్యేక చర్యలు తీసుకుంటున్నారని చిరాగ్ పాశ్వాన్ పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో హోం మంత్రి అనిత, మంత్రి బాలవీరాంజనేయ స్వామి, కనిగిరి టీడీపీ ఎమ్మెల్యే ఉగ్ర నరసింహారెడ్డి, ఎంపీ మాగుంట శ్రీనివాసులు రెడ్డి, ఎంఎస్ రాజు, బీఎన్ విజయ్ కుమార్, కందుల నారాయణరెడ్డి, అశోక్ రెడ్డి, మారిటైం బోర్డు చైర్మన్ దామచర్ల సత్య, టూరిజం కార్పొరేషన్ చైర్మన్ బాలాజీ, ఒడా చైర్మన్ రియాజ్ పాల్గొన్నారు.

# ఏపీకి జాతీయస్థాయిలో అరుదైన గౌరవం - 'ఇండియా టుడే' నేషనల్ సర్వేలో రాష్ట్ర పర్యాటకానికి అవార్డు



**అమరావతి, జూన్ 6:** రాష్ట్రంలో పర్యాటక రంగానికి కూటమి ప్రభుత్వం పెద్దపీట వేస్తోంది. ఉన్న అవకాశాలు అందిపుచ్చుకోవడంతో పాటు కొత్త అవకాశాలు సృష్టించుకోవడం, అభివృద్ధి వైపు అడుగులు వేయ డమనే విధానాన్ని అనుసరిస్తోంది. ఏపీకి సహజంగా ఉన్న అను కూలతల్ని ఆదాయ వనరులుగా మార్చుకోవటంపై ఫోకస్ పెట్టిం ది. ఈ క్రమంలోనే పెట్టుబడుల ఆకర్షణ, నూతన ప్రాంతాలకు ప్రాచుర్యం, మౌలిక వసతులపై దృష్టి సారించి అందు కనుగుణంగా చర్యలు తీసుకుంటోంది. దీంతో ఇవి మంచి సత్ఫలితాలనిస్తున్నాయి.ఈ క్రమంలోనే ఏపీ పర్యాటక రంగానికి మరో జాతీయ స్థాయి అరుదైన గౌరవం లభించింది. 'ఇండియా టుడే' నేషనల్ సర్వేలో దేశంలోనే నంబర్-1 రూట్‌గా విశాఖ -అరకు విస్టాడోమ్ రైలు ప్రయాణం నిలిచింది. 'ఇండియన్ రూట్స్' ఎడిటర్స్ ఛాయిస్ విభాగంలో విస్టాడోమ్ రైలు అగ్రస్థానంలో ఉంది. ఈ మేరకు జూన్ 15న గోవాలో ప్రతిష్టాత్మక 'ఇండియా టుడే టూరిజం సమ్మిట్ అండ్ అవార్డ్స్ - 2026' ప్రదానోత్సవం జరుగనుంది. ఈ నేపథ్యంలోనే ఏపీ తరఫున అవార్డు అందుకోవాల్సిందిగా పర్యాటక శాఖ మంత్రి కందుల దుర్గేష్‌కు 'ఇండియా టుడే' అధికారికంగా ఆహ్వానించింది. దేశంలో టూరిజం రంగాన్ని మరింత బలోపేతం చేయడంపై కీలక సెషన్లలో దుర్గేష్ పాల్గొననున్నారు.రాష్ట్రానికి జాతీయ స్థాయి అవార్డు రావడంపై కందుల దుర్గేష్ హర్షం వ్యక్తం చేశారు. గోవా వేదికగా జూన్ 15న ప్రతిష్టాత్మక అవార్డును అందుకోనున్నట్లు వెల్లడించారు. ఈ అవార్డుతో ఏపీ పర్యాటక రంగానికి మరింత అంతర్జాతీయ గుర్తింపు రానుందని తెలిపారు. తద్వారా రాబోయే రోజుల్లో రాష్ట్రానికి సందర్శకుల తాకిడిని, టూరిజం అభివృద్ధిని మరింత ముందుకు తీసుకెళు ్తుందని దుర్గేష్ ఆశాభావం వ్యక్తంచేశారు. మరోవైపు తూర్పు కనుమల అందాలు, గుహలు, పచ్చని లోయల గుండా సాగే విశాఖ-అరకు విస్టాడోమ్ రైలు ప్రయాణానికి జాతీయ స్థాయిలో ఈ గుర్తింపు రావడం పట్ల పర్యాటక శాఖ హర్షం వ్యక్తం చేసింది.ఆంధ్రా ఊటీగా అరకు ప్రఖ్యాతి గాంచింది. ఎటుచూసినా పచ్చని చెట్లు, కాఫీ తోటల సుగంధాలు, ప్రకృతి సోయగాలు మదని కట్టిపడేస్తాయి. ఈ ప్రాంత సందర్శనతో పాటు అక్కడికి చేరుకునే ప్రయాణమూ సందర్శకులకు మరచిపోలేని అనుభూతినిస్తుంది. విశాఖపట్నం-అరకు-కిరండూల్ రైలు మార్గంలో విజయనగరం జిల్లా శృంగవరపుకోట నుంచి సుమారు అరవై కిలోమీటర్ల దూరంలో అరకు ఉంటుంది. అక్కడికి వెళ్లే వరకు అడుగడుగునా కనిపించే ప్రకృతి అందాలు పర్యాటకులను కట్టిపడేస్తాయి. 2.30 గంటలకు పైగా పట్టే ప్రయాణం అందమైన అనుభూతినిస్తుంది. ముఖ్యంగా వర్షాకాలం, చలికాలంలో మహదానందమే.ఏపీలోనే మొదటిసారి 2017 ఏప్రిల్‌లో అరకు పర్యాటకానికి ప్రత్యేక ఆకర్షణగా విస్టాడోమ్ (అద్దాల బోగీలు)లను రైల్వేశాఖ ఏర్పాటు చేసింది. అరకు వెళ్లే కిరండూల్ ప్యాసింజర్‌కి చివరన మూడు బోగీలు ఉంటాయి. ఇందులో కూర్చొని ప్రయాణిస్తున్నప్పుడు శృంగవరపుకోట-అరకు మధ్య ఉన్న 52 గుహల్లోంచి రైలు వెళ్తున్నప్పుడు ఓ మధురానుభూతి లోనవుతాం. కొండలు, జలపాతాలు, భారీ వృక్షాలు, లోయలు, ప్రకృతి అందాలు మనల్ని కట్టిపడేస్తాయి. అధునాతన సౌకర్యాలు విస్టాడోమ్ సొంతం. పూర్తి ఎయిర్ కండిషన్ ఉంటడటంతో పాటు ఒక్కోదాంట్లో 44 సీట్లు ఉం ాయి. ఇవి 360 డిగ్రీల్లో తిరుగుతాయి. బోగీ పైన, రెండు వైపులా భారీ అద్దాలు ఉంటాయి. ఏ సీట్లో కూర్చొని చూసినా ప్రకృతిని తనివి తీరా ఆస్వాదించొచ్చు. ప్రతీ కోచ్ వెనుక భారీ అద్దం ఉంటుంది.

నిజాయితీ - నిష్పక్షికత
వార్తలు
దిన పత్రిక

ఆదివారం, జూన్ 07, 2026



# 'కశ్మీర్ ఎప్పటికీ భారత్‌లో అంతర్భాగమే'- ఐరాసలో పాక్‌కు ఇండియా స్ట్రాంగ్ కౌంటర్

**జమ్మూకశ్మీర్ :** ఐక్యరాజ్యసమితి (ఐరాస) జనరల్ అసెంబ్లీ సమావేశాల్లో జమ్మూకశ్మీర్ అంశాన్ని ప్రస్తావించిన పాకిస్థాన్‌కు భారత్ గట్టిగా కౌంటర్ ఇచ్చింది. భారత్‌కు చెందిన అంతర్గత వ్యవహారాన్ని అంతర్జాతీయ వేదికపై లేవనెత్తడం అనవసరమని, అబద్ధపు కథనాలు, పక్షపాతపూరిత ప్రచారాలకు ఐరాస వేదికలను ఉపయోగించవద్దని హెచ్చరించింది. ఈ మేరకు ఐరాసలో భారత శాశ్వత ప్రతినిధి పర్వతనేని హరీశ్ పాకిస్థాన్‌పై తీవ్రస్థాయిలో స్పందించారు. ఐరాస భద్రతా మండలి వార్షిక నివేదికపై జనరల్ అసెంబ్లీలో జరిగిన చర్చ సందర్భంగా పాకిస్థాన్ శాశ్వత ప్రతినిధి అసీమ్ ఇఫ్తిఖార్ అహ్మద్ జమ్మూకశ్మీర్ అంశాన్ని ప్రస్తావించారు. దీనిపై వెంటనే స్పందించిన భారత ప్రతినిధి హరీశ్ జమ్మూకశ్మీర్‌కు సంబంధించిన అన్ని విషయాలు పూర్తిగా భారత్‌లోని అంతర్గత వ్యవహారాలేనని స్పష్టం చేశారు. "జమ్మూకశ్మీర్ భారతదేశానికి అంతర్భాగం. అది గతంలోనూ భారత్‌లో భాగమే, ప్రస్తుతం కూడా అలాగే ఉంది, భవిష్యత్తులోనూ అలాగే ఉంటుంది. దీనికి విరుద్ధంగా చేసే ఎలాంటి వాదనలు ఆధారరహితమైనవి. అవి చారిత్రక వాస్తవాలకు పూర్తిగా విరుద్ధం" అని హరీశ్ తేల్చిచెప్పారు. పాకిస్థాన్ తరచూ చేసే అబద్ధపు ప్రచారాలు,




ఖాళీ ఆరోపణలు ఈ వాస్తవాన్ని ఏమాత్రం మార్చలేవని పేర్కొన్నారు. భద్రతా మండలి సభ్యత్వం అనేది ఒక గొప్ప బాధ్యతపాకిస్థాన్ ఐరాస వేదికలను తన రాజకీయ ప్రయోజనాల కోసం వినియోగించడం అలవాటుగా మార్చుకుందని హరీశ్ విమర్శించారు. 'పాకిస్థాన్ ఈ ప్రతిష్ఠాత్మక వేదికను కూడా వదిలిపెట్టకుండా తన విభజన రాజకీయాలకు ఉపయోగించుకోవడం దురదృష్టకరం. భద్రతా మండలిలో సభ్యత్వాన్ని తప్పుడు కథనాలు ప్రచారం చేయడానికి, ఇతర దేశాల అంతర్గత వ్యవహారాల్లో జోక్యం చేసుకోవడానికి ఉపయోగించరాదు' అని హెచ్చరించారు. ప్రస్తుతం పాకిస్థాన్ ఐరాస భద్రతా మండలిలో తాత్కాలిక (నాన్-పర్మినెంట్) సభ్యదేశంగా కొనసాగుతోంది. ఈ నేపథ్యంలో హరీశ్ మాట్లాడుతూ, భద్రతా మండలి సభ్యత్వం అనేది ఒక గొప్ప బాధ్యత అని గుర్తు చేశారు. 'భద్రతా మండలిలో సభ్యదేశంగా ఉండటం అంటే ప్రపంచ శాంతి, భద్రత పరిరక్షణలో కీలక పాత్ర పోషించడం. అలాంటి స్థానాన్ని పక్షపాతపూరిత, తప్పుడు ప్రచారాలకు వేదికగా మార్చడం బాధ్యతారాహిత్యం' అని వ్యాఖ్యానించారు. పాకిస్థాన్ భద్రతా మండలిలో ఉన్న సమయంలో పలు తప్పుదారి పట్టించే పత్రాలు, సమాచారాలను కూడా చలామణి చేసిందని హరీశ్ ఆరోపించారు. ఇవన్నీ అంతర్జాతీయ సహకారానికి దోహదపడే చర్యలు కాకుండా ప్రతికూల ప్రభావం చూపే ప్రయత్నాలేనని పేర్కొన్నారు. ఇదే సందర్భంగా ఐరాస భద్రతా మండలి సంస్కరణల అవసరాన్ని కూడా భారత్ మరోసారి ప్రస్తావించింది. ప్రస్తుతం భద్రతా మండలి నిర్మాణం 1945 నాటి భౌగోళిక-రాజకీయ పరిస్థితులను ప్రతిబింబిస్తోందని హరీశ్ అన్నారు. ప్రపంచ పరిస్థితులు మారిపోయిన నేపథ్యంలో మండలి నిర్మాణంలో కూడా మార్పులు అవసరమని అభిప్రాయపడ్డారు. 1960 దశకంలో భద్రతా మండలిలో తాత్కాలిక సభ్యదేశాల సంఖ్య పెంచినా, మండలి పనితీరులో ఎలాంటి మౌలిక మార్పుభద్రత పరిరక్షణలో కీలక పాత్ర రాలేదని ఆయన పేర్కొన్నారు. సమర్థవంతమైన సంస్కరణల కోసం శాశ్వత, తాత్కాలిక సభ్యదేశాల సంఖ్య రెండింటినీ పెంచాల్సిన అవసరం ఉందని స్పష్టం చేశారు. భారత్, బ్రెజిల్, జర్మనీ, జపాన్‌లతో కూడిన జీ-4 దేశాలు భద్రతా మండలి విస్తరణకు మద్దతు తెలుపుతున్నాయి. ప్రస్తుతం 15 సభ్యులతో ఉన్న మండలిని 25 లేదా 26 సభ్యులకు పెంచాలని అవి ప్రతిపాదిస్తున్నాయి. ఇందులో శాశ్వత సభ్యుల సంఖ్యను కూడా పెంచాలని భారత్ సహా జీ-4 దేశాలు డిమాండ్ చేస్తున్నాయి. ప్రస్తుతం ఐరాస భద్రతా మండలిలో అమెరికా, రష్యా, చైనా, బ్రిటన్, ఫ్రాన్స్ దేశాలు శాశ్వత సభ్యులుగా ఉన్నాయి. మిగిలిన 10 దేశాలు రెండేళ్ల కాలానికి తాత్కాలిక సభ్యులుగా ఎన్నికవుతాయి. భారత్ చివరిసారిగా 2021-22 మధ్యకాలంలో భద్రతా మండలిలో తాత్కాలిక సభ్యదేశంగా సేవలందించింది. కాగా, పాకిస్థాన్ ప్రస్తుత తాత్కాలిక సభ్యత్వ కాలం ఈ ఏడాదితో ముగియనుంది.

# ధర్మేంద్ర ప్రధాన్ రాజీనామా డిమాండ్‌తో.. ముగిసిన సీజేపీ నిరసన

**న్యూఢిల్లీ:** ప్రవేశ పరీక్షలు, రిక్రూట్మెంట్ పరీక్షల్లో జరిగిన అవకతవకలకు బాధ్యత వహిస్తూ కేంద్ర విద్యాశాఖ మంత్రి ధర్మేంద్ర ప్రధాన్ రాజీనామా చేయాలని, విద్యార్థులు ఎదుర్కొంటున్న కష్టనష్టాలను పరిష్కరించేందుకు ప్రస్తుత విద్యా వ్యవస్థను సంస్కరించాలని కాక్రోచ్ జనతా పార్టీ డిమాండ్ చేసింది. తమ డిమాండ్లను ప్రభుత్వం దృష్టికి తెచ్చేందుకు ఢిల్లీలోని జంతర్ మంతర్ వద్ద సీజేపీ శనివారంనాడు భారీ నిరసన ప్రదర్శన నిర్వహించింది. సీజేపీ వ్యవస్థాపకుడు అభిజీత్ దీప్కే ఈ నిరసనలకు నాయకత్వం వహించగా, ప్రముఖ విద్యావేత్త, యాక్టివిస్ట్ సోనమ్ వాంగ్‌చుక్, పార్టీ మద్దతుదారులు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు. ఇది సుదీర్ఘ పోరాటమని, ధర్మేంద్ర ప్రధాన్ రాజీనామా డిమాండ్ ఆరంభం మాత్రమేనని సీజేపీ స్పష్టం చేసింది. ఇంకెందరు బలికావాలి సీజేపీ మద్దతుదారులను ఉద్దేశించి అభిజీత్ దీప్కే మాట్లాడుతూ, ధర్మేంద్ర ప్రధాన్ రాజీనామా చేసేంత వరకూ నిరసనలు కొనసాగుతాయని ప్రకటించారు. ఇంకెంతమంది విద్యార్థులు ఆత్మహత్యలు చేసుకునేంత వరకూ అధికారులు వేచిచూస్తారని నిలదీశారు. తమ డిమాండ్ల నెరవేరేంత వరకూ ఈ ఉద్యమం కొనసాగుతుందన్నారు. నిరసనలకు దిగితే జైలులో పెడతారేమోనని తన తల్లి భయపడినట్టు దీప్కే చెప్పారు. 'తమ పిల్లలు ప్రభుత్వానికి వ్యతిరేకంగా గళం విప్పితే ఏమవుతుందోనన్న



భయం ఈ దేశంలోని ప్రతి తల్లికి ఉంది. ఈ ప్రభుత్వానికి భయపడి ఎంతకాలం బతకాలి?' అని ఆయన ప్రశ్నించారు. ధర్మేంద్ర ప్రధాన్‌ను తొలగించాలని నెలరోజుల నుంచి డిమాండ్ చేస్తున్నప్పటికీ చర్యలు తీసుకోవడం లేదని, దీనికి బదులు ఇతర అంశాలపైనే వాళ్లు దృష్టి పెట్టారని అన్నారు. సీజేపీ అకౌంట్లు హ్యాక్ చేయడం, పోస్టులు డిలీట్ చేయడం చేస్తున్నారని చెప్పారు. పోస్టులను డిలీట్ చేయవచ్చు కానీ, తమను ఏమార్చలేరని అన్నారు. పేపర్ లీక్‌లు, విద్యావ్యవస్థలో తప్పిదాల కారణంగా ప్రాణాలు కోల్పోయిన విద్యార్థుల పేర్లను ఆయన చదివి వినిపించారు. విద్యార్థుల మృతికి సీజేపీ సంతాపం ప్రకటించింది. జంతర్‌మంతర్ నిరసనల్లో పాల్గొనేందుకు ఆయన అమెరికాలోని బోస్టన్ నుంచి ఢిల్లీకి వచ్చారు. డాక్టర్ బీఆర్ అంబేద్కర్ జీవిత చరిత్రను చేత్తో పట్టుకుని కనిపించారు.

# జడ్ ప్లస్ సెక్యూరిటీ ఉపసంహరణ.. లాలూ ఇంటి ముందు కార్యకర్తల కాపలా



**బిహార్:** రాజకీయాల్లో ఆసక్తికర పరిణామం చోటు చేసుకుంది. ఆర్జేడీ అధినేత లాలూ ప్రసాద్ యాదవ్, మాజీ ముఖ్యమంత్రి రబ్రీదేవికి కల్పిస్తున్న జడ్ ప్లస్ సెక్యూరిటీని రాష్ట్ర ప్రభుత్వం ఉపసంహరించుకున్న సంగతి తెలిసిందే. జడ్ ప్లస్ సెక్యూరిటీని ఉపసంహరించుకున్న రాష్ట్ర ప్రభుత్వం బిహార్ స్పెషల్ ఆర్మ్‌డ్ ఫోర్సెస్‌తో భద్రత కల్పించింది రాష్ట్ర ప్రభుత్వం పంపించిన ఆర్మ్‌డ్ ఫోర్స్ సిబ్బందిని లాలూ, రబ్రీదేవి శనివారం వెనక్కి పంపించేశారు. లాలూ నివాసం ముందు ఆర్జేడీ కార్యకర్తలు కర్రలు పట్టుకుని కాపలా కాశారు. లాలూ కుమారుడు, బిహార్ అసెంబ్లీ ప్రతిపక్ష నాయకుడైన తేజస్వి యాదవ్ కూడా తన వై-కేటగిరీ భద్రతను వెనక్కి పంపించారు. కాగా, భద్రతా ఏర్పాట్ల పునఃసమీక్షలో భాగంగా పలువురు విఐపీల సెక్యూరిటీ కేటగిరీల్లో మార్పులు చేసినట్లు అధికారులు తెలిపారు

# ఢిల్లీలో కాక్రోచ్ పార్టీ నిరసనకు పోలీసుల అనుమతి

**ఢిల్లీ:** దేశ విద్యా వ్యవస్థ వైఫల్యాలు, నీట్ పరీక్ష, సీబీఎస్ఈ ఫలితాలపై కాక్రోచ్ జనతా పార్టీ భారీ నిరసన కార్యక్రమానికి పిలుపునిచ్చింది. శనివారం జంతర్‌మంతర్ వద్ద నిర్వహిస్తున్న ఈ నిరసన కార్యక్రమానికి పోలీసుల అనుమతి కూడా లభించినట్లు సీజేపీ తెలిపింది. మరోవైపు సీజేపీ వ్యవస్థాపకుడు అభిజీత్ ఇప్పటికే దిల్లీకి చేరుకున్నారు. శాంతియుతంగా, క్రమశిక్షణతో ఈ ఆందోళన చేపట్టాలని మద్దతుదారులను కోరారు. నిరసనకు వచ్చేవారు ఒక పుస్తకం, జాతీయ జెండా తీసుకురావాలని సూచించారు. ఈ మేరకు ఎక్స్‌లో పోస్ట్ చేశారు. జంతర్ మంతర్ వద్ద అందరినీ కలుసుకోవాలని ఎదురుచూస్తున్నానని అభిజీత్ దీప్కే పేర్కొన్నారు. ఈ ఉద్యమం ప్రేమ, శాంతి, రాజ్యాంగబద్ధ విలువల ఆధారంగా కొనసాగాలని తెలిపారు. నిరసనలో పాల్గొనే వారు పోలీసు సిబ్బందికి పూలు అందించి కృతజ్ఞతలు తెలియజేయాలని సూచించారు. ఉద్యమం హింసాత్మకంగా కాకుండా ప్రజాస్వామ్య పద్ధతుల్లో కొనసాగాలని, ప్రతి ఒక్కరూ సంయమనంతో వ్యవహరించాలని ఆయన పిలుపునిచ్చారు. అరెస్టు చేస్తే దీక్ష : సోనమ్ వాంగ్‌చుక్ప్రముఖ సామాజిక కార్యకర్త సోనమ్ వాంగ్?చుక్ కూడా ఈ ఉద్యమానికి మద్దతు ప్రకటించారు. దిప్కేను



అరెస్టు చేస్తే తాను ఆరు వారాలపాటు నిరాహార దీక్ష చేపడతానని తెలిపారు. నిరసనలో పాల్గొనే యువత శాంతియుతంగా వ్యవహరించాలని, అధికారులతో సహకరించాలని ఆయన సూచించారు. నీటి సీసాలు, మొబైల్ ఫోన్లు వంటి అవసరమైన వస్తువులనే వెంట తీసుకురావాలని చెప్పారు. పూలు తీసుకురావాలని కూడా ప్రోత్సహించారు. అలాగే ఎవరైనా ఆయుధాలు లేదా అనుమానాస్పద వస్తువులు తీసుకువస్తే వెంటనే పోలీసులకు సమాచారం ఇవ్వాలని సూచించారు. వెయ్యికి పైగా పోలీసుల మోహరింపునిరసన నేపథ్యంలో జాతీయ రాజధాని దిల్లీలో భద్రతను కట్టుదిట్టం చేశారు. జంతర్ మంతర్ పరిసరాలతో పాటు ఇందిరాగాంధీ అంతర్జాతీయ విమానాశ్రయం సహా సరిహద్దు ప్రవేశ మార్గాలు, కీలక ప్రాంతాల్లో అదనపు భద్రతా సిబ్బందిని మోహరించారు. శాంతి భద్రతలకు విఘాతం కలగకుండా వెయ్యి మందికి పైగా పోలీసులను రంగంలోకి దించారు. అయితే పోలీసులకు నిరసన నిర్వహణకు సంబంధించి అధికారిక అనుమతి అభ్యర్థన అందలేదని అధికారులు తెలిపారు. అయినప్పటికీ సామాజిక మాధ్యమాల పర్యవేక్షణతో పాటు ఇతర సమాచార ఆధారాలపై ముందస్తు జాగ్రత్త చర్యలు చేపట్టినట్లు వెల్లడించారు. రీక్షల్లో అక్రమాలపై సీజేపీ ఉద్యమంసీజేపీ ప్రధానంగా వివిధ పోటీ పరీక్షలు, నియామక ప్రక్రియల్లో జరిగినట్లు ఆరోపణలు ఎదుర్కొంటున్న అవకతవకలపై నిరసన వ్యక్తం చేస్తోంది. ముఖ్యంగా నీట్, సీబీఎస్ఈ నిర్వహించే పరీక్షలు, సీయూఈటీ, ఎస్ఎస్‌సీ పరీక్షల పారదర్శకతపై ప్రశ్నలు లేవనెత్తుతోంది. అంతేకాకుండా కేంద్ర విద్యాశాఖ మంత్రి ధర్మేంద్ర ప్రధాన్ రాజీనామా చేయాలని కూడా ఈ సంస్థ డిమాండ్ చేస్తోంది. అమెరికా నుంచి ఇటీవల భారత్‌కు తిరిగి వచ్చిన దీప్కే, ఈ ఉద్యమాన్ని రాజ్యాంగబద్ధమైన శాంతియుత ప్రజా ఉద్యమంగా అభివర్ణించారు. సోషల్ మీడియాలో విస్తృత మద్దతు పొందిన అనంతరం జంతర్‌మంతర్ వద్ద నిర్వహించనున్న ఈ కార్యక్రమం సీజేపీకి తొలి పెద్ద భౌతిక నిరసనగా భావిస్తున్నారు. గత నెలలో ఓ కేసు విచారణ సందర్భంగా కొంత మందిని బొద్దింకలతో పోల్చుతూ సుప్రీంకోర్టు ప్రధాన న్యాయమూర్తి జస్టిస్ సూర్యకాంత్ చేసిన వ్యాఖ్యలు నేపథ్యంలో ఈ సీజేపీ పుట్టుకొచ్చింది. సటైరికల్‌గా కాక్రోచ్ జనతా పార్టీ అనే పేరుతో అభిజీత్ దీప్కే ఆన్?లైన్ కార్యక్రమాన్ని ప్రారంభించారు. దీనికి సోషల్? మీడియా వేదికగా భారీగా మద్దతు లభించింది. తొలిసారిగా ఈ సంస్థ భౌతిక నిరసన కార్యక్రమంగా చేపడుతుంది. ఈ నేపథ్యంలో శాంతి యుతంగా, ప్రజాస్వామ్యబద్ధంగా ఉద్యమాన్ని కొనసాగించాలని దిప్కే మరోసారి తన మద్దతుదారులకు విజ్ఞప్తి చేశారు. మరోవైపు పోలీసులు కూడా భారీ ఏర్పాట్లు చేశారు. దీంతో ఈ ఆందోళన కార్యక్రమం శాంతియుతంగా సాగుతుందా లేదా అన్నది ఆసక్తికరంగా మారింది.

# మోదీ ఎలాంటి భారత్‌ను నిర్మించాలనుకుంటున్నారు

ప్రధాని నరేంద్ర మోదీ నాయకత్వంలోని కేంద్ర ప్రభుత్వంపై కాంగ్రెస్ పార్టీ తీవ్ర స్థాయిలో విమర్శలు గుప్పించింది. దేశంలోని అన్ని వర్గాల ప్రజల హక్కులు, ప్రయోజనాలు దెబ్బతింటున్నాయని ఆరోపించిన కాంగ్రెస్, అసలు మోదీ ఎలాంటి భారత్‌ను నిర్మించాలనుకుంటున్నారంటూ ప్రశ్నించింది. మహిళలు, రైతులు, పేదలు, దళితులు, ఆదివాసీలు, విద్యార్థులు సహా సమాజంలోని ప్రతి వర్గం ప్రభుత్వ విధానాల వల్ల నష్టపోతోందని ఆరోపించింది. ప్రాథమిక సూత్రాలను పక్కనపెట్టి!ఈ మేరకు కాంగ్రెస్ పార్టీ తన అధికారిక ఎక్స్?లో ఖర్గే పాత ప్రసంగానికి సంబంధించిన ఓ వీడియోను పంచుకుంది. ఆ వీడియోలో రాజ్యసభలో మాట్లాడుతున్న ఖర్గే, కేంద్ర ప్రభుత్వం రాజ్యాంగ విలువలను విస్మరిస్తోందని ఆరోపించారు. సమానత్వం, సామాజిక



న్యాయం వంటి ప్రాథమిక సూత్రాలను పక్కన పెట్టి దేశాన్ని ముందుకు తీసుకెళ్లే ప్రయత్నం జరుగుతోందని ఆయన విమర్శించారు. 'మీరు ఎలాంటి భారత్‌ను నిర్మించాలనుకుంటున్నారు ప్రజల పన్నుల డబ్బుతో అనేక పథకాలు ప్రారంభించి ప్రచారం చేయడం ద్వారా కొంత కాలం ప్రజలను మభ్యపెట్టవచ్చు. కానీ మహిళలు, రైతులు, పేదలు, దళితులు, ఆదివాసీలు, వెనుకబడిన వర్గాలు, విద్యార్థుల హక్కులను దెబ్బతీశారు. దీంతో వారు తీవ్ర అసంతృప్తికి గురయ్యారు" అని ఖర్గే పేర్కొన్నారు. అదే సమయంలో ఇటీవల పెట్రోల్, డీజిల్ ధరల పెంపుపై కూడా కాంగ్రెస్ కేంద్ర ప్రభుత్వాన్ని లక్ష్యంగా చేసుకుంది. లోక్‌సభలో ప్రతిపక్ష నాయకుడు రాహుల్ గాంధీ ఇంధన ధరల పెంపును తీవ్రంగా తప్పుబట్టారు. ఎన్నికల సమయంలో ధరలను నియంత్రించి, ఎన్నికలు ముగిసిన తర్వాత విడతల వారీగా ప్రజలపై భారం మోపుతున్నారని ఆయన ఆరోపించారు. ఆ అంశంపై ఎక్స్‌లో స్పందించిన రాహుల్ గాంధీ, "ద్రవ్యోల్బణ మోదీ మరోసారి దాడి చేశారు. పెట్రోల్, డీజిల్ ధరలను విడతల వారీగా పెంచుతూ ప్రజల జేబులను నిశ్శబ్దంగా ఖాళీ చేస్తున్నారు. దేశంపై ఆర్థిక తుపాన్ ముంచుకొస్తోందని నేను నెలలుగా హెచ్చరిస్తున్నా, ఆ సమయంలో మోదీజీ ఎన్నికల ప్రచారంలో బిజీగా ఉన్నారు. ఎన్నికలు ముగియగానే ఇంధన ధరలను భారీగా పెంచారు" అని విమర్శించారు. ఇకపై కూడా ధరల పెంపు కొనసాగుతుందని ఆయన ఆరోపించారు. మోదీ ప్రభుత్వానికి అలవాటు అయిపోయిందని రాహుల్ గాంధీ ఎద్దేవా చేశారు. కాంగ్రెస్ అధ్యక్షుడు మల్లికార్జున ఖర్గే కూడా ఇంధన ధరల పెంపుపై కేంద్ర ప్రభుత్వాన్ని నిలదీశారు. పెట్రోల్, డీజిల్ ధరల పెరుగుదల వల్ల కుటుంబాల నెలవారీ ఖర్చులు మరింత పెరుగుతున్నాయని ఆయన అన్నారు. ప్రతి ఇంధన ధరల పెంపు దేశ ఆర్థిక వ్యవస్థపై ప్రత్యక్ష ప్రభావం చూపుతుందని పేర్కొన్నారు.

# తమిళనాట బీజేపీకి వరుస షాక్‌లు.. సుమతి వెంకటేశ్ రాజీనామా




**చెన్నై, జూన్ 6:** తమిళనాడు భారతీయ జనతా పార్టీలో సంక్షోభం మరింత ముదురుతోంది. ఆ రాష్ట్ర మాజీ అధ్యక్షుడు కే అన్నామలై, రాష్ట్ర ఉపాధ్యక్షుడు కరు నాగరాజన్ పార్టీని వీడిన కొన్ని రోజుల్లోనే, మరో కీలక నేత పార్టీకి గుడ్‌బై చెప్పారు. తమిళనాడు బీజేపీ రాష్ట్ర కార్యదర్శి సుమతి వెంకటేశ్ తన పదవికి, పార్టీ ప్రాథమిక సభ్యత్వానికి రాజీనామా చేస్తున్నట్లు ప్రకటించారు. ఈ మేరకు ఆమె సోషల్ మీడియా వేదికగా ఒక సుదీర్ఘమైన భావోద్వేగ లేఖను పంచుకున్నారు. భారమైన హృదయంతో తప్పుకుంటున్నానని.. చాలా రోజులు ఆలోచించిన తర్వాతే తానీ కఠినమైన నిర్ణయం తీసుకున్నట్లు సుమతి వెంకటేశ్ తెలిపారు. తమిళనాడు బీజేపీ రాష్ట్ర కార్యదర్శి పదవికి రాజీనామా చేస్తూ, పార్టీతో తన అనుబంధాన్ని ముగిస్తున్నానని ఆమె తన రాజీనామా లేఖలో పేర్కొన్నారు. బీజేపీలో పనిచేయడం తనకు దక్కిన గొప్ప గౌరవంగా భావిస్తున్నానని కూడా సుమతి అన్నారు.

# పంజాబ్‌లో ఘోర రోడ్డుప్రమాదం.. 8మంది మృతి

**చండీగఢ్:** పంజాబ్‌లోని ఫిరోజ్‌పూర్-ఫాజిల్కా రహదారిపై శనివారం ఘోర రోడ్డుప్రమాదం చోటుచేసుకుంది. రెండు ట్రక్కులు ఎదురెదురుగా ఢీకొని 8మంది ప్రాణాలు కోల్పోగా.. 15మంది తీవ్రంగా గాయపడ్డారు. బాధితులంతా ఇటీవల మృతిచెందిన తమ బంధువు అస్థికలను నీటిలో కలిపేందుకు వెళ్తుండగా ఈ ఘోరం జరిగింది. ప్రమాదానికి గురైన వారిని జలాలాబాద్ వాసులుగా పోలీసులు గుర్తించారు. బాధితులు తమ బంధువు అస్థికలను తీసుకుని బియాస్‌లోని రాధా సోమీ డేరాకు శనివారం ఉదయం ప్రయాణం మట్నదలు పెట్టారు. సుమారు 25 మంది మహీంద్రా పికప్ వాహనంలో బయలుదేరారు. అయితే, వాహనం జంగవాలా గ్రామ సమీపానికి రాగానే ఎదురుగా వచ్చిన మరో ట్రక్కును ప్రమాదవశాత్తూ ఢీకొట్టింది. ఈ ప్రమాదంలో నలుగురు అక్కడికక్కడే మరణించగా.. మరో నలుగురు ఆస్పత్రిలో చికిత్సపొందుతూ



ప్రాణాలు కోల్పోయారు. సమాచారం అందుకున్న వెంటనే పోలీసులు, వైద్య సిబ్బంది ఘటనా స్థలానికి చేరుకున్నారు. గాయపడిన వారిని ఫిరోజ్‌పూర్‌లోని సివిల్ ఆస్పత్రికి తరలించారు. క్షతగాత్రుల్లో చాలా మంది పరిస్థితి విషమంగా ఉన్నట్లు తెలుస్తోంది. మృతుల సంఖ్య మరింత పెరిగే అవకాశం ఉందని సమాచారం. కుటుంబ సభ్యులు, బంధువుల మృతితో ప్రమాద స్థలం, ఆస్పత్రి ప్రాంగణంలో బాధితుల రోదనలు మిన్నంటాయి. మరోవైపు ఘటనపై కేసు నమోదు చేసిన దర్యాప్తు చేపట్టారు. ప్రమాదం జరిగిన తీరుపై ఆరా తీస్తున్నారు.

# అన్నామలై తర్వాత బీజేపీకి పలువురు అగ్రనేతలు గుడ్‌బై

**చెన్నై:** తమిళనాడు రాజకీయాల్లో సంచలన పరిణామాలు చోటుచేసుకుంటున్నాయి. మాజీ తమిళనాడు బీజేపీ అధ్యక్షుడు కె. అన్నామలై పార్టీకి రాజీనామా చేసిన తర్వాత రాష్ట్ర కమలదళంలో కలకలం రేగింది. అన్నామలై నిర్ణయానికి మద్దతుగా పలువురు కీలక నేతలు కూడా పార్టీకి గుడ్‌బై చెబుతుండటం బీజేపీకి పెద్ద ఎదురుదెబ్బగా మారింది. మరోవైపు ఆయన ప్రారంభించిన కొత్త రాజకీయ ఉద్యమానికి ప్రజల నుంచి అనూహ్య స్పందన లభిస్తుండటం రాష్ట్ర రాజకీయాల్లో కొత్త చర్చకు దారితీసింది. ఇటీవల బీజేపీ ప్రాథమిక సభ్యత్వానికి రాజీనామా చేసిన అన్నామలై, 'ఇదు నమ్మ ఇయక్కం' (ఇది మన ఉద్యమం) పేరుతో కొత్త రాజకీయ ఉద్యమాన్ని ప్రారంభించారు. శుక్రవారం అధికారికంగా ఉద్యమాన్ని ప్రారంభించిన కొద్ది గంటల్లోనే దీనికి భారీ స్పందన లభించింది. ఉద్యమం ప్రారంభమైన 10 గంటల్లోనే 10 లక్షల మంది వాలంటీర్లుగా నమోదు చేసుకున్నట్లు అన్నామలై వెల్లడించారు. ఈ విషయాన్ని ఆయన సామాజిక మాధ్యమం



ఎక్స్ వేదికగా ప్రకటించారు. 'మా ఉద్యమం ప్రారంభమైన కేవలం 10 గంటల్లోనే 10 లక్షల మంది వాలంటీర్లు నమోదు కావడం ఒక చారిత్రాత్మక ఘట్టం. మా ఆలోచనలపై, లక్ష్యాలపై ప్రజలు ఉంచిన విశ్వాసానికి ఇది నిదర్శనం' అని అన్నామలై పేర్కొన్నారు. ఉద్యమానికి మద్దతు తెలిపిన ప్రతి ఒక్కరికీ ఆయన కృతజ్ఞతలు తెలిపారు. అన్నామలై రాజీనామా తర్వాత తమిళనాడు బీజేపీలో అసంతృప్తి స్వరం మరింత బలంగా వినిపిస్తోంది. రాష్ట్ర ఉపాధ్యక్షుడు నాగరాజన్ తన పదవితో పాటు పార్టీ సభ్యత్వానికీ రాజీనామా చేశారు. అన్నామలైని ధైర్యవంతుడైన, చురుకైన నాయకుడిగా అభివర్ణించిన నాగరాజన్, ఆయన ప్రారంభించిన ఉద్యమానికి మద్దతుగా తాను ఈ ప్రకటించారు. నాగరాజన్‌తో పాటు రాష్ట్ర కార్యదర్శి సుమతి వెంకటేష్, బీజేపీ యువ మోర్చా రాష్ట్ర లీగల్ కన్వీనర్ అభిలాష్ గోపీనాథ్ తదితర నేతలు కూడా పార్టీకి రాజీనామాలు సమర్పించారు. మరికొందరు నాయకులు కూడా త్వరలో ఇదే బాటలో నడిచే అవకాశం ఉందని రాజకీయ వర్గాల్లో చర్చ జరుగుతోంది. దీంతో తమిళనాడు బీజేపీలో అంతర్గత సంక్షోభం మరింత తీవ్రరూపం దాల్చినట్లు కనిపిస్తోంది. ఇదిలా ఉండగా, అన్నామలై ఉద్యమ విజయాన్ని కోరుతూ ఆయన అనుచరులు ప్రత్యేక పూజలు నిర్వహిస్తున్నారు. కాంచీపురం లోని కామాక్షి అమ్మన్ ఆలయంలో బీజేపీ కార్యకర్తలు, మద్దతుదారులు ప్రత్యేక హోమాలు, పూజలు నిర్వహించి ఉద్యమం విజయవంతం కావాలని ప్రార్థించారు. ఈ కార్యక్రమాలకు పెద్ద సంఖ్యలో కార్యకర్తలు హాజరయ్యారు. అన్నామలై రాజీనామాను బీజేపీ జాతీయ అధ్యక్షుడు నితిన్ నబిన్ అధికారికంగా ఆమోదించారు. పార్టీకి పంపిన తన రాజీనామా లేఖలో అన్నామలై బీజేపీ అగ్రనేతలకు కృతజ్ఞతలు తెలిపారు. గత కొన్నేళ్లుగా తాను ప్రస్తావించిన సమస్యలు, అంశాలపై పార్టీ నాయకత్వం అందించిన సహకారానికి ధన్యవాదాలు తెలిపారు. అయితే తమిళనాడు విషయంలో తన అభిప్రాయాలు, పార్టీ అగ్రనేతల అభిప్రాయాలు భిన్నంగా ఉండటమే పార్టీని వీడటానికి ప్రధాన కారణమని ఆయన స్పష్టం చేశారు. సీనియర్ నాయకత్వంతో జరిగిన చర్చల అనంతరం తమ ఆలోచనలు ఒకే దిశలో లేవని తాను నిర్ధారణకు వచ్చినట్లు రాజీనామా లేఖలో పేర్కొన్నారు.

నిజాయితీ - నిష్పాక్షికత
వార్తలు
దిన పత్రిక
ఆదివారం ,
జూన్ 07, 2026

# రాహుల్, గిల్ సెంచరీల మోత..



## భారీ స్కోరు దిశగా భారత్..!

### అఫ్ఘాన్‌తో భారత్ ఏకైక టెస్టు

అఫ్ఘానిస్థాన్‌తో శనివారం ప్రారంభమైన ఏకైక టెస్టు తొలి రోజు ఆటలో టీమిండియా పూర్తి ఆధిపత్యం ప్రదర్శించింది. ముల్లాన్‌పూర్ వేదికగా జరుగుతున్న ఈ మ్యాచ్‌లో టాస్ గెలిచి బ్యాటింగ్ ఎంచుకున్న భారత్.. తొలి రోజు ముగిసేసరికి 3 వికెట్ల నష్టానికి 368 పరుగులు చేసింది. కేఎల్ రాహుల్, కెప్టెన్ శుభ్‌మన్ గిల్ శతకాలతో కదం తొక్కగా, యువ బ్యాటర్ సాయి సుదర్శన్ (81), రిషభ్ పంత్ (50 నాటౌట్) అర్ధసెంచరీలతో రాణించారు. అఫ్ఘాన్ బౌలర్లలో సలీమ్ సఫీ రెండు వికెట్లు పడగొట్టాడు. అఫ్ఘానిస్థాన్‌తో శనివారం ప్రారంభమైన ఏకైక టెస్టు మ్యాచ్ తొలి రోజు ఆటలో టీమిండియా ఆధిక్యం కనబరిచింది. న్యూచండీగఢ్‌లోని ముల్లాన్‌పూర్ వేదికగా జరుగుతున్న ఈ మ్యాచ్‌లో టాస్ గెలిచిన భారత కెప్టెన్ శుభ్‌మన్ గిల్ తొలుత బ్యాటింగ్ ఎంచుకున్నాడు. యశస్వి జైశ్వాల్‌తో పాటు కేఎల్ రాహుల్ ఇన్నింగ్స్ ప్రారంభించాడు. అయితే 32 బంతుల్లో 24 రన్స్ చేసిన తర్వాత జైశ్వాల్.. తొలి వికెట్‌గా వెనుదిరిగాడు. ఈ సమయంలో క్రీజులోకి వచ్చిన సాయి సుదర్శన్.. రాహుల్‌తో కలిసి కీలక భాగస్వామ్యం నెలకొల్పాడు .ఆడేది టెస్టు మ్యాచ్ అయినా.. సాయి సుదర్శన్ మాత్రం వేగంగా పరుగులు రాబట్టాడు. హాఫ్ సెంచరీ పూర్తి చేసుకుని.. సెంచరీ దిశగా అడుగులు వేశాడు. మరోవైపు కేఎల్ రాహుల్ కూడా ఈజీగా పరుగులు రాబట్టాడు. దీంతో స్కోరు బోర్డు పరుగులు పెట్టింది. ఈ క్రమంలోనే కేఎల్ రాహుల్ శతకం పూర్తి చేసుకున్నాడు.

అయితే అదే స్కోరు వద్ద అతడు క్యాచ్ ఔట్ అయ్యాడు. సాయి సుదర్శన్ 104 బంతుల్లో 81 రన్స్ చేసి పెవిలియన్ చేరిపోయాడు. రాహుల్, సుదర్శన్.. రెండో వికెట్‌కు 139 పరుగులు జోడించారు. ఆ తర్వాత స్కోరు బోర్డును ముందుకు తీసుకెళ్లే బాధ్యతను కెప్టెన్ శుభ్‌మన్ గిల్ , రిషభ్ పంత్ తీసుకున్నారు. ఈ క్రమంలోనే శుభ్‌మన్ గిల్.. తన టెస్ట్ కెరీర్‌లో మరో శతకాన్ని పూర్తి చేశాడు. మరోవైపు రిషభ్ పంత్ కూడా ధాటిగా బ్యాటింగ్ చేసి.. అర్ధశ తకాన్ని పూర్తి చేసుకున్నాడు. దీంతో తొలి రోజు ఆట ముగిసే సమయానికి భారత్.. 85 ఓవర్లలో 3 వికెట్ల నష్టానికి 368 పరుగులతో నిలిచింది. ప్రస్తుతం క్రీజులో శు భ్‌మన్ గిల్ (143 బంతుల్లో 103 రన్స్), రిషభ్ పంత్ (70 బంతుల్లో 50 రన్స్) ఉన్నారు. అఫ్ఘా నిస్థాన్ బౌలర్లలో మహమ్మద్ సలీమ్ సఫీ రెండు వికెట్లు తీశాడు. రెహ్మాన్ షరీఫ్ ఒక వికెట్ పడగొట్టారు. టీమిండియా రెండో రోజు ఆటలో 500 రన్స్ మార్కు ను చేరుకుని.. ఇన్నింగ్స్‌ను డిక్లేర్ చేసే అవకాశం ఉంది.



# సచిన్ రికార్డు బ్రేక్ చేసిన వైభవ్

ఐపీఎల్ 2026లో రికార్డుల మోత మోగించిన 15 ఏళ్ల యువ సంచలనం వైభవ్ సూర్యవంశీకి జాతీయ జట్టు నుంచి తొలిసారి పిలుపు వచ్చింది. ఐర్లాండ్, ఇంగ్లాండ్ టీ20 సిరీస్‌ల కోసం ప్రకటించిన భారత జట్టులో అతడికి చోటు దక్కింది. 15 ఏళ్ల 70 రోజుల వయసులోనే ఎంపికై సచిన్ టెండూల్కర్ రికార్డును వైభవ్ బ్రేక్ చేశాడు. ఐపీఎల్‌లో 776 పరుగులు, 72 సిక్సర్లతో ఆరెంజ్ క్యాప్, మోస్ట్ వాల్యుబుల్ ప్లేయర్ అవార్డులను గెలుచుకుని, సెలక్టర్లు కచ్చితంగా ఎంపిక చేయాల్సిన పరిస్థితిని అతడు కల్పించాడు. 15 ఏళ్ల వయసులోనే ఐపీఎల్‌లో రికార్డుల బూజు దులిపిన వైభవ్ సూర్యవంశీకి జాతీయ జట్టు నుంచి పిలుపు అందింది. ఐర్లాండ్, ఇంగ్లాండ్‌తో త్వరలో జరగనున్న టీ20 సిరీస్ కోసం భారత సెలక్షన్ కమిటీ శనివారం జట్లను ప్రకటించింది. ఇందులో వైభవ్ సూర్యవంశీకి చోటు దక్కింది. తన ప్రదర్శనతో జట్టులో ఎంపిక చేయక తప్పని పరిస్థితిని వైభవ్ కలిగించాడని చీఫ్ సెలక్టర్ అజిత్ అగార్కర్ వెల్లడించాడు. అయితే భారత జట్టు నుంచి తొలిసారి పిలుపు అందుకోవడం ద్వారా.. వైభవ్ సూర్యవంశీ రికార్డు క్రియేట్ చేశాడు. 15 ఏళ్ల 70 రోజుల వయసులో వైభవ్‌కు టీమిండియా నుంచి పిలుపు అందింది. గతంలో ఈ రికార్డు టీమిండియా క్రికెట్ దిగ్గజం సచిన్ టెండూల్కర్ పేరిట ఉంది. మాస్టర్ బ్లాస్టర్ సచిన్ టెండూల్కర్.. భారత్ తరఫున 16 ఏళ్ల 205 రోజులు ఉన్నప్పుడు ఎంపికయ్యాడు. తాజాగా ఆ రికార్డును వైభవ్ సూర్యవంశీ బ్రేక్ చేశాడు. ప్రపంచ దృష్టిని తనవైపు ఆకర్షించాడు. కాగా ఇటీవల ముగిసిన ఐపీఎల్ 2026లో వైభవ్ సూర్యవంశీ పలు భారీ రికార్డులు బ్రేక్ చేశాడు.

# రజత్ పాటిదార్‌కు మరోసారి మొండిచేయి



రాయల్ ఛాలెంజర్స్ బెంగళూరు(ఆర్‌సీబీ) కెప్టెన్ రజత్ పాటిదార్‌కు మరోసారి మొండి చెయ్యే ఎదురైంది. ఐపీఎల్ 2026 సీజన్‌లో అద్వితీయమైన బ్యాటింగ్ ప్రదర్శనతో పాటు సూపర్ కెప్టెన్సీతో ఆర్‌సీబీని విజేతగా నిలబెట్టినా.. వరుసగా రెండో టైటిల్ అందించినా రజత్ పాటిదార్‌ను బీసీసీఐ సెలెక్టర్లు పట్టించుకోలేదు. ఐర్లాండ్, ఇంగ్లండ్ పర్యటనతో పాటు ఆసియా గేమ్స్ కోసం ఎంపిక చేసిన భారత జట్టులోకి రజత్ పాటిదార్‌ను తీసుకోలేదు. శనివారం నయా కెప్టెన్ శ్రేయస్ అయ్యర్ సారథ్యంలోని భారత టీ20 జట్టును అజిత్ అగార్కర్ నేతృత్వంలోని భారత సెలెక్షన్ కమిటీ ప్రకటించిన సంగతి తెలిసిందే. పేలవ ఫామ్‌తో ఇబ్బంది పడుతున్న సూర్యకుమార్ యాదవ్‌పై వేటు వేసిన సెలెక్షన్ కమిటీ అతని స్థానంలో శ్రేయస్ అయ్యర్‌ను కొత్త సారథిగా ఎంపిక చేసింది. వైస్ కెప్టెన్‌గా తెలుగు తేజం తిలక్ వర్మను నియమించింది. ఐపీఎల్‌లో విధ్వంసకర బ్యాటింగ్‌తో చెలరేగిన టీనేజ్ సెన్సేషన్ వైభవ్ సూర్యవంశీకి కూడా అవకాశం కల్పించింది. ఐసీసీ టీ20 ప్రపంచకప్ గెలిచిన భారత జట్టులో మొత్తం ఐదుగురు ఆటగాళ్లు ఉద్వాసనకు గురయ్యారు. నితీష్ కుమార్ రెడ్డి, రవి బిష్ణోయ్, ప్రిన్స్ యాదవ్‌లకు అవకాశం కల్పించారు.

# నార్వే చెస్ చాంపియన్‌గా ప్రజ్ఞానంద..



భారత యువ గ్రాండ్‌మాస్టర్ ఆర్.ప్రజ్ఞానంద అంతర్జాతీయ చదరంగ వేదికపై సరికొత్త చరిత్ర సృష్టించారు. ప్రతిష్ఠాత్మక నార్వే చెస్ టోర్నమెంట్‌లో విజేతగా నిలిచిన తొలి భారతీయ ఆటగాడిగా ఆయన రికార్డు సృష్టించారు. ఈ అద్భుత విజయంపై స్పందించిన ప్రధానమంత్రి నరేంద్ర మోదీ సోషల్ మీడియా వేదికగా ప్రజ్ఞానందకు ప్రత్యేక అభినందనలు తెలిపారు. ప్రజ్ఞానంద సాధించిన ఈ ఘనత భారత చెస్ రంగానికి ఒక గొప్ప మైలురాయి అని, అంతర్జాతీయ స్థాయిలో ఆయన చూపిస్తున్న ప్రతిభ అద్భుతమని ప్రధాని కొనియాడారు. భవిష్యత్తులో ఆయన మరిన్ని విజయాలు సాధించాలని ఆకాంక్షిస్తూ శుభాకాంక్షలు తెలియజేశారు. నార్వే రాజధాని ఓస్లోలో జరిగిన ఈ టోర్నమెంట్‌లో సాధించిన విజయం ప్రజ్ఞానంద కెరీర్‌లోనే అత్యుత్తమమైనదిగా నిలిచిపోతుంది. ఈ టోర్నమెంట్‌లో ఒక దశలో వెనుకబడిన చెన్నై యువ సంచలనం ప్రజ్ఞానంద, ద్వితీయార్ధంలో అద్భుతంగా పుంజుకుని ప్రపంచ అత్యుత్తమ ఆటగాళ్లను ఓడించారు. చివరి రౌండ్‌కు ముందు అమెరికా గ్రాండ్‌మాస్టర్ వెస్లీ సో స్వల్ప పాయింట్ల ఆధిక్యంతో టైటిల్ రేసులో ముందున్నారు. అయితే చివరి క్లాసికల్ గేమ్‌లో వెస్లీ సో డ్రా చేసుకోవడంతో ప్రజ్ఞానందకు సువర్ణావకాశం లభించింది. ఆఖరి పోరులో జర్మనీకి చెందిన విన్సెంట్ కీమర్‌ను తెల్ల ముక్కలతో ఎదుర్కొన్న ప్రజ్ఞానంద, ఒత్తిడిని అధిగమించి అద్భుతమైన ఆటతీరుతో విజయం సాధించారు. వరుసగా నాలుగో క్లాసికల్ విజయాన్ని నమోదు చేయడం ద్వారా పాయింట్ల పట్టికలో అగ్రస్థానానికి చేరుకుని నార్వే చెస్ చాంపియన్‌షిప్ ట్రోఫీని కైవసం చేసుకున్నారు. ఈ టోర్నమెంట్‌లో ప్రపంచ నంబర్ వన్ మాగ్నస్ కార్లసన్, ప్రస్తుత ప్రపంచ ఛాంపియన్ డి గుకేష్, వెస్లీ సో, అలీరెజా ఫిరౌజ్జా వంటి దిగ్గజాలు బరిలో నిలిచారు. ఇంతటి కఠినమైన పోటీలో ప్రజ్ఞానంద కేవలం ఒకే వారంలో కార్లసన్, గుకేష్, ఫిరౌజ్జా, కీమర్లను క్లాసికల్ గేమ్‌లలో ఓడించడం విశేషం. ముఖ్యంగా హోమ్ గ్రౌండ్‌లో ఆడుతున్న ప్రపంచ నంబర్ వన్ మాగ్నస్ కార్లసన్‌ను ఒకే టోర్నమెంట్‌లో రెండుసార్లు క్లాసికల్ చెస్‌లో ఓడించిన రెండో భారతీయ ఆటగాడిగా (విశ్వనాథన్ ఆనంద్ తర్వాత) ప్రజ్ఞానంద అరుదైన రికార్డును తన పేరిట లిఖించుకున్నారు. ఈ అద్భుత ప్రదర్శన ద్వారా లైవ్ రేటింగ్స్‌లో ఆయన ప్రపంచవ్యాప్తంగా 11వ స్థానానికి ఎగబాకారు.

# భవిష్యత్తు ప్రణాళికల్లో భాగంగానే శ్రేయస్‌కు బాధ్యతలు

**- చీఫ్ సెలెక్టర్ అజిత్ అగార్కర్ వివరణ**



భారత టీ20 జట్టు కెప్టెన్ సూర్యకుమార్ యాదవ్‌ను జట్టు నుంచి పూర్తిగా తొలగించడంపై బీసీసీఐ చీఫ్ సెలెక్టర్ అజిత్ అగార్కర్ శనివారం కీలక వివరణ ఇచ్చారు. మూడు నెలల క్రితమే దేశానికి టీ20 ప్రపంచకప్ అందించి, ఎంఎస్ ధోని, రోహిత్ శర్మల సరసన నిలిచిన కెప్టెన్‌ను పక్కన పెట్టడం సులువైన నిర్ణయం కాదని ఆయన అంగీకరించారు. అయితే ఒక మెగా టోర్నీ ముగిసిన తర్వాత భవిష్యత్తు ప్రణాళికలను పునఃసమీక్షించుకోవడం సహజమని పేర్కొన్నారు. సూర్యకుమార్ వ్యక్తిగత ఫామ్ క్షీణించడం, అదే సమయంలో రాబోయే రెండేళ్ల ప్రపంచకప్ సైకిల్‌ను దృష్టిలో ఉంచుకుని జట్టు మేనేజ్‌మెంట్ ఈ కఠిన నిర్ణయం తీసుకుందని అగార్కర్ స్పష్టం చేశారు. జట్టు ప్రయోజనాల దృష్ట్యా శ్రేయస్ అయ్యర్‌ను కొత్త కెప్టెన్‌గా నియమించడమే సరైన మార్గమని సెలెక్షన్ కమిటీ భావించింది. ఐపీఎల్ టోర్నీలలో వేర్వేరు జట్లను విజయవంతంగా నడిపించిన అపారమైన నాయకత్వ అనుభవం శ్రేయస్ అయ్యర్‌కు ఉందని అగార్కర్ కొనియాడారు. 2024లో కోల్‌కతా నైట్ రైడర్స్‌ను విజేతగా నిలిపిన అయ్యర్, ఆ తర్వాతి సీజన్‌లో పంజాబ్ కింగ్స్‌ను రన్నరప్‌గా నిలబెట్టారు. ప్రస్తుత 2026 ఐపీఎల్ సీజన్ ప్రారంభంలో పంజాబ్ జట్టును వరుసగా ఏడు మ్యాచ్‌ల్లో అజేయంగా నడిపించి, కేవలం ఒక్క పాయింట్ తేడాతో ప్లేఆఫ్స్ అవకాశాన్ని కోల్పోయారు. కెప్టెన్‌గా ఒత్తిడిని ఎలా ఎదుర్కోవాలో ఆయన నిరూపించుకున్నారు. నాయకత్వ బాధ్యతలతో పాటు బ్యాటర్‌గా కూడా అయ్యర్ స్థిరమైన ప్రదర్శన చేయడం సెలెక్టర్లను ఎంతగానో ఆకట్టుకుంది. గత ప్రపంచకప్ జట్టు ఎంపిక సమయంలోనే శ్రేయస్ అయ్యర్ రేసులో నిలిచారని, అయితే అప్పట్లో సూర్యకుమార్ జట్టులో ఉండటం వల్ల ఆయనకు చోటు దక్కలేదని అగార్కర్ వెల్లడించారు. టీ20 ఫార్మాట్‌లో కెప్టెన్‌గా ఎన్నో సవాళ్లను ఎదుర్కొన్న అయ్యర్, ఇప్పుడు అంతర్జాతీయ స్థాయిలో భారత జట్టును నడిపించడానికి పూర్తి అర్హుడని కమిటీ నమ్మింది. ప్రపంచకప్ ముగిసిన వెంటనే జట్టును సరికొత్తగా పునర్వ్యవస్థీకరించడంలో భాగంగానే ఈ మార్పులు జరిగాయి. రాబోయే ఐర్లాండ్, ఇంగ్లాండ్ పర్యటనలలో శ్రేయస్ అయ్యర్ సరికొత్త వ్యూహాలతో భారత జట్టును ముందుకు నడిపించనున్నారు.

# అత్యంత నైపుణ్యం కలిగిన జట్టుకు శుభాకాంక్షలు

**• కెప్టెన్సీ కోల్పోయిన తర్వాత సూర్య వ్యాఖ్యలు**

భారత్‌కు టీ20 వరల్డ్‌కప్ అందించిన మూడు నెలలకే సూర్యకుమార్ యాదవ్‌పై సెలక్షన్ కమిటీ వేటు వేసింది. అతడిని టీ20 జట్టు కెప్టెన్సీ నుంచి తొలగించి ఆ బాధ్యతలను శ్రేయస్ అయ్యర్‌కు అప్పగించింది. అంతేకాకుండా టీమ్‌ఇండియా అప్‌కమింగ్ సిరీస్‌లకు అతడిని సభ్యుడిగా కూడా ఎంపిక చేయలేదు. రానున్న మూడు నెలల్లో భారత్ ఆడనున్న ఐర్లాండ్, ఇంగ్లాండ్ టీ20 సిరీస్‌లతోపాటు, ఆసియా గేమ్స్‌కు జట్లను సెలక్షన్ కమిటీ శనివారం ప్రకటించింది. అయితే జట్టు ప్రకటన తర్వాత సూర్య తన సోషల్ మీడియాలో ఓ పోస్టు షేర్ చేశాడు. అది వైరల్‌గా మారింది. ఐర్లాండ్, ఇంగ్లాండ్ పర్యటనలతోపాటు జపాన్ వేదికగా సెప్టెంబర్‌లో జరగనున్న ఆసియా గేమ్స్ జట్టులోనూ సూర్యకు స్థానం దక్కలేదు. కొంతకాలంగా బ్యాటర్‌గా సూర్య పెద్దగా ఫామ్‌లో లేకపోవడంతో ఈ మూడు కీలక సిరీస్‌లకు సూర్యను సెలక్టర్లు ఎంపిక చేయలేదు. జట్టులో స్థానం కోల్పోయిన బాధలోనూ, సూర్య తన మంచి మనసు చాటుకున్నాడు. ఈ సిరీస్‌ల్లో ఆడనున్న టీమ్ఇండియాకు సూర్య శుభాకాంక్షలు తెలిపాడు. 'అత్యంత నైపుణ్యం కలిగిన జట్టుకు శుభాకాంక్షలు. ముందున్న సవాళ్లను ఎదుర్కొనేందుకు మీకు ఆల్ ది బెస్ట్' అని పేర్కొన్నాడుఅలాగే మూడు సిరీస్‌లకు కూడా 15ఏళ్ల వైభవ్ సూర్యవంశీని సెలక్టర్లు ఎంపిక చేశారు. దీంతో అతడు తొలిసారి సీనియర్ టీమ్ఇండియా జట్టులో ఆడనున్నాడు. అతడి ఎంపికపై సూర్య హర్షం వ్యక్తం చేశాడు. 'దీనికి నువ్వు పూర్తిగా అర్హుడవు. టీమ్ఇండియాతో నీ జర్నీని చూసేందుకు ఆసక్తిగా ఉన్నా' అని ఇన్‌స్టా స్టోరీలో రాసుకొచ్చాడు. కొంతకాలంగా సూర్య ఫామ్‌లేమితో ఇబ్బంది పడుతున్నాడు. అయితే ఈ ఏడాది న్యూజిలాండ్‌తో జరిగిన టీ20 సిరీస్‌లో కమ్‌బ్యాక్ ఇచ్చినట్లు కనిపించాడు. 5 మ్యాచ్‌ల్లో 80.67 యావరేజ్‌తో 242 పరుగులు చేశాడు. స్ట్రైక్ రేట్ కూడా 190o ఉండడం విశేషం. ఈ సిరీస్‌లో సూర్యనే టాప్ స్కోరర్. అయితే తర్వాత జరిగిన వరల్డ్‌కప్‌లో ఆకట్టులోలేదు. 9 మ్యాచ్‌ల్లో సూర్య 242 పరుగులు చేశాడు. ఇక రీసెంట్‌గా



ముగిసిన ఐపీఎల్ మాత్రం ఘోరంగా విఫలమయ్యాడు. 13 మ్యాచ్‌ల్లో 270 రన్స్ మాత్రమే చేశాడు. ఇందులో ఒకే ఒక్క హాఫ్ సెంచరీ ఉంది. అలాగే ప్రస్తుతం సూర్య వయసు 35ఏళ్లు. వచ్చే టీ20 వరల్డ్‌కప్, 2028 ఒలింపిక్స్ దాకా అతడికి 37 ఏళ్లు ఉంటాయి.

Editor: E.Ramana Printed & Published and Owned by E.Mukteshwari, D.No. 2-8-259, Mukarampura, Karimnagar and Printed at Sri Venkatarama, Printers at D.No. 2-28, Setharampur, Karimngar
Ph: 0878-6500033, E-mail:news.vaarthalu@gmail.com RNI NO. AP Tel/2008/24179